Pubilshed from Tirupathi

PRGI NO : APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily


www.prajabhoomi.com




తిరుపతి TIRUPATHI | సంపుటి : 01 | సంచిక : 59 | శనివారం | నవంబర్ 8, 2025 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు : 12 | వెల : 3 రూ

Vol.No : 01 | Issue No :59 | Saturday | 8 November 2025 | Editor : Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలి

- వచ్చిన పెట్టుబడులు కార్యరూపం దాల్చాలి
- మూడు మెగా సిటీలు, 15 ఇండస్ట్రియల్ జోన్ల అభివృద్ధి
- పెట్టుబడుల సదస్సు కంటే ముందే వివిధ పరిశ్రమలకు శంకుస్థాపనలు
- 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశంలో సీఎం చంద్రబాబు
- రూ. 1,01,899 కోట్లు పెట్టుబడులకు, 85870 ఉద్యోగాలకు ఎస్ఐబీపీలో ఆమోదం
- 16 నెలలుగా ఎస్ఐపీబీ సమావేశాల్లో రూ. 8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05870 ఉద్యోగాలకు గ్రీన్ సిగ్నల్

2 పేజీలో..

# బినామీనా..? అంతా తనేనా?






### కోట్లు విలువైన ఆస్తులు టీటీడీ నెల ఉద్యోగికి సాధ్యమా?

ప్రజాభూమిప్రత్యేకప్రతినిది (అమరనాథ్) - తిరుపతి :

తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)లో సాధారణ నెలవారీ వేతనంతో ఉద్యోగం ప్రారంభించిన ఓ వ్యక్తి, నేడు తిరుపతి నగరంలో కోటీశ్వరుడిగా అవతరించి చలామణి అవుతున్న ఘటన తిరుపతి పరిసర ప్రాంతాల్లో చర్చనీయాంశంగా మారింది. అతను ముఖ్యమంత్రి దగ్గరున్న ఓ అధికారి బినామీ అని కొందరి ఆరోపణ, కాదు అనేక మార్గాల్లో అంతా తనే!


సంపాదించాడు అని మరికొందరి వాదనలు నగరంలో హాట్‌టాపిక్‌గా మారాయి. అయితే నిజం ఏమిటి? ఈ ఆస్తుల వెనుక ఉన్న నిజమైన ఆధారం ఏమిటి? అనే ప్రశ్నలకు సంబంధిత అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉంది.టీటీడీలో సాధారణ ఉద్యోగం చేస్తూనే కోట్లు విలువైన భవనాలు, స్థలాలు, విలాసవంతమైన వాహనాలు కలిగిన ఈ ఉద్యోగిపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒకే సామాజిక వర్గానికి చెందిన ఆ అధికారి, ఈ ఉద్యోగి మధ్య ఉన్న సన్నిహిత సంబంధాలు కూడా చర్చనీయాంశమవుతున్నాయి. ఈ ఉద్యోగి, ఆ అధికారి బినామీగా వ్యవహరిస్తున్నారన్న ఆరోపణలు లేకపోలేదు. గతంలో ఆయనపై అనేక అక్రమాలు, అవినీతి ఆరోపణలు రావడంతో పాటు కొన్ని కేసులు నమోదైనట్లు సమాచారం. టీటీడీ ఆయనను ఒక దశలో సస్పెండ్ చేసే పరిస్థితిలో ఉన్నప్పుడు ఆ అధికారి తన సొంత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి అని తనను రక్షించి తన అక్రమ సంపాదనకు బినామీగా చేసుకున్నట్లు విమర్శకుల మాట.

2 లో

# కష్టానికి గుర్తింపు... క్రీడాకారుల్లో భరోసా..

- మహిళా క్రికెటర్ శ్రీ చరణికి ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రోత్సాహకం
- రూ.2.5 కోట్ల నగదు నజరానా
- ఇంటి నిర్మాణం కోసం 1000 చ.గ. స్థలం
- గ్రూప్ 1 ఉద్యోగం ఇవ్వాలని సీఎం నిర్ణయం
- మర్యాదపూర్వకంగా క్యాంపు కార్యాలయంలో సీఎం చంద్రబాబును కలిసిన శ్రీచరణి
- మహిళా క్రికెటర్ కు పుష్ప గుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికిన మంత్రి నారా లోకేశ్





ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి : మహిళా క్రికెట్ వరల్డ్ కప్ విజేత, టీమిండియా సభ్యురాలైన తెలుగమ్మాయి శ్రీ చరణికి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు భారీ నజరానా ప్రకటించారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు బహుమతి ఇవ్వాలని సీఎం నిర్ణయించారు. దీంతో పాటు ఇల్లు నిర్మించుకునేందుకు కడపలో 1000 చ.గ. స్థలం కేటాయిస్తున్నట్టు తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వంలో గ్రూప్ 1 అధికారిగా ఉద్యోగం కూడా కల్పిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. శుక్రవారం సీఎం క్యాంప్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును, మంత్రి నారా లోకేష్‌ను క్రికెటర్ శ్రీ చరణి మర్యాద పూర్వకంగా కలిశారు.

ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకున్న ఆనందక్షణాలను సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌తో శ్రీ చరణి పంచుకున్నారు. తనకు మద్దతుగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేష్ శ్రీ చరణిని అభినందించారు. ఉమెన్ వరల్డ్ కప్ గెలుచుకోవడం ద్వారా భారత దేశ మహిళల సత్తా చాటారని, మహిళా క్రీడాకారులకు ఆదర్శంగా నిలిచారని సీఎం అన్నారు. భవిష్యత్‌లో మరిన్ని విజయాలు భారత జట్టుకు అందించాలని అభిలషించారు. ఈ సందర్భంగా శ్రీ చరణి మహిళా క్రికెటర్లు సంతకాలు చేసిన టీ షర్ట్ ను ముఖ్యమంత్రికి అందించారు. దానిని ఆప్యాయంగా స్వీకరించిన ముఖ్యమంత్రి శ్రీచరణి బృందం భవిష్యత్ లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# అధికారుల పని తీరు పట్ల డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి!



ప్రజాభూమి ప్రతినిధి, మంగళగిరి : డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తన శాఖలోని ఇంజనీరింగ్ అధికారుల పని తీరుపై ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. నిధులు అందుబాటులో ఉన్నప్పటికీ.. పనులు ఆశించినంత వేగంగా జరగడం లేదంటూ అధికారులను నిలదీశారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీ శాఖ ఇంజనీరింగ్ అధికారులతో పవన్ సమీక్ష నిర్వహించారు.

ఈ సందర్భంగా పల్లె పండగ 2.0, అడవి తల్లి బాట పనుల పురోగతి, జల్ జీవన్ మిషన్, స్వమిత్వ పథకం సహా ప్రధాన కార్యక్రమాల అమలు స్థితిపై పవన్ వివరాలు అడిగి తెలుసుకున్నారు.

2 పేజీలో..

# 'కమలం' తీర్థం పుచ్చుకున్న గుమ్మనూరు కమలమ్మ, నారాయణ దంపతులు

- వీరి చేరికతో ఆలూరు నియోజకవర్గంలో బలపడనున్న బిజెపి
- 'గుమ్మనూరు' వర్గంలో పెల్లు బుక్కుతున్న ఆనందోత్సాహాలు





ప్రజా భూమి ప్రతినిధి, ఆలూరు (చిప్పగిరి) : నిన్నటి వరకు టిడిపిలో కొనసాగిన కర్నూలు జిల్లా, ఆలూరు నియోజకవర్గం చిప్పగిరి మండలం గుమ్మనూరు గ్రామానికి చెందిన వ్యవసాయ శాఖ సలహా మండలి మాజీ చైర్మన్ గుమ్మనూరు కమలమ్మ నేతృత్వంలో ఆమె భర్త ఆలూరు మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ ఆధ్వర్యంలో నియోజకవర్గ పరిధిలోని పలువురు జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు, అనుచరులు శుక్రవారం విజయవాడలో కమలం (భారతీయ జనతా పార్టీ) పార్టీ తీర్థం పుచ్చుకున్నారు.

గుమ్మనూరు నారాయణ మాజీమంత్రి, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాంకు స్వయాన సోదరుడు.. గుమ్మనూరు జయ రాం ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చినప్పటి నుంచి నియోజకవర్గంలో ఆయన ఎదుగుదలకు గుమ్మనూరు నారాయణ శక్తి వంచన లేకుండా కృషి చేశారు. అలాగే 2014...2019 సంవత్సరంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో మొదటిసారిగా వైసిపి పార్టీ తరపున ఆలూరు నియోజ కవర్గం నుండి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఆ తర్వాత 2019 -24 మధ్యకాలంలో వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లపాటు గుమ్మనూరు జయరాం కార్మిక శాఖ మంత్రిగా కొనసాగారు. అయితే చిప్పగిరి మండలం, గుమ్మనూరు గ్రామంలో నివాసముంటున్న గుమ్మను నారాయణ గుమ్మనూరు జయరాంకు నమ్మిన బంటు. ఆయన ఆలూరు నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా, మంత్రిగా కొనసాగి నన్నాళ్లు అన్ని విషయాల్లోనూ.. గుమ్మనూరు నారాయణదే హవా నడిచిందని చెప్పవచ్చు.

2 పేజీలో..

# 150 సంవత్సరాల స్ఫూర్తికి వందనం



**వైఎస్.జగన్**

ప్రజా భూమి ప్రతినిధి, తాడేపల్లి : భారతీయ జాతి గౌరవానికి ప్రతీకగా నిలిచిన 'వందేమాతరం' గీతం 150 ఏళ్లు పూర్తిచేసు కుంది. ఈ సందర్భంగా వైసిపి అధ్యక్షుడు వైఎస్ జగన్ తన సోషల్ మీడియా వేదిక 'ఎక్స్' వేదికగా పోస్టు పెట్టారు. 'వందేమాతరం' 150 సంవత్సరాల స్ఫూర్తికి నా వందనం. బంకిం చంద్ర ఛటర్జీ గారు రచించిన ఈ పవిత్ర గీతం మన స్వాతంత్ర్య సమరయోధులలో రగిలించిన ఐక్యతా భావనే మనందరికీ ఆదర్శం. ఆ స్ఫూర్తితో మన భావితరాల కోసం, వారి అభివృద్ధి కోసం కలిసి పనిచేద్దాం' అని వైఎస్ జగన్ పిలుపునిచ్చారు.

# రైతులపై జగన్‌కు అకస్మాత్తుగా ప్రేమ ఎందుకొచ్చింది?

**మంత్రి దేవాదాయ శాఖామంత్రి ఆనం**



ప్రజాభూమి ప్రతినిధి, ప్రకాశం : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత, వైఎస్ జగన్‌పై మంత్రి దేవాదాయ శాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.శుక్రవారం ప్రకాశం జిల్లా పర్యటనలో ఆయన మాట్లాడుతూ.. జగన్‌కు రైతులపై అకస్మాత్తుగా ప్రత్యేకమైన ప్రేమ పుట్టుకొచ్చిందని ఎద్దేవా చేశారు. జగన్ అధికారంలో ఉన్న సమయంలో ఒక్క రైతుని కూడా ఆయన పరామర్శించలేదు.

- మిగతా 2లో..

# వందేమాతరం స్ఫూర్తితో

### వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

- విద్వాంసులు నుంచి విప్లవకారుల వరకు ఈ గేయం కదిలించింది
- వందేమాతరం స్ఫూర్తి పథంలో యువత ముందడుగు వేయాలి
- దేశభక్తిని, జాతీయతా భావనను పెంపొందించుకోవాలి
- రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ : దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాది భారతీయుల్లో వందేమాతరం గేయం స్ఫూర్తి నింపిందని.. విద్వాంసులు నుంచి విప్లవకారుల వరకు ఈ గేయం కదిలించిందని, వందేమాతరం స్ఫూర్తితో వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు.

2 పేజీలో..

ప్రజాభూమి
శనివారం, నవంబర్ 8, 2025


# సంపాదకీయం

## స్వాతంత్రోద్యమంలో ప్రేరణ మంత్రం
## వందేమాతరం



ఒకప్పుడు ప్రభుత్వ పాఠశాల్లో వందేమాతరం తరవాత భారతదేశం నా మాతృ భూమి.. అంటూ ప్రతిజ్ఞ చేయించేవారు. వందేమా తరం చదివిన తరవాతనే పాఠశాల తరగతి గదులు ప్రారంభం అయ్యేవి. ఆనాటి నిబద్ధత ఇప్పుడు ప్రైవేట్ స్కూళ్లు వచ్చాక కనుమరు గయ్యింది. జగనణమన కూడా మనదేశ ఆత్మగా నిలిచింది. ఈ రెండు గీతాలకు భారతదేశంలో విడదీయరాని సంబంధం ఏర్పడింది. దేశాన్ని ఏకతాటిపై నడిపించిన వందేమాతరం గీతానికి 150 వత్సరాలు. నిత్య నూతనంగా ఇప్పటికీ వందేమాతరం మార్మోగు తోంది. దేశాన్ని కట్టిపడేసే ప్రార్థనా గీతంగా ఇది ఎంతో ప్రాచుర్యం కలిగిం చింది. స్వాతంత్ర్య ఉద్యమ శ్లోకంగా నిలిచి నేటికీ జాతీయ గీతంగా భాసిల్లుతోంది. వందేమాతర గీతం తరవాతనే దేశవ్యాప్తం గా ఉత్తేజితం మొదలయ్యింది. బ్రిటిష్ వారిని పారదోలేందుకు ఇది ఎంతగానో తోడ్పడిం ది. ప్రజలను ఏకం చేయడంలో వందేమాతర గీతం నిప్పుకణికలా మండింది. ఎక్కడిక్కడ వందేమాతరం గీతాలాపనతో ప్రజలు ఉద్యమంలో దుమికారు. అందుకే ఆనాటి బ్రిటిష్ పాలకులు వందేమాతర గీతం పాడిన వారిపై దమనకాండకు తెగించారు. 1875లో కార్తిక శుక్ల నవమి, జగద్ధాత్రి పూజ నాడు బంకించంద్ర ఛటర్జీ కలం నుంచి జాలువారిన వందేమాతర గీతం...స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. భారతదేశ పురాతన సాంస్కృతిక మూలాలు ఈ గీతరచనకు ప్రేరణనిచ్చాయి. సర్వ మంగళ మాంగళ్యే శివే... అంటూ సాగే దేవీమాత స్తోత్రం వందేమాతరం గీతానికి ప్రేరణగా భావిస్తారు. అందుకే కొందరు దీనిని పాడడానికి ఇప్పటికీ ఇష్టప డరు. ఇది మనదేశ దౌరభాగ్యం గా చూడాలి. మతం ముసుగులో కొందరు దీనిని తృణీకరించినా అది ప్రజల నరనరాల్లో జీర్ణించుకుపోయిన ఉత్తేజిత గీతంగా నిలిచింది. భారతదేశ చరిత్రలో మహోద్యమా లకు కళలూ పాటలూ అంతరాత్మగా నిలిచిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. అంతెందుకు తెలంగాణ ఉద్యమంలో పాటే పరవళ్లు తొక్క పోతే ఉద్యమమే లేదు. జాతి భావోద్వేగాలను వెన్నుతట్టి స్వాతంత్ర్య కాంక్ష అనే సమష్టి కార్యాచరణ కు పురిగొల్పడంలో వందేమాతరం గీతం కీలకభూమిక పోసించింది. అందుకే భారత స్వాతంత్ర్య పోరాటంలో అత్యంత ప్రత్యేకమైనదిగా వందేమాతరం గీతం నిలిచింది. ఈ అమర గీతం వెలువడి 150 సంవత్సరాలైనందున ఏడాదిపాటు దేశమం తటా ఉత్సవాలు నిర్వహించాలని కేంద్రం నిశ్చయించింది. స్వాతంత్ర్య ఉద్యమానికి జవజీవాలు అందించడమే కాదు, సాంస్కృతిక జాతీ యవాదానికి బీజం వేసింది. భారతదేశమంటే మట్టి కాదనీ... కర్తవ్యం, అంకితభా వాలతో పునీతమైన పుణ్యతీర్థమనీ ప్రబో ధించింది. మహర్షి అరవిందుడు వర్ణించి నట్లు-బంకించంద్రుడు ఆధునిక భారత రుషి. ఆయన పదాలు జాతి ఆత్మను మళ్లీ మేల్కొలిపాయి. నిదురిస్తున్న జాతి తన ఆత్మబలాన్ని కనుగొనేలా జాగృతం చేయడంలో వందేమాతరం గీతం ప్రముఖ భూమిక పోషించచదనడంలో సందేహం లేదు. బ్రిటిష్ పాలకుల ఇనుప ఉక్కు సంకెళ్ల కింద నలిగిపోతున్న తరుణంలో బంకిం చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం జాతికి ప్రభాత గీతమైంది. మన సంస్కృతి, నాగరికతల పట్ల గర్వాభిమానాలను రేకెత్తిం చే గానమైంది. అణువణువునా మాతృభూ మిపై భక్తి, అనురక్తి ఉట్టిపడేలా మేల్కొలిపే రణనినాద గీతమైంది. వందేమాతరం భాషా ప్రాంతీయ భేదాలకు అతీతంగా కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు జాతిని జాగృతం చేసింది. బ్రిటిష్ వలస పాలకులపై ధిక్కార ప్రకటనగా ప్రజలు యావద్దేశంలో వందేమా తరం అంటూ నినదించారు. 1905లో బెంగాల్ విభజనపై నిరసన వెల్లువెత్తినప్పుడు వందేమాతరం అంతటా మార్మోగింది. దాంతో బ్రిటిష్ పాలకులు ఆ పాటను నిషేధించారు. కానీ, 1906 ఏప్రిల్ 14న బారిసాల్‌లో వేలమంది ఉద్యమకారులు ఆ నిషేధాన్ని ధిక్కరించి వందేమాతరం అంటూ ఘోషించారు. లాఠీ దెబ్బలకు రక్తమోడుతు న్నా లెక్కచేయకుండా స్త్రీపురుషులు అలా ఘోషిస్తూనే ఉన్నారు. 1946లో తిరుగు బాటు చేసిన రాయల్ ఇండియన్ నేవీలోని భారతీయ నావికులు వందేమాతరం అంటూ నినదిస్తూ బ్రిటిష్ యుద్ధనౌకలపై జాతీయ పతాకను ఆవిష్కరించారు. మొద్దునిద్రలో ఉన్నవారినైనా మేల్కొలిపే మంత్రశక్తి వందేమాతరానికి ఉందని మహాత్మాగాంధీ పేర్కొన్నారు. ఇన్నేళ్లయినా వన్నె తగ్గకుండా మనజీవితాల్లో అది పెనవేసుకుపోయింది. భారతజాతిని కలసి ఉంచే గీతంగా నిలిచింది. స్వాతంత్ర్య ఉ ద్యమంలో వెలిగిన ఈగీతాజ్యోతి ఇంకా జ్వాజ్వల్యమానంగా వెలుగుతోంది. ఇప్పుడు ఏడాది ఉత్సవాల్లో భాగంగా వందేమాతరం పూర్తిరూపంలో ప్రతిధ్వనిస్తూ యువత మనసుల్లో సాంస్కృతిక జాతీయవాదాన్ని నింపుతుందనడంలో సందేహం లేదు. వందేమాతరం కేవలం గత వైభవ స్మరణం కారాదు. మనజాతిని మేల్కొలిపే ఉజ్వల భవిష్యత్తుకు ప్రేరణగానూ తీసుకోవాలి. భారత ఆత్మను ఆవహించుకునే గీతంగా చూడాలి. ఘనమైన భారతదేశ సంస్కృతీ నాగరికతలపై మనకున్న అభిమానాలకు నిదర్శనమైన ఆ గీతస్ఫూర్తిని ఆచరణలోకి తీసుకురావడం మనందరి బాధ్యత. వందేమాతరం పారతంత్ర భారతదేశానికి తొలి మేల్కొలుపు. మొక్కవోని దీక్షను చాటిన స్వేచ్ఛా గీతమది. భారతదేశపు ఆత్మ నుంచి జనించిన ఈ గీతం అజరా మజరంగా నిలుస్తుంది. తరతరాలకు ఉత్తేజమి స్తుంది. భారతీయత అనే కోణం నుంచి మన చరిత్ర, సంస్కృతి, విలువలు, సంప్రదాయాలను వీక్షించి... నిరంతరం స్ఫూర్తి పొంది... సదా కార్యాచరణలో నిమగ్నం కావాలని ప్రబోధించే దివ్య గానంగా వందేమాతరం నిరంతర స్మరణ కావాలి. పాలకులు దీన్ని ప్రేరణగా తీసుకుని భారత పునరుజ్జీవానికి అంకితం కావాలి. కేవలం గీతాలాపనతో సరిపుచ్చక భారత ఉజ్వల భవిష్యత్‌కు ప్రేరణగా తీసుకోవాలి. దేశంముందు వందనం చేయడంతో పాటు, సంకల్ప సిద్ది కోసం వందేమాతరం గీతాన్ని ఆలపించాలి. దేశీయంగా స్వయం సమృద్ధి సాంధించేందుకు నేటికీ ఇది ప్రేరణ మంత్రంగా నిలవాలని ఆశిద్దాం.

# బినామీనా? - అంతా తనేనా?

తిరుపతి పరిసర ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారాలు, వెంచర్లు, కోట్ల రూపాయల విలువైన ఆస్తులు కలిగిన ఈయన జీవనశైలి సాధారణ ఉద్యోగ వేతనంతో సరిపోలదని విమర్శకులు అంటున్నారు. అంతేకాకుండా, తిరుమలలో విధులు నిర్వర్తిస్తున్న సమయంలో సప్తగిరి గెస్ట్ హౌస్ లో ఓ హత్యాచార ఘటనలో కూడా ఈయన పేరు వినిపించిందని సమాచారం. ఆ సమయంలో కూడా ఆ అధికారి సపోర్ట్‌తో తప్పించుకున్నారని స్థానిక వర్గాలు అంటున్నాయి. టీటీడీ ఉన్నతాధికారులు, అవినీతి నిరోధక శాఖ అధికారులు ఈ అంశంపై తక్షణం క్షుణ్ణంగా విచారణ జరిపి అక్రమ ఆస్తులను స్వాధీనం చేసుకోవాలని, సంబంధిత ఉద్యోగిపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ధార్మిక సంస్థ అయిన టీటీడీలో భక్తి, నిజాయితీకి విరుద్ధంగా ఇటువంటి అక్రమాలు చోటు చేసుకోవడం బాధాకరమని సహోద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరో విషయం ఏంటంటే ఆ టీటీడీ ఉద్యోగి తన ఉద్యోగనికి శాశ్వత విరమణ తీసుకోవాలన్నా ఆలోచనలో ఉన్నట్లు సమీప వర్గాల నుంచి సమాచారం ఉద్యోగం నుంచి విరమణ పొందొచ్చు కానీ అవినీతి నుంచి విరమణ పొందాలంటే సంబంధిత అధికారులు చర్యలే మార్గమని విమర్శకుల మాట. వేచి చూడాలి అధికారుల వ్యవహారం ఎలా ఉంటుందో ముఖ్యమంత్రి ప్రత్యేక అధికారి ఆజ్ఞతో వెనుతిగుతారో! ముందుకెళ్ళి అవినీతిని నిర్మూలిస్తారో?

**అధికారి, బినామీ మరిన్నీ ఆసక్తి గల అంశాలు మరో సంచికలో...**

# వందేమాతరం స్ఫూర్తితో

## వికసిత్ భారత్ నిర్మాణంలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి



వందేమాతరం గేయానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఆంధ్రప్రదేశ్ భాషా సాంస్కృతిక శాఖ, జిల్లా అధికార యంత్రాంగం, కేబీఎన్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం కేబీఎన్ కళాశాలలో ప్రత్యేక వేడుకలు జరిగాయి. ఇందులో భాగంగా మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు యలమంచిలి సుజనా చౌదరి, రాష్ట్ర సృజనాత్మక, సంస్కృతి సమితి ఛైర్‌పర్సన్ తేజస్వి పొడపాటి, ఏపీ నాటక అకాడమీ ఛైర్మన్ గుమ్మడి గోపాలకృష్ణ, రాష్ట్ర భాషా, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ ఆర్.మల్లికార్జునరావు, జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, విజయవాడ ఆర్డీవో కావూరి చైతన్య, కేబీఎన్ కళాశాల సెక్రటరీ టి.శ్రీనివాస్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డా. వి.నారాయణరావు, ప్రిన్సిపల్ డా. జి.కృష్ణవేణి తదితరులతో కలిసి భరతమాత చిత్రపటానికి పూలమాలలు అలంకరించారు. అదేవిధంగా వందేమాతరం రచయిత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం దాదాపు మూడువేల మంది విద్యార్థులతో వందేమాతరం గేయాలాపన చేశారు. ప్రధానమంత్రి సందేశాన్ని వర్చువల్‌గా వీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో పాల్గొని ఎందరో ప్రాణాలు త్యాగం చేశారని.. ఈ సందర్భంగా ఆ మహనీయులకు ఘన నివాళులు అర్పిస్తున్నట్లు పేర్కొన్నారు. వందేమాతరం గేయం స్వాతంత్ర్య ఉద్యమానికి వేదికగా నిలిచిందని, ప్రజల్లో పోరాట స్ఫూర్తిని నింపిందన్నారు. ఈరోజు మనం స్వేచ్ఛా వాయువులు పీల్చుకునేందుకు కారణమైన వందేమాతరం ఔన్నత్యాన్ని యువత తెలుసుకొని, దేశభక్తిని, జాతీయతా భావనను పెంపొందించుకొని ముందడుగు వేయాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ పిలుపునిచ్చారు. కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మాట్లాడుతూ..లి వందేమాతరం దేశ ప్రజల్లో అచంచలమైన దేశభక్తిని పెంపొందించిందని, ఈ గేయం 150 ఏళ్ల వేడుకల్లో భాగంగా శుక్రవారం మొదలు ఏడాదిపాటు ప్రత్యేక కార్యక్రమాలు జరగనున్నట్లు వివరించారు. వందేమాతరం స్ఫూర్తితో ప్రధాని, ముఖ్యమంత్రి ఆశయాలు అయిన వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర సాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాల్సిన అవసరముందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పెద్దఎత్తున విద్యార్థులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'కమలం' తీర్థం పుచ్చుకున్న గుమ్మనూరు

# కమలమ్మ, నారాయణ దంపతులు

2025 సార్వత్రిక ఎన్నికల నాటికి గుమ్మనూరు జయరాం కు ఆలూరు నియోజకవర్గం నుండి వైసిపి తరపున టికెట్ ఇవ్వడానికి వైసీపీ అధినేత జగన్మోహన్ రెడ్డి నిరాకరించారు. దీంతో ఆయన ఆ ఎన్నికల్లో టిడిపి వైపు దృష్టి సారించి.. అనూహ్యంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం నుండి టిడిపి టికెట్ దక్కించుకొని ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. ఈ ఎన్నికల్లో గుంతకల్లు నియోజకవర్గం పరిధిలో గుత్తి, పామిడి మండలాల్లో గుమ్మనూరు జయరాం ఎమ్మెల్యేగా ఎన్నిక కావడానికి ఆయన సోదరుడు, ఆలూరు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ గుమ్మనూరు నారాయణ కీలకంగా వ్యవహరించారు. గుంతకల్లు, పామిడి మండలాల్లో కంటే గుత్తి మండలం నుండే టిడిపి అభ్యర్థి గుమ్మనూరు జయరాంకు అత్యధిక మెజార్టీ లభించడంలో నారాయణ కీలకంగా వ్యవహరించారు. తన సోదరుడు, గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఆదేశాల మేరకు ఆయన కొన్ని నెలలపాటు గుత్తి మండల టిడిపి ఇంచార్జిగా కొనసాగారు. రెండు దఫాలుగా ఎమ్మెల్యేగా.. ఒక మారు మంత్రిగా కొనసాగిన గుమ్మనూరు జయరాం అనూహ్యంగా అనంతపురం జిల్లా గుంతకల్లు నియోజకవర్గం పై దృష్టి సారించడంతో.. అదే క్రమంలో ఆలూరు నియోజకవర్గంలో గుమ్మనూరు కుటుంబం ప్రాభవం తగ్గకూడదనే ఉద్దేశంతో..ఆ తర్వాత జరిగిన పరిణామాల నేపథ్యంలో గుమ్మనూరు నారాయణ తనకు అప్పగించిన గుత్తి మండల టిడిపి ఇంచార్జి పదవి నుండి తప్పుకుని కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం పై దృష్టి సారించారు. మొదటగా టిడిపి పార్టీ తర పున క్రియాశీలకంగా వ్యవహరించే ప్రయత్నం చేశారు. అయితే గడచిన సార్వత్రిక ఎన్నికల్లో(2025) టిడిపి తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన వీరభద్ర గౌడ్ ను టిడిపి అధిష్టానం ఆలూరు నియోజకవర్గం సమన్వయకర్తగా కొనసాగించింది. అయితే అనతి కాలంలోనే ఆయన పార్టీ కోసం కష్టించే వారిని కాదని ఇతరులను చేరదీస్తున్నారన్న అపవాదు మూట గట్టుకున్నారు. ఈ నేపథ్యంలో ఇటీవలే ఆలూరు నియోజకవర్గం టిడిపి ఇంచార్జి స్థానం నుంచి వీరభద్ర గౌడ్ ను తప్పించి వైకుంఠం జ్యోతిని ఆ స్థానంలో నియమిం చారు. అయితే ఆలూరు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులను సునిశితంగా పరిశీలిస్తూ వస్తున్న గుమ్మనూరు నారాయణ ఊహించని రీతిలో తన సతీమణి గుమ్మనూరు కమలమ్మ నేతృత్వంలో విజయవాడలో శుక్రవారం కమలం (భారతీయ జనతా పార్టీ)పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈయనతో పాటు ఆలూరు నియోజకవర్గ పరిధిలోని వైసిపి పార్టీకి చెందిన జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు పలువురు బిజెపిలో చేరారు.

**గుమ్మనూరు కమలమ్మ దంపతుల చేరికతో..ఆలూరు నియోజకవర్గంలో బలోపేతం కానున్న బిజెపి:** ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలం, గుమ్మనూరు గ్రామానికి చెందిన మండల వ్యవసాయ సలహా మండలి మాజీ చైర్మన్ గుమ్మనూరు కమలమ్మ, గుమ్మనూరు నారాయణ దంపతుల చేరికతో ఆలూరు నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీ బలోపేతం కానుంది. సహజంగానే ఆలూరు నియోజకవర్గంలో బీసీల మెజార్టీ అధికంగా ఉంటోంది. బడుగు బలహీనవర్గాల సామాజిక వర్గాల్లో బలంగా నాటుకుపోయిన గుమ్మనూరు కుటుంబానికి చెందిన గుమ్మనూరు నారాయణ తాజాగా భారతీయ జనతా పార్టీలో చేరడంతో ఆలూరు నియోజకవర్గంలో ఆ పార్టీ బలోపేతం కానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

**ఆలూరు నియోజకవర్గం లో బిజెపి బలోపేతానికి కృషి చేస్తాం: గుమ్మనూరు కమలమ్మ, గుమ్మనూరు నారాయణ దంపతులు** : విజయవాడలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్ సమక్షంలో కర్నూలు జిల్లా ఆలూరు నియోజకవర్గం, చిప్పగిరి మండలం, గుమ్మనూరు గ్రామానికి చెందిన గుమ్మనూరు కమలమ్మ, గుమ్మనూరు నారాయణ దంపతులు బిజెపిలో చేరడంతో ఆలూరు నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతం కానుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. గుమ్మనూరు కమలమ్మ దంపతులతో పాటు నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న వైసిపి పార్టీకి చెందిన జడ్పిటిసి సభ్యులు, ఎంపీటీసీ సభ్యులు, సర్పంచులు కూడా బిజెపి తీర్థం పుచ్చుకోవడంతో మరింత బలం చేకూరినట్లు అయింది. దీంతో రాష్ట్రంలో కూటమి ప్రభుత్వంలో భాగస్వామిగా ఉంటున్న బిజెపి పార్టీ ఆలూరు నియోజకవర్గంలో మరింత బలోపేతం అయ్యేందుకు మెండుగా అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు.



## అధికారుల పని తీరు పట్ల డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ అసంతృప్తి!

గ్రామీణ రహదారుల నిర్మాణం, పర్యవేక్షణ కోసం త్వరలో జియో రూరల్ రోడ్ మేనేజ్మెంట్ సిస్టమ్‌ను ప్రవేశపెడతామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ప్రాథమిక దశలో అడవి తల్లి బాట ప్రాజెక్టును ఈ కొత్త టెక్నాలజీకి అనుసంధానం చేస్తామని వెల్లడించారు. ఇక సాస్కీ నిధులతో పల్లె పండగ 2.0 అమలు జరుగుతుందని తెలిపారు. ఈ నెల 17వ తేదీ నుంచి క్షేత్రస్థాయి పర్యటనలు చేపట్టి జల్ జీవన్ మిషన్ మరియు స్వమిత్వ పనులను స్వయంగా పర్యవేక్షిస్తానన్నారు. మార్చి నాటికి కోటి స్వమిత్వ కార్డులు ప్రజలకు పంపిణీ చేస్తామని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. అలాగే సుమారు 761 గిరిజన గ్రామాలను అనుసంధానించే 662 రహదారుల నిర్మాణానికి 1,158 కోట్లు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. మరో 2,123 కోట్ల సాస్కీ నిధులతో 4,007 కిలోమీటర్ల గ్రామీణ రహదారులు, గోకులాలు మరియు డ్రైన్ల నిర్మాణ పనులు చేపట్టనున్నట్లు ప్రకటించారు.

## కష్టానికి గుర్తింపు... క్రీడాకారుల్లో భరోసా...


శ్రీ చరణితో పాటు ముఖ్యమంత్రిని కలిసిన వారిలో మహిళా క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ మిథాలీ రాజ్ కూడా ఉన్నారు. అంతకుముందు గన్నవరం ఎయిర్ పోర్టులో శ్రీ చరణికి ఘన స్వాగతం పలికిన మంత్రులు అనిత, సవిత, సంధ్యారాణి, ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ ప్రెసిడెంట్ కేశినేని చిన్ని, కార్యదర్శి సానా సతీష్, శాప్ చైర్మన్ అనిమిని రవినాయుడు... ఆమెతో పాటు సీఎం క్యాంప్ కార్యాలయానికి వచ్చారు. క్యాంపు కార్యాలయంలో మంత్రి నారా లోకేష్ శ్రీ చరణికి స్వాగతం పలికారు.

## రైతులపై జగన్‌కు అకస్మాత్తుగా ప్రేమ ఎందుకొచ్చింది?



మొంథా తుఫాను ఎదుర్కొనేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు శ్రమించారు. తుఫాను సమయంలో ప్రభుత్వం చక్కగా పని చేసిందని ప్రజలంతా ప్రశంసిస్తున్నారు. అయితే ఉనికి కోల్పోతానన్న భయంతో వైఎస్ జగన్ అసత్య ఆరోపణలు చేస్తున్నారు అని అన్నారు. ప్రతిపక్ష నేత అర్హత కూడా జగన్ సంపాదించుకోలేకపోయారని ఆనం విమర్శించారు. ప్రభుత్వం పని చేయకపోతే అసెంబ్లీలోకి వచ్చి చర్చించాలన్నారు. జగన్ ప్రభుత్వంలో చేసిన పనులు, కూటమి ప్రభుత్వం చేస్తున్న పనులు అసెంబ్లీలో చర్చిస్తే ప్రజలకు స్పష్టత వస్తుందని తెలిపారు మంత్రి ఆనం.. వైఎస్ జగన్ పార్టీలో గెలిచిన పది మంది ఎమ్మెల్యేలను ప్రజలు కూడా మర్చిపోయారని వ్యాఖ్యానించారు. ఇప్పుడు కొత్త జిల్లాలు, కొత్త రెవెన్యూ డివిజన్‌ల ఏర్పాటు విషయంలో మంత్రి వర్గ ఉపసంఘం పని చేస్తోందని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జిల్లాల ఏర్పాటుపై ముఖ్యమంత్రి చంద్రబాబు తుది నిర్ణయం తీసుకుంటారని ఆయన చెప్పారు.

# పారిశ్రామికాభివృద్ధికి కృషి చేయాలి



**ప్రజాభూమి ప్రతినిధి,అమరావతి:** పెట్టుబడులు పెట్టడానికి ముందుకు వచ్చిన పరిశ్రమల నుంచి ప్రతిపాదనలు తీసుకోవడంతో పాటు...అవి కార్యరూపం దాల్చేలా చూడాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. పరిశ్రమల కోసం అవసరమైన భూములు..విద్యుత్ లభ్యత కూడా ఉండేలా చూడాలని సీఎం సూచించారు. శుక్రవారం సచివాలయంలో సీఎం చంద్రబాబు అధ్యక్షతన 12వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు సమావేశం జరిగింది. ఈ సమావేశంలో 26 పరిశ్రమలకు సంబంధించిన ప్రతిపాదనల్ని ఎస్ఐపీబీ ఆమోదించింది. వీటి ద్వారా రూ. 1,01,899 కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రానున్నాయి. ఈ ప్రాజెక్టుల ద్వారా మొత్తంగా 85,570 ఉద్యోగాలు దక్కనున్నాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గడచిన 16 నెలల్లో జరిగిన 12 ఎస్ఐపీబీ సమావేశాల ద్వారా మొత్తంగా రూ. 8,08,899 కోట్ల పెట్టుబడులు, 7,05,870 ఉద్యోగాలు రానున్నాయి. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ..."రాష్ట్రంలో వివిధ రంగాల్లో పెట్టుబడులు వచ్చేలా చూడటం అధికారుల బాధ్యత. పెట్టుబడిదారుల నుంచి ప్రతిపాదనలు తీసుకుని సమయం వృధా కాకుండా తక్షణం ఆమోదం తెలియచేయాలి. ప్రభుత్వం నుంచి ఆమోదం పొందిన పరిశ్రమలు, ప్రాజెక్టులు గ్రౌండ్ అయ్యేలా చూసే బాధ్యతను అధికారులు తీసుకోవాలి. పెట్టుబడులు పెట్టే పరిశ్రమల నుంచి ఎలాంటి ఫిర్యాదులు రాకుండా చూడాలి. క్షేత్ర స్థాయిలో ఆయా పరిశ్రమల ఏర్పాటుకు కావాల్సిన అనుమతులను త్వరితగతిన వచ్చేలా శ్రద్ధ పెట్టాలి. గత పాలకులు భూమి కేటాయించినా ఇప్పటికీ ప్రారంభం కాని ప్రాజెక్టులు ఎన్ని ఉన్నాయో సమీక్షించాలి. ఏ ప్రాజెక్టులైనా నిర్మాణ పురోగతి లేకపోతే అనుమతులు రద్దు చేయాలి. ఎలక్ట్రానిక్ పార్క్ ఏర్పాటుపై అధికారులు దృష్టి సారించాలి. భవిష్యత్తులో ఎలక్ట్రానిక్ రంగంలో విస్తృతమైన అవకాశాలు ఉన్నాయి. చిప్, సెమీ కండక్టర్లు, డ్రోన్ వంటి పరిశ్రమలను ప్రోత్సహించాలి. రాష్ట్రంలో సుమారు 15 పారిశ్రామిక జోన్లను ఏర్పాటు చేసుకుని... క్లస్టర్ వారీ విధానంతో పారిశ్రామికాభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. వివిధ రంగాల్లో పెట్టుబడులు పెట్టే పరిశ్రమలకు రాష్ట్ర ప్రభుత్వం,కేంద్ర ప్రభుత్వం కూడా ప్రోత్సాహకాలు ఇస్తుంది. ఇలాంటి వాటిని గుర్తించి ప్రమోట్ చేయాలి. కేంద్రం ఇచ్చే ప్రోత్సాహకాలు కొంచెం ఆలస్యమైనా... రాష్ట్ర ప్రభుత్వం వైపు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలు ఇవ్వడం ద్వారా పెట్టుబడులు చేజారకుండా చూడాలి. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం ఇచ్చే ప్రోత్సాహకాలపై సంప్రదింపులు జరుపుదాం. పారిశ్రామిక అవసరాల నిమిత్తం... పరిశ్రమలకు విద్యుత్ సరఫరా విషయంలో ఇబ్బందులు లేకుండా చూసేందుకు కేంద్రం ప్రత్యేక చర్యలు తీసుకుంటోంది. దీన్ని రాష్ట్ర ప్రభుత్వం సద్వినియోగం చేసుకోవాలి. కేంద్రంతో కలిసి పని చేసే అంశాన్ని పరిశీలించాలి. ఇక ప్రభుత్వం కూడా పారిశ్రామిక అవసరాలను దృష్టిలో పెట్టుకుని ల్యాండ్ బ్యాంక్ సిద్ధం చేసుకోవాలి. అలాగే ఎవరైనా ప్రైవేట్ ల్యాండ్ ఓనర్లు తమ భూములను పరిశ్రమలకు, కంపెనీలకు ఇవ్వడానికి ముందుకు వస్తే.. అలాంటి వారిని ప్రోత్సహించాలి."అని ముఖ్యమంత్రి అన్నారు

**మెగా సిటీలు... మాస్టర్ ప్లాన్లు**

"రాష్ట్రంలో మూడు మెగా సిటీలు అభివృద్ధి చేయాలి. అనకాపల్లి నుంచి విజయనగరం వరకు విశాఖను మెగా సిటీగా అభివృద్ధి చేయాలి. అలాగే తిరుపతి, అమరావతి నగరాలను కూడా మెగా సిటీలు చేయాలి. ఇప్పటికే అమరావతికి మాస్టర్ ప్లాన్ ఉంది. విశాఖ, తిరుపతి మెగా సిటీలకు కూడా మాస్టర్ ప్లాన్ రూపొందించాలి. ఈ మెగా సిటీలను టూరిజం, ఐటీ సహా వివిధ పరిశ్రమలకు అనుకూలంగా ఉండేలా చూడాలి. ఈ మేరకు టూరిజం, ఐటీ, పరిశ్రమలు, మున్సిపల్ శాఖలు సమన్వయం చేసుకుని ఈ మెగా సిటీలు అభివృద్ధి జరిగేలా చూడాలి. అలాగే వీటికి టౌన్ షిప్స్ ఇంటిగ్రేషన్ జరగాలి, నివాసయోగ్యమైన నగరాలుగా తీర్చిదిద్దాలి. గూగుల్ డేటా సెంటర్ వల్ల విశాఖకు మరిన్ని కంపెనీలు, పరిశ్రమలు రానున్నాయి. భవిష్యత్తులో విశాఖకు వచ్చే కంపెనీలకు భూ లభ్యత ఉండేలా చూసుకోవాలి. టూరిజం అభివృద్ధికి ఆతిధ్య రంగాన్ని ప్రోత్సహించాలి. ప్రముఖ బ్రాండ్ లకు చెందిన హోటళ్లు నిర్మించేలా చూడాలి. రాష్ట్రంలో మూడు ఎకనామిక్ కారిడార్లు ఏర్పాటు అవుతున్నాయి. దీనికి అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికలు చేసుకోవాల్సి ఉంది. ఈ మేరకు మూడు కారిడార్లకు ముగ్గురు సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమిస్తాం. బీచ్ టూరిజాన్ని మరింతగా అభివృద్ధి చేయాలి."అని సీఎం చెప్పారు.

**పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించాలి**

ఈ నెల, 14,15వ తేదీల్లో విశాఖలో జరగనున్న పెట్టుబడుల సదస్సును ఘనంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ప్రస్తుతం ఎస్ఐపీబీ ఆమోదించిన పరిశ్రమల్లో వేగంగా శంకుస్థాపనలు జరిగేలా చూడాలని సీఎం ఆదేశించారు. తనతో పాటు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ సహా వివిధ శాఖల మంత్రులు ఆయా జిల్లాల్లో పరిశ్రమలకు శంకుస్థాపనలు చేస్తామని తెలిపారు. ఆ దిశగా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఇక ఇటీవల తాను జరిపిన విదేశీ పర్యటనల్లో వివిధ కంపెనీలకు చెందిన ప్రతినిధులను భాగస్వామ్య సదస్సుకు ఆహ్వానించానని.. వారు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు సుముఖంగా ఉన్నారని.. అలాగే భాగస్వామ్య సదస్సుకు వచ్చేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారని వివరించారు. విశాఖలో జరగబోయే పెట్టుబడుల సదస్సుకు భారీ ఎత్తున పెట్టుబడులు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని ఈ సందర్భంగా అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు నారా లోకేష్, అచ్చెన్నాయుడు, టీజీ భరత్, నారాయణ, గొట్టిపాటి రవి కుమార్, అనగాని సత్యప్రసాద్, బీసీ జనార్దన్ రెడ్డి, వాసం శెట్టి సుభాష్, సీఎస్ విజయానంద్, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణా 3

శనివారం, నవంబరు 08, 2025




# భవిష్యత్తు పర్యాటకానిదే

**లండన్ లో ఇండియన్ హై కమిషన్ ఏర్పాటు చేసిన హైటీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి**

**ఏపీకి రండి.. పర్యాటక ప్రదేశాలు సందర్శించి పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టు బడులు పెట్టాలని ఇన్వెస్టర్లకు ఆహ్వానం.. భరోసా కల్పించే బాధ్యత తీసుకుంటామని హామీ**

**లండన్ లో ముగిసిన మంత్రి కందుల దుర్గేష్ పర్యటన**

అమరావతి ప్రజాభూమి ప్రతినిధి

భవిష్యత్తు అంతా పర్యాటకానిదే అని మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. లండన్ లో వరల్డ్ ట్రావెల్ మార్కెట్ -2025 ప్రదర్శన ముగిసిన అనంతరం ఇండియన్ హై కమిషన్ ఏర్పాటు చేసిన హైటీ కార్యక్రమంలో మంత్రి కందుల దుర్గేష్ ప్రసంగించారు. డబ్ల్యూటీఎం ప్రదర్శనలో పాల్గొనడం సంతోషంగా ఉందని, ఇది రాష్ట్ర పర్యాటకానికి విస్తృత ప్రచారం కల్పించేందుకు మంచి వేదికగా ఉపయోగపడిందని తెలిపారు. ఈ సందర్భంగా డబ్ల్యూటీఎం సదస్సుకు వచ్చిన అంతర్జాతీయ పర్యాటక ప్రతినిధులను మంత్రి కందుల దుర్గేష్ ఏపీకి ఆహ్వానించారు. ఏపీ పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా ఉందని, నూతన పర్యాటక పాలసీని విడుదల చేశామని తెలుపుతూ ఏపీకి రండి... స్థానిక పర్యాటక ప్రదేశాలను సందర్శించండి.. పర్యాటక, ఆతిథ్య రంగాల్లో పెట్టుబడులు పెట్టి ఏపీ పర్యాటక అభివృద్ధికి దోహదపడండి అని మంత్రి కందుల దుర్గేష్ ఇన్వెస్టర్లను కోరారు.. రాష్ట్రాభివృద్ధిలో పర్యాటక రంగం గేమ్ చేంజర్ అని, ఈ క్రమంలో ఏపీ పర్యాటకాభివృద్ధికి సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కేంద్ర సహకారం మెండుగా ఉందన్నారు. కమ్యూనిజం, సోషలిజం, క్యాపిటలిజం కంటే టూరిజానికే భవిష్యత్తు ఉందని సీఎం చంద్రబాబు నాయుడు వ్యాఖ్యలను ఈ సందర్భంగా గుర్తు చేశారు. 15 నెలల కాలంలో తాము రూ.12 వేల కోట్ల పర్యాటక పెట్టుబడులు ఆకర్షించామని వెల్లడించారు. ఎకో, అడ్వెంచర్, బీచ్ టూరిజంలలో పెట్టుబడులు పెట్టేందుకు అవకాశాలు ఉన్నాయని, అంతేగాక వెల్ నెస్ సెంటర్స్, ఆయుర్వేద కేంద్రాలకు ఆంధ్రప్రదేశ్ అణువైన ప్రదేశం అని తెలిపారు. ఎకో టూరిజం పై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారని పేర్కొన్నారు. పర్యాటక ప్రాజెక్టులకు విద్యుత్ సబ్సిడీలు, ఇతర ప్రోత్సాహకాలు అందిస్తున్నామని, టూరిజంలో ఏపీ దేశానికి మోడల్‌గా మారడంతో పాటు నంబర్ వన్ గా నిలవాలన్నదే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. ఈ సందర్భంగా నవంబర్ 14, 15 తేదీల్లో విశాఖలో జరగనున్న భాగస్వామ్య సదస్సుకు ఇన్వెస్టర్లను ఆహ్వానించారు.విభిన్న జాతుల, మతాల, సంస్కృతుల సమ్మేళనం భారతదేశం అని మంత్రి దుర్గేష్ అన్నారు. ఐకమత్యమే తమ బలమని చెబుతూ భారత్ మాతాకీ జై అని నినదించారు. ఈ సందర్భంగా వికసిత్ భారత్ లక్ష్యం దిశగా తాము అడుగులు వేస్తున్నామని తెలిపారు. మంత్రి కందుల దుర్గేష్ మూడు రోజుల లండన్ పర్యటన ముగియడంతో ఏపీకి తిరుగు ప్రయాణం అవుతారు.






# ప్రాధాన్య రంగాల రుణ మద్దతుపై దృష్టిపెట్టండి

- **బడుగుబలహీన వర్గాలకు చేయూతనివ్వాలి**
- **తలసరి ఆదాయం, జీడీడీపీ వృద్ధిలో భాగస్వాములు కావాలి**
- **జిల్లాలో స్మార్ట్ వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తున్నాం**
- **జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ప్రాధాన్య రంగాలతో పాటు బడుగుబలహీన వర్గాల ఆర్థిక సాధికారతకు బ్యాంకులు చేయూతనివ్వాలని.. వివిధ పథకాలు, కార్యక్రమాల కింద సంస్థాగత రుణ మద్దతులో వేగం పెంచాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సూచించారు.శుక్రవారం కలెక్టరేట్ శ్రీ పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో కలెక్టర్ లక్ష్మీశ అధ్యక్షతన జిల్లా సంప్రదింపుల కమిటీ, జిల్లాస్థాయి సమీక్షా కమిటీ సమావేశం జరిగింది. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ శాసనసభ్యులు బొండా ఉ మామ హేశ్వర రావు, యూబీఐ రీజనల్ హెడ్, డీసీసీ-డీఎల్ఆర్‌సీ కన్వీనర్ ఎంవీ తిలక్ హాజరైన ఈ సమావేశంలో తొలుత లీడ్ బ్యాంక్ (యూబీఐ) మేనేజర్ కె.ప్రియాంక.. పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా గత సమావేశంలో తీసుకున్న నిర్ణయాల అమలుతో పాటు 2025-26 ఆర్థిక సంవత్సర వార్షిక రుణ ప్రణాళికలో ప్రగతిని వివరించారు. సెప్టెంబర్ 30 నాటికి ప్రాధాన్య రంగంలో 58 శాతం, ప్రాధాన్యేతర రంగంలో 82 శాతం, మొత్తంమీద 73 శాతం మేర లక్ష్యాలను చేరుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యాల్లో భాగంగా ప్రతి శాఖా కీలక ప్రగతి సూచికల (కేపీఐ)పై దృష్టిసారి స్తున్నాయని.. ఈ నేప థ్యంలో ఆయా శాఖ లకు సం బంధిం చిన పథకాలు, కార్య క్రమాల్లో మెరుగైన అభివృద్ధికి బ్యాంకర్లు కృషిచేయాలన్నారు. తలసరి ఆదాయంతో పాటు జిల్లా స్థూల దేశీయోత్పత్తి (జీడీడీపీ) లో 18.5 శాతం వార్షిక వృద్ధికి చేయూత నివ్వాల న్నారు. జిల్లాలో స్మార్ట్ అగ్రికల్చర్‌తో పాటు పాడి, ఉద్యాన, ఎంఎస్ఎంఈ రంగాల అభివృ ద్ధిపై దృష్టిపెట్టామన్నారు. తొలివిడతగా 289 వ్యవసాయ డ్రోన్లు అందించాలని లక్ష్యంగా నిర్దేశించుకున్నామని, ఇందుకు సహకరించాల న్నారు. జిల్లాలో రతన్ టాటా ఇన్నొవేషన్ హబ్ (ఆర్‌టీఐహెచ్) ద్వారా స్టార్టప్‌లను, కొత్త ఆవిష్కరణలను ప్రోత్సహిస్తున్నామని, ఇందుకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రుణ సదుపాయాలు పెంచాలని కలెక్టర్ లక్ష్మీశ కోరారు.

**పీఎం సూర్యఘర్ దరఖాస్తులపై దృష్టిపెట్టండి: శాసనసభ్యులు బొండా ఉమామహేశ్వరరావు**

సమావేశంలో ఎమ్మెల్యే బొండా ఉమామ హేశ్వరరావు మా ట్లాడుతూ ఆర్థిక చేయూత ద్వారా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచ డంలో బ్యాంకుల పాత్ర కీలకమని.. వివి ధ పథకాలకు సంబంధించిన రుణ దరఖాస్తులను త్వరిత గతిన పరిష్కరిం చాలని సూచిం చా రు. పీఎం సూర్యఘర్ పథకానికి సంబం ధించిన రుణ మంజూరు దరఖాస్తులను వీలైనంత త్వరగా పరిష్కరించాలన్నారు. పేదలు అన్ని విధాలా అభివృద్ధి పథంలో పయనించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాల ద్వారా 100 శాతం ఫలాలు అందేలా చేయ డంలో బ్యాంకుల పాత్ర కీలకమని శాసనస భ్యులు ఉమామహేశ్వర రావు అన్నారు. కార్యక్ర మంలో భాగంగా కలెక్టర్ లక్ష్మీశ, ఎమ్మెల్యే ఉమామహేశ్వర రావు.. అధికారులు, బ్యాంకర్ల తో కలిసి "మీ డబ్బు - మీ హక్కు" నినాదంతో భారత ప్రభుత్వ దేశవ్యాప్త మూడు నెలల (అక్టోబర్ - డిసెంబర్) ప్రత్యేక ప్రచార కార్యక్ర మంపై రూపొందించిన పోస్టర్లను ఆవిష్కరించారు.సమావేశంలో ఆర్‌బీఐ అధికారి నవీన్, నాబార్డు డీడీఎం ఎం.పృథ్వి, ఆర్‌సేథి డైరెక్టర్ అమరేశ్వర్‌రెడ్డి, ఎస్‌బీఐ రీజనల్ హెడ్ శ్రీనివాస్, కెనరా బ్యాంకు డీఆర్‌హెచ్ అమిత్ జూయల్, ఇండియన్ బ్యాంకు డిప్యూటీ రీజనల్ హెడ్ శేషగిరిరావు, వివిధ శాఖల అధికారులు, వివిధ బ్యాంకుల ప్రతినిధులు పాల్గొన్నారు.



# జగ్గయ్యపేట పెద్ద శివాలయం పాలకమండలి ప్రమాణ స్వీకారం

**పాల్గొన్న శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య**

ప్రజాభూమి ప్రతినిధి,జగ్గయ్యపేట

నూతన పాలక మండలి సభ్యులు దేవాలయాల్లో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయటమే కాక ఆలయ అభివృద్ధికి కృషి చేయాలని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కోరారు. జగ్గయ్యపేట పట్టణంలోని శ్రీ చంద్రమౌళీశ్వర స్వామి (పెద్ద శివాలయం) దేవస్థానం చైర్మన్‌గా అన్నపూర్ణ సేవా సమితి వ్యవస్థాపకులు మహంకాళి జయప్రకాష్ , నూతన పాలక మండలి సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట శాసనసభ్యులుశ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) పాల్గొని దేవస్థానం చైర్మన్ మరియు పాలకమండలి సభ్యులను అభినందించారు. దేవాలయాల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా నూతన పాలక మండలి కృషి చేయాలని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు నేతలు ప్రముఖులు ఆలయ అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రజా దర్బార్

**ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్**



జగ్గయ్యపేటలోప్రజా దర్బార్ (గ్రీవెన్స్ సెల్) కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించిన శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కార్యక్రమంలో పాల్గొన్న కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం శ్రీ రఘురామ్

ప్రజాభూమి ప్రతినిధి,జగ్గయ్యపేట

ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతి శుక్రవారం మండల కార్యాలయంలో ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించాలని లక్ష్యంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువనేత నారా లోకేష్ లు ప్రజా దర్బార్ కు శ్రీ కారం చుట్టారని శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. చిల్లకల్లు మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజా దర్బార్ లో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కేడీసీసీ బ్యాంకు చైర్మన్ నెట్టెం రఘురాం తో కలిసి ఎమ్మెల్యే రాజగోపాల్ అర్జీలను స్వీకరించారు.సంబంధిత శాఖా అధికారులతో మాట్లాడి, తక్షణ పరిష్కార చర్యలు చేపట్టేలా సూచనలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ కూటమి ప్రభుత్వం ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి వారి నుంచి సమస్యలను తెలుసుకొని పరిష్కరించేందుకు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ప్రజాదర్బార్ లో పలు గ్రామాలలో డొంక రోడ్లు, పెన్షన్లు కరెంటు సమస్యలు రెవెన్యూ సమస్యలు తదితర పలు అంశాలు అర్జీలుగా వచ్చాయని వాటి ని పరిష్కారానికి అధికారులకు ఆదే శాలు జారీ చేసినట్లు తెలిపారు. పెను గంచిప్రోలు మండలం కొనకంచి లో 150 మందికి అమ్మఒడి రాలేదన్న వినతికి ఆధార్ నంబర్ తేడా కార ణంగా ఆన్లైన్ కాలేదని ఈ సమస్య త్వరలోనే పరిష్కారం అవుతుందని రాష్ట్రవ్యాప్తంగా ఆన్లైన్ సమస్యలతో తల్లి ఒడి రాని వారిపై యువనేత నారా లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారని ఎమ్మెల్యే రాజగోపాల్ తెలిపారు.ఈ కార్యక్రమంలోఎంపీడీవో నితిన్ రాష్ట్ర గ్రీవెన్స్ సెల్ కో కన్వీనర్ ముల్లంగి రామకృష్ణారెడ్డి,రాష్ట్ర తెలుగు రైతు అధికార ప్రతినిధి కొఠారు సత్యనారాయణ ప్రసాద్,మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు,వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# జాతీయగేయం వందేమాతరంకు 150 వసంతాల వేడుకలు

**వందేమాతరం మన జాతి ఐక్యతా నినాదం**

ప్రజాభూమి,పులివెందుల

మన భారత జాతీయగేయం వందేమాతరం 150 వసంతాలు పూర్తి చేసుకున్నదని,ఎన్ని తరాలు మారినా వందేమాతరం మన జాతి ఐక్యత నినాదం అని ఎంఈఓ 2 రామానాయుడు అన్నారు. శుక్రవా రం స్థానిక బాలికల పాఠశాలలో వందేమాతరం గీతం రచించి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పిలుపు మేరకు ప్రధానోపాధ్యాయులు గంగిరెడ్డి ఆధ్వర్యం లో వందేమాతరం 150 సంవత్సరాల వసంత వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్ర మానికి ఎంఈఓ రామానాయుడు హాజరై విద్యార్థులు ఉపాధ్యాయులు తో కలిసి సామూహిక వందేమాతరం జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా రామానాయుడు మాట్లాడుతూ స్వాతంత్ర పోరాటానికి స్ఫూర్తి వందేమాతరం గీతం అన్నారు. ఏ రంగంలోనైనా అంతర్జాతీయ స్థాయి లో మన దేశం గెలిచినప్పుడు ప్రతీ భారతీయుడి హృదయ విజయ గీతం వందేమాతరం అవుతుందన్నారు. ఎన్నో తరాలు మారాయి. ఎన్నో తరాలు మారిన నేటికీ వందేమాతరం మన జాతి ఐక్యతా నినాదం అని వందేమాతరం గొప్పతనాన్ని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులలో తదితరులు పాల్గొన్నారు.



# రామ్ లక్ష్మణ్ రెడ్డిని అభినందించిన మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి



ప్రజాభూమి,పులివెందుల

తాడేపల్లిలో వైఎస్ఆర్సిపి విద్యార్థి విభాగ రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా అసెంబ్లీ నియోజకవర్గాల స్టూడెంట్ వింగ్ అధ్యక్షులతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సమావేశం నిర్వహించారు. ఈ సమావే శంలో వైకాపా పులివెందుల నియోజక వర్గ యూత్ కన్వీ నర్, విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి రామ్ లక్ష్మణ్ రెడ్డిని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దుశ్శాలవ కప్పి అభినందిం చారు. ఈ సందర్భంగా రామ్ లక్ష్మణ్ రెడ్డి పులివెం దుల ఒకటో వార్డులో,కాలేజీ లలో కోటి సంతకాల సేకరణలో 10 బుక్కుల పైన సంతకాలు చేయిం చారని ఆయన దృష్టికి తీసుకువెళ్లారు. పార్టీ ప్రతిష్ట కోసం ప్రతి ఒక్కరూ ముందుకు వెళ్లాలని జగన్మోహ న్ రెడ్డి సూచించారు.మెడికల్ కాలేజీలు ప్రభుత్వం ప్రైవేట్ పరం చేస్తే వైకాపా ఆధ్వర్యంలో ఉద్యమించాలన్నారు. పార్టీ పది ఒక్కరికి అండగా ఉంటుం దన్నారు.




# అనాధ వృద్ధులకు అన్నదానం

**- అనాధల మధ్య వర్ధంతి వేడుకలు**

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక రాజీవ్ నగర్ కాలనీలోని అమ్మ అనాధ వృద్ధాశ్రమం వృద్ధులకు అన్నదానం ఏర్పాటు చేశారు. శుక్రవారం బండపల్లి పుల్లారెడ్డి ఐదవ వర్ధంతి సందర్భంగా కుమారులు చెన్నకేశవ రెడ్డి, శివకేశవ రెడ్డి లు అన్నదానం, పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ సేవాభావం కలిగి, అనాధల పట్ల శ్రద్ధ చూపాల్సిన అవసరం ఉందన్నారు. వర్ధంతిని అనాధ వృద్ధుల మధ్య నిర్వహించడం చాలా సంతోషాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ్రమ నిర్వాహకుడు వెంకట సుబ్బయ, మారుతి ప్రసాద్, షరీఫ్, డక్కా రమేష్, బాబు తదితరులు పాల్గొన్నారు.



# పిపిపి విధానం రద్దు చేయాలి

**- ప్రైవేటీకరణ వల్ల వైద్య విద్య, ఉచిత వైద్యం దూరం**

**- కోటి సంతకాల సేకరణలో జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి**

ప్రజాభూమి, వేంపల్లె

కూటమి ప్రభుత్వం తెచ్చిన పిపిపి విధానాన్ని రద్దు చేయాలని జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్ రెడ్డి కోరారు. శుక్రవారం మండలంలోని రామిరెడ్డిపల్లిలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. టిడిపి కూటమి ప్రభుత్వం తెచ్చిన ఈ విధానం వల్ల వైద్య విద్య, ఉచిత వైద్యం సామాన్యులకు దూరమయ్యే అవకాశం ఉందన్నారు. గత వైఎస్ఆర్సీపి ప్రభుత్వం వీటికి ప్రాధాన్యత కల్పిస్తూ.. నాణ్యమైన, ఉన్నతమైన లక్ష్యాలకు అనుగుణంగా మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తే, వీటిని ప్రైవేట్ పరం చేయాలన్న నిర్ణయం సిగ్గు చేటన్నారు. ప్రభుత్వం ఆ విధానాన్ని ఉప సంహరించు కోవాలని, ప్రభుత్వ ఆధినంలోనే వీటి నిర్వహణ కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాంప్రసాద్ రెడ్డి, పరిశీలకుడు ఎల్లారెడ్డి, ఎంపీటీసీ చంద్ర ఓబుల్ రెడ్డి, నాయకులు రామకృష్ణారెడ్డి, గంగిరెడ్డి, రవిశంకర్ రెడ్డి, రామ నర్సింహారెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, ఆంజనేయ రెడ్డి, సుబ్బారెడ్డి, ఓబుల్ రెడ్డి, రవిశంకర్ రెడ్డి, నరసింహ రెడ్డి, వెంకట రామిరెడ్డి, వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి నిసార్ భాష, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.



# పుట్టపర్తి విమానాశ్రయంలో మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం







**ఉమ్మడి అనంతపూర్ జిల్లాలో ఘన స్వాగతం పలికిన పార్టీ శ్రేణులు కార్యకర్తలు**



ప్రజాభూమి, అనంతపురము ప్రత్యేక ప్రతినిధి

అనంతపురం జిల్లాలో రెండు రోజుల (శుక్రవారం, శనివారం) పర్యటన నిమిత్తం విచ్చేసిన రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ కు శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి ఎయిర్పోర్టులో ఘన స్వాగతం లభించింది. శుక్రవారం ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు స్వాగతం పలికారు. మంత్రి లోకేష్ కు స్వాగతం పలికిన ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్, ఉమ్మడి జిల్లా ఎంపీలు బీకే పార్థసారథి, అంబికా లక్ష్మీ నారాయణ, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరారెడ్డి, కల్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, దగ్గుబాటి వెంక ట ప్రసాద్, బండారు శ్రావణి శ్రీ, ఎంఎస్ రాజు తదితరులు ఉన్నారు. కాగా, మంత్రి నారా లోకేష్ ను కలిసేందుకు విమానాశ్రయానికి పెద్దఎత్తున టీడీపీ నేతలు, కార్యకర్తలు తరలివచ్చారు. ప్రతి ఒక్కరిని మంత్రి నారా లోకేష్ ఆప్యాయంగా పలకరించి, ఫోటోలు దిగారు.





# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

శనివారం 8, నవంబర్ 2025


### భారత స్వాతంత్ర్య ఉద్యమానికి
## తారక మంత్రం - వందేమాతరం



ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

భారత స్వాతంత్ర్య ఉద్యమానికి వందేమాతరం గేయం తారక మంత్రం అయిందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు ఊడా నాగరాజు అన్నారు. వందేమాతరం గేయం రచించి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మండలంలోని జైనవారిగూడెం గ్రామ సచివాలయంలో శుక్రవారం కూటమి నేతలు సచివాలయ సిబ్బందితో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛఆంధ్ర - స్వర్ణాంధ్ర ర్యాలీ నిర్వహించి, పరిసరాల పరిశుభ్రత, ప్లాస్టిక్ వాడకం నిషేధం, తడి చెత్త, పొడి చెత్త తదితర అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జైనవారిగూడెం జనసేన పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తామ శ్రీనివాస్ టిడిపి బూత్ కన్వీనర్ తాటి వెంకటరమణ, కూటమి నేతలు, కార్యకర్తలు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

### జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావికింపాడులో
## సామూహిక వందేమాతరం గీత ఆలాపన



ప్రజా భూమి ప్రతినిధి-కామవరపుకోట

జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల రావికంపాడు నందు ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి భీమరాజు అధ్యక్షతన "సామూహిక వందేమాతర గీతాలాపన" కార్యక్రమం ఘనంగా ఊహించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మాట్లాడుతూ శ్రీ బంకించంద్ర చటర్జీ వందేమాతరం గీతాన్ని రచించి ఈ రోజుకి 150 సంవత్సరాలు పూర్తి అయింది అని చెప్పారు. వందేమాతరం అనేది ఆ రోజుల్లో స్వాతంత్రోద్యమ నినాదంగా మారింది. దేశభక్తికి ప్రతీకగా నిలిచింది. ఏ ఇద్దరు కలిసినా వందేమాతరం అనే నినాదంతో పలకరించుకునే వాళ్ళు. అది బ్రిటిష్ వారి గుండెల్లో గుబులు పుట్టించేది. బ్రిటిష్ వారిని భయపెట్టి దేశభక్తి నెలకొల్పే నినాదంగా మారింది. భారతీయులందరినీ ఒక్క త్రాటిపై నిలబెట్టిందిఅని మాట్లాడడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు ప్రసాద్ ప్రసంగించారు, మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ పాల్గొన్నారు. విద్యార్థినీ విద్యార్థులు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రతి భారతీయుని గుండె చప్పుడు వందేమాతరం గేయం



ప్రజా భూమి ప్రతినిధి-బుట్టాయగూడెం

స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుండి నేటి వరకు ప్రతి భారతీయుని గుండె చప్పుడు వందేమాతరం గేయమని విద్యా రోహిణి ఇంగ్లీష్ మీడియం పాఠశాల ప్రిన్సిపాల్ కొండేపాటి రామకృష్ణ అన్నారు. వందేమాతర గేయం రచించి 150 ఏళ్లు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం పాఠశాలలో విద్యార్థులతో కలిసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రామకృష్ణ మాట్లాడుతూ బంకించంద్ర ఛటర్జీ మనోమథనం లో ప్రభవించి, స్వాతంత్ర్యం సమర నినాదమై, భారతీయ స్వాభిమాన గీతమైన వందేమాతరం గీతానికి 150 ఏళ్ళు పూర్తయ్యాయని అన్నారు. ఈ సందర్భంగా ఈనెల 7వ తేదీన దేశమంతా ఉత్సవాలు నిర్వహించుకుంటున్నట్లు చెప్పారు. 145 కోట్ల భారతీయులం అంతా కలిసి 150 ఏండ్ల వందేమాతర గీతం ఆలపిద్దాం అన్నారు.విద్యార్థిని విద్యార్థులతో వందేమాతరం పూర్తి గీతాన్ని ఆలపించారు. వందేమాతరం నినాదం భారత స్వాతంత్ర్య ఉద్యమంలో ఎంత ప్రభావ వంతంగా పనిచేసిందో విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల బోధన, బోధ నేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతరం అనే నినాదం ఉత్కృష్టమైన పాత్ర

ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు



వందేమాతరం" గేయానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, భారత ప్రభుత్వం నవంబర్ 7, 2025న దేశవ్యాప్తంగా ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ సంద ర్భంగా డాక్టర్ సంగినీడి వెంకట రంగ రావు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కార్యక్రమం దేశభక్తి స్ఫూర్తిని నింపడానికి మరియు స్వాతంత్ర్య పోరాటంలో "వందేమాతరం" స్వాతంత్ర సంగ్రామంలో వందేమాతరం అనే నినాదం ప్రజలను రూతులూగిస్తూ ఉద్రేక పరుస్తూ స్వాతంత్ర పోరాటం వైపు మళ్లే విధంగా ఉత్కృష్టమైన పాత్రను పోషించింది పోషించిన పాత్రను గుర్తు చేసుకోవడానికి ఉద్దేశించబడింది. ఈ కార్యక్రమాన్ని పురస్కరించుకుని, నవంబర్ 7న ఉదయం 10 గంటలకు దేశవ్యాప్తంగా ప్రజలు పాల్గొని "వందేమాతరం" పాడాలని ఆదేశాలు జారీ అయ్యాయి. అనంతరం భారతమాతకు జై అనే నినాదాలతో .. మాతరం మాతరం వందే మాతరం అనే నినాదాలతో వార్డు చుట్టూ ర్యాలీ నిర్వహించాము. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయపూడి భవానీ ప్రసాద్. రూరల్ లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చావ్వ సతీష్. ఉపాధ్యాయులు టీ మధుసూదన్ రెడ్డి. జి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### దెందులూరు నియోజకవర్గ ప్రజల నీటి కష్టాలను తీర్చటం కోసం
# ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ భగీరథ యత్నం

- ఏడాదిలో 365రోజులు కూడా తన నియోజకవర్గ పరిధిలోని గ్రామాల ప్రజలకు త్రాగు నీరు సమృద్ధిగా అందించటం కోసం రూ.295కోట్ల రూపాయలతో భారీ నీటి పారుదల ప్రాజెక్ట్ రూపకల్పనకు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ కృషి
- ఎమ్మెల్యే ముందు చూపుతో ప్రభుత్వానికి రూ.100కోట్ల రూపాయలు పైగా ఆదా కావటం పట్ల సర్వత్ర హర్షం



ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు


గోదావరి జలాలను ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిధిలోని ఉంగుటూరు, దెందులూరు నియోజకవర్గం ప్రజలకు అందించడానికి గతంలో రూ. 1400 కోట్ల రూపాయల వ్యయంతో వాటర్ గ్రిడ్ నిర్మాణానికి అంచనాల సిద్ధం చేయడం జరిగింది. అయితే ఈ ప్రాజెక్టులో భాగంగా దెందులూరు నియోజకవర్గానికి 76 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధవలేశ్వరం వద్ద నుంచి పైపులైన్లు ఏర్పాటు చేసి గోదావరి జలాలను దెందులూరు నియోజకవర్గం కి తీసుకురావడం జరుగుతుంది. ఇందుకోసం దాదాపుగా 42 కోట్ల రూపాయల పైగా ప్రభుత్వ ధనం వెచ్చించాల్సి వస్తుంది. అయితే ఈ అంశాన్ని పరిశీలించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ దెందులూరు నియోజకవర్గం నుంచి పోలవరం రైట్మెన్ కెనాల్ ద్వారా గోదావరి జలాలు కృష్ణా జిల్లాకు తరలి వెళ్తున్నప్పుడు సమీపంలో ఉన్న కొప్పాక వద్ద హైడ్ రెగ్యులేటర్ని ఏర్పాటు చేసి అక్కడి నుంచి దెందులూరు నియోజకవర్గ ప్రజలకు గోదావరి జలాలను తరలిస్తే అది ఎంతో సమంజసంగా ఉంటుందని, సమీపంలోని కొప్పాక వద్ద నుంచి నీరు తరలించే అవకాశం ఉన్నా కూడా ఎక్కడో 76 కిలోమీటర్ల దూరంలో ఉన్న ధవలేశ్వరం వద్ద నుంచి దెందులూరు నియోజకవర్గంకి పైపు లైన్లు వేసి నీళ్ళు తెస్తామంటూ గత ఇంజనీరింగ్ అధికారులు చేసిన ప్రణాళిక సరికాదంటూ ఇటీవల జరిగిన జిల్లా అభివృద్ధి సమన్వయ కమిటీ సమావేశాల్లో సైతం ఎమ్మెల్యే ప్రస్తావించారు. అంతేకాకుండా వేసవిలో కాలువలు కట్టేస్తే సమయంలో సైతం సమీపంలో ఉన్న 2 ఎకరాల చెరువులో నీటిని నిలువ చేయడం ద్వారా ప్రజలకు వేసవిలో సైతం తాగునీటి కష్టాలు లేకుండా చర్యలు చేపట్టవచ్చని సూచించారు.దీని ద్వారా ప్రభుత్వ వ్యయం కూడా భారీగా తగ్గే అవకాశం ఉంటుందని ఆ దిశగా డీటెయిల్ ప్రాజెక్ట్ రిపోర్ట్ రూపొందించేలా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే చింతమనేని సూచించారు.ఇదే అంశాన్ని జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ దృష్టికి సైతం ఏమ్మెల్యే తీసుకువెళ్లగా సత్వరమే ఈ ప్రాజెక్టుపై డిపిఆర్ సిద్ధం చేసేలా చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి నాదెండ్ల మనోహర్ సైతం ఆదేశాలు జారీ చేశారు.ఈ నేపథ్యంలో గ్రామీణ నీటిపారుదల శాఖ ఇంజనీరింగ్ అధికారులు తాజాగా డీపీఆర్ సిద్ధం చేశారు. అయితే గోదావరి జలాలను ధవలేశ్వరం నుంచి దెందులూరు నియోజకవర్గానికి తీసుకువస్తే 402 కోట్ల రూపాయల ప్రభుత్వ ధనం ఖర్చవుతుందని, అయితే ఎమ్మెల్యే ప్రభాకర్ సూచించినట్లు కొప్పాక వద్ద హెడ్ రెగ్యులేటర్ నిర్మించి పోలవరం కుడి కాలువ ద్వారా ప్రజలకు అందిస్తే, కేవలం రూ.295 కోట్ల రూపాయలకే ప్రాజెక్టు పూర్తవుతుందని అధికారులు నివేదిక సమర్పించారు.

**గుంటూరులో PR&RD కమిషనర్‌తో ఎమ్మెల్యే చింతమనేని భేటీ**

ఇదే అంశంపై గుంటూరులోని పంచాయతీ రాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ కృష్ణ తేజ ఐఏఎస్ ని సైతం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ వారి కార్యాలయంలో కలిసి ఈ ప్రాజెక్టు ఆవశ్యకతను వివరించి సత్వరమే పనులు ప్రారంభమయ్యే విధంగా కూడా ప్రణాళికలు సిద్ధం చేయాలని కోరారు.ఈ అంశంతో పాటు పంచాయతీరాజ్ మరియు గ్రామీణ అభివృద్ధి శాఖ కమిషనర్ తో ఆయన మాట్లాడుతూ చెత్త సేకరణలో వినూత్నంగా అమలవుతున్న స్వచ్ఛ రథాన్ని దెందులూరు నియోజకవర్గంకి మంజూరు చేయాలని, అదేవిధంగా సేకరించిన చెత్త నుంచి వాటిని గ్రాన్యూల్స్ గా మార్చే యంత్రాలను కూడా దెందులూరు నియోజకవర్గానికి మంజూరు చేయాలని, అదేవిధంగా గతంలో నిలిచిపోయిన పెండింగ్ బకాయిలను సైతం విడుదల చేసేలా చర్యలు చేపట్టాలని కోరారు.

## ఎమ్మెల్యే మాట... బేఖాతరు

- ఈ గ్రామంలో ఉన్న మైనార్టీ కులం శెట్టి బలిజ కమ్యూనిటీ హాలుకు అర్హత లేదా
- మాకు న్యాయం చేయండి శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం మోతుబరు బెజవాడ ప్రసాద్, నాగశ్రీ పద్మజ




ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మంచి మనసుతో పోతునూరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్న మైనార్టీ కమ్యూనిటీ అయిన శెట్టిబలిజ గౌడ సంక్షేమ సంఘం నాయకులకు కమ్యూనిటీ హాలును నిర్మించుకోమని ఎమ్మెల్యే చింతమనేని అనుమతిస్తే కొంతమంది పోతునూరుకు చెందిన టిడిపి నాయకులు అడ్డుపడి కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని నిలుపుదల చేయడం చాలా అన్యాయమని మాకు గనక అనుమతి ఇవ్వకపోతే మేము ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని పోతునూరు గ్రామానికి చెందిన మోతుబరు బెజవాడ ప్రసాద్, నాగశ్రీ పద్మజా దంపతులు కోరారు. మోతుబరు బెజవాడ ప్రసాద్ మాట్లాడుతూ 2015 సంవత్సరంలో పోతునూరు గ్రామంలోని సర్వేనెంబర్ 221/బి లో 160 ఎకరాల ప్రభుత్వ భూమిని కొంతమంది ఆక్రమించి నిర్మాణాలు, పంటలు పండిస్తున్నారని వాటిని తొలగించి గ్రామానికి సురక్షితమైన త్రాగు నీటిని ఇవ్వాలని 2015లోనే తాను హైకోర్టును ఆశ్రయించడం జరిగిందని ,కానీ ఇప్పటికి అమలు చేయకుండా పూర్తిస్థాయిలో ఆక్రమణ గురవుతూనే ఉందని అన్నారు. ఆక్రమణలు తొలగించాల్సివస్తే అందరి ఆక్రమణలు తొలగించాలని లేనియెడల తాము దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అనుమతితో నిర్మించుకుంటున్న శెట్టిబలిజ గౌడ సంఘం కమ్యూనిటీ హాలు నిర్మాణాన్ని జరగ నివ్వాలని కోరారు .లేకపోతే శెట్టిబలిజ గౌడ సంఘం సంయుక్త ఆధ్వర్యంలో గ్రామస్తులను కూడా కలుపుకుని ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని పోతునూరు గ్రామానికి చెందిన శెట్టిబలిజ సంఘం నాయకులు, కమిటీ హాలు శంకుస్థాపన చేసిన మోతుబరు బెజవాడ ప్రసాద్ నాగశ్రీ పద్మజా దంపతులు మీడియా సమావేశంలో తెలిపారు.

## వ్యవసాయ కళాశాల విద్యార్థులు విధాన ప్రదర్శన

### రైతులు పిచికారి చేసినప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివరణ



ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు

దెందులూరు గ్రామంలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు విధాన ప్రదర్శన చేపట్టారు. ఇందులో భాగంగా రైతులకు పిచికారి చేసినపుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు.పిచికారి చేసినపుడు కళ్ళకి కళ్ళజోడు, మోహకిని మాస్క్ , చేతులకి గ్లోవ్స్ మరియు కాళ్ళ కి బూట్లు తప్పనిసరిగా వాడవలసిందిగా రైతులకు సూచించారు. పిచికారి చేసే ముందు , చేసిన తరువాత, అలాగే చేస్తునపుడు తీసుకోవాల్సిన తగిన జాగ్రత్తలు కూడా వివరించారు . ఈ కార్యక్రమంలో ఏరువాక కేంద్రం నుంచి డా. కే ఫణి కుమార్ పాల్గొని రైతుల సమస్యల గురించి చర్చించారు. విద్యార్థులు ఎస్ మోక్షజ్ఞ ,కే. ప్రశాంత్ ,జే. సతీష్ ,న్. భరత్ కుమార్ స్.కె. సలీం ఈ కార్యక్రమంలో నిర్వహించారు.

## స్వాతంత్ర ఉద్యమకారులు పోరాట స్ఫూర్తిని రగిలించిన గీతం వందేమాతరం

### -బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్

ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



బ్రిటిష్ సామ్రాజ్యానికి గడగడ లాడించిన వాక్యం వందేమాతరమని జీలుగుమిల్లి బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్ అన్నారు. వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుని సందర్భంగా జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో గల పాముల వారి గూడెం ఐటీడీఏ పాఠశాలలో వందేమాతర కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. వందేమాతర గీతాన్ని మనం దరం మననం చేసుకుంటున్నాము అంటే నాటి ప్రాముఖ్యత గుర్తు చేస్తుందని ఆయన అన్నారు. మనందరం స్వేచ్ఛావాయువులు పిలుస్తున్నాము అంటే నాటి నేటి వందేమాతరం గీతానిదే.ఏ ఒక్కరో ఇద్దరో కలిసినా నాడు వందేమాతరం అంటూ బ్రిటిష్ వారిని ఎదిరించిన ఘనత వందేమాతరంకే దక్కుతుందని ఆయన అన్నారు. నవంబర్ 7, 2025 నాటికి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మనమందరం పూర్తిగయని నేర్చుకొని పాడుకుందామని ఆయన అన్నారు. వందేమాతర గీతం శ్రీ బంకింది చంద్ర చటర్జీ రచించిన" ఆనందం మఠం " అనే నాటకంలో పాడిన గేయంగా నేటికి సుపరిచితం. అదే గేయాన్ని జాతీయ గీతంగా నిర్ణయించబడింది. ఆగేయమే బ్రిటిష్ వారి గుండెల్లో గుబులు పుట్టించింది. ఏది ఏమైనా 150 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఆ గీతని మనమందరం ఆలపించడం మనము పూర్వ జన్మలో చేసుకున్న పుణ్యఫలంగా భావిస్తున్నాం అన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పొట్ట హేమంత్, స్థానిక నాయకులు వాసం రమేషు, నల్లమోతుల హరీష్, వరదయ్య, గుజ్జు లక్ష్మి, కొరసా పద్మ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశ స్వతంత్ర ఉద్యమానికి వందేమాతర ఉద్యమమే

ప్రజాభూమి ప్రతినిధి-జీలుగుమిల్లి



దేశభక్తి, జాతీయతకు నేటికీ ప్రతీ కగా నిలిచిన " వందేమాతరం" గేయం మరియు నినాదం.. స్ఫూర్తిదాయకమని వాల్మీకి విజ్ఞాన కేంద్రం ప్రధానాచార్యులు ఎం వి ఎస్ సుబ్రహ్మణ్యం అన్నారు. నేటికీ వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు సందర్భంగా వాల్మీకి విజ్ఞాన కేంద్రం పాఠశాల నందు " వందేమాతరం 150 వ జయంతి జరుగగా, వందేమాతరం గేయ స్ఫూర్తి ప్రదాత బంకించంద్ర చటర్జీ చిత్రపటానికి.. పువ్వులతో నివాళులర్పించినారు."ఋ షితుల్యుడు బంకించంద్ర చటర్జీ " ఆనంద మఠం " నవల ద్వారా... 1772లో జరిగిన సాదు, సాధు సన్యాసులు జరిపిన మొట్టమొదటి స్వతంత్ర ఉద్యమాన్ని.. స్ఫూర్తిగా తీసుకుని, రచించిన "వందేమాతరం" పూర్తి గేయాన్ని... నేటి విద్యార్థులుకి... నేర్పవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఈ పాట, భావం ఎంతో అద్భుతంగా ఉంటుందని.... ఈ యొక్క గేయాన్ని ఆల పించుట ద్వారా., విద్యార్థులలో భారతీయ సంస్కృతి, నైతిక విలువలు, దేశం పట్ల భక్తి భావన... పెరుగుతాయని.. ఆ దిశలో పాలకులు,, విద్యాసంస్థలు.. ఆలోచన.. చేయాలని ఉపాధ్యాయులు వేదుల జనార్దన్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో... విద్యార్థులందరూ "వందేమాతరం" పూర్తి గేయాన్ని రాగయుక్తంగా ఆలపించారు. ఈ సందర్భంగా "వందేమాతరం" స్ఫూర్తి ప్రదాత బంకించంద్ర చటర్జీ చిత్రాన్ని పాఠశాల విద్యార్థి తెలిపేటి వెంకటేష్ రెడ్డి... బ్లాక్ బోర్డు పై వేసి అలరించాడు. ఈ కార్యక్రమంలో యు. శివ శంకర్, కే గౌరీ , వి కామేశ్వరి, కే వెంకటేశ్వర రావు, వి లక్ష్మి, పేరం మహేష్,.. మరియు విద్యార్థులు చి. తన్మయి, చి. బాల భార్గవిలు పాల్గొన్నారు.

## ప్రపంచ పరిణామాల పరిష్కారానికి సోషలిజమే అంతిమ మార్గం

### -సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సదస్సు, ప్రదర్శన ర్యాలీ

ప్రజాభూమి ప్రతినిధి-బుట్టాయగూడెం



ప్రపంచ పరిణామాల పరిష్కారం కోసం సోషలిజమే అంతిమ మార్గమని సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు ఎ.అశోక్ అన్నారు. స్థానిక ఆదివాసి విజ్ఞాన కేంద్రంలో సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక ఆదివాసీ విజ్ఞాన కేంద్రం నందు పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు తెల్లం రామకృష్ణ అధ్యక్షతన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అశోక్ మాట్లాడుతూ 1917 అక్టోబరు విప్లవం ప్రపంచ చరిత్రలో నవశకానికి ఆరంభం అన్నారు. దోపిడీదారుల రాజ్యాన్ని దోపిడీకి గురవుతున్న ప్రజానీకం కూల్చివేసిన సంఘటనే అక్టోబరు విప్లవం అన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎ రవి మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా కార్మికోద్యమాలకు, కమ్యూనిస్టు పార్టీల ఆవిర్భావానికి పునాదులు అక్టోబరు విప్లవమే అన్నారు. మనదేశంలో కేరళ రాష్ట్రంలో (ఎల్ డి ఎఫ్)వామపక్ష ప్రభుత్వం పేదలు లేని రాష్ట్రం గా దేశంలో నిలిచిందన్నారు. దేశంలో దోపిడీ,ఆర్థిక అసమానతలు లేని సమసమాజం కోసం సోషలిజమే అంతిమ మార్గమని అన్నారు.సోషలిజం స్థాపన కోసం ప్రతిఒక్కరు కృషి చేయాలనీ పిలుపునిచ్చారు. అనంతరం ఆదివాసి విజ్ఞాన కేంద్రం నుండి నెహ్రూ బొమ్మ కూడలి వరకు ప్రదర్శన, ర్యాలీ నిర్వహించారు.ఈ సదస్సులో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మొడియం నాగమణి,పోలవరం మండల కార్యదర్శి కారం భాస్కర్, నాయకులు సిరిబత్తుల సీతారామయ్య, పోలోజు నాగేశ్వరావు, చుంద్రు బుల్లెమ్మ,తెల్లం సంకురుడు, తామ బాలరాజు,బొరగం భూచంద్రరావు, గుండి గంగరాజు, కారం ముత్యాల రావు, యం శ్రీదేవి, తదితరులు పాల్గొన్నారు..

ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

శనివారం , 8 నవంబర్, 2025

## ప్రత్తిపాడు పోలీస్ ఆధ్వర్యంలో జాతీయ గీతం 150వ సంతాల వేడుక

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు




కాకినాడ జజిల్లా ప్రత్తిపాడు సర్కిల్ కార్యాలయంలో ప్రత్తిపాడు సిఐ బి. సూర్య అప్పారావు ఆధ్వర్యంలో వందేమాతరం గేయానికి జాతీయ గేయాలపన శుక్రవారం నిర్వహించారు. వందేమాతరంకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్కిల్ పరిధిలో ఉన్న నాలుగు మండలాల పోలీస్ స్టేషన్ల ఎస్సైలు సిబ్బందితో వేడుకలు నిర్వహించి భరతమాత చిత్రపటానికి పూలమాలలు వేసి వందేమాతరం గేయాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా సీఐ సూర్య అప్పారావు మాట్లాడుతూ ప్రత్తిపాడు సర్కిల్ పోలీస్ పరిధిలో కాకినాడ జిల్లా ఎస్పీ బిందు మాధవ్ ఆదేశాల మేరకు వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా జాతీయగీతం ఆలాపించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం, ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు, అన్నవరం ఎస్సై శ్రీహరి రాజు,రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు నాల్గు పోలీస్ స్టేషన్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## అగ్ని బాధిత కుటుంబానికి జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ వితరణ



ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం

మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన కోట్ల రమణయ్య, ముత్యాల జయలక్ష్మి లకు చెందిన ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్తో ఇటీవల అగ్ని ప్రమాదానికి గురై సర్వం కోల్పోయిన బాధిత కుటుంబాలకు జే కే సి ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యుడు టీడీపీ చింతూరు మండల అధ్యక్షులు మొహమ్మద్ జమాల్ ఖాన్ శుక్రవారం తక్షణసాయంగా ఒక్కో కుటుంబానికి మూడు వేల రూపాయలు చొప్పున 6వేల నగదును, రెండు కుటుంబాలకు బియ్యంను అందజేశారు. అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న జమాల్ ఖాన్ బాధిత కుటుంబాలను పరామర్శించి, అగ్నిప్రమాదం జరగటం దురదృష్టకరమని ఆ ధైర్య పడద్దని బాధితులకు ధైర్యం చెప్పి ఇంటి నిర్మాణానికి కావలసిన సామాగ్రిని త్వరలోనే అందజేస్తారని వారికి అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు బోర్ర నరేష్ కుమార్, జెడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, మాజీ జడ్పీటీసీ ముత్యాల రామారావు, బోర్ర నరసింహారావు, ముత్యాల చంద్రశేఖర్, సిద్ధు, గ్రామ పెద్దలు సరఫరాజ్ అలీ, తదితరులు పాల్గొన్నారు.

## ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉచితంగా సామాన్య ప్రజలకు షుగర్ బీపీ బ్లడ్ గ్రూపుల పరీక్షలు

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏలేశ్వరం ఆద్వర్యంలో కళాశాల ప్రిన్సిపల్ డా. డి సునీత నేతృత్వంలో కళాశాల నందు బెస్ట్ ప్రాక్టీస్ కార్యక్రమాలలో భాగంగా సి హక్(సిహెచ్ఏసి) కమ్యూనిటి హెల్త్ ఏవేరునెస్ కాంప్ కార్యక్రమాన్ని గురువారం ఎన్ఎస్ఎస్ ఆర్ఆర్సి (రెడ్ రిబ్బన్ క్లబ్) ద్వారా ఏలేశ్వరం పట్టణంలో ఉచితంగా సామాన్య ప్రజలకు సుగర్, బిపి , బ్లడ్ గ్రూపింగ్ పరీక్ష, హీమోగ్లోబిన్ పరీక్షలను నిర్వహించి వారి రేపోర్ట్స్ వారికి ఇవ్వడం జరిగినది . సుమారు 100 మంది ఈ పరీక్షలను చేయించుకున్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ మరియు ఆర్.ఆర్.సి కొఆర్డినేటర్ డా మదీనా పర్యవేక్షణలో ఈ పరీక్షలు నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అద్యాపకులు వి . రామా రావు సురేశ్ డా. శివ ప్రసాద్ వీరభద్ర రావు, డా. బంగార్రాజు సతీశ్, మేరీ రోజలీనా పుష్పా రాజేష్ అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ ధర్మ రాజు దివ్య,రామలక్ష్మి కమల, కళావతి ,పెద్ద సంఖ్యలో వలంటీర్లు పాల్గొన్నారు.

## మూలపేటలో కత్తిపోట్లు వేషాలు: కళ్ళు చెదిరేల వేషధారణ

యు.కొత్తపల్లి ప్రజాభూమి



మూలపేటలో సాంప్రదాయ కత్తిపోట్లు వేషాలు నిర్వహించారు. వేషధారాలను తిలకించేందుకు శుక్రవారం వేలాదిగా ప్రజలు ఇచ్చేశారు.కలలకు సాంప్రదాయం కత్తిపోటు వేషాలు పురాతనుండి వస్తున్న ఆచారం మండలంలో ఉన్న కొన్ని చేనేత గ్రామాల్లో ప్రతి సంవత్సరం ఇంటి ఇలవేల్పుగా భావించే గౌరీదేవిని అనగా వరి దుబ్బు తీసుకొని వచ్చి ఒక ఇంట్లో ప్రతిష్ట చేస్తారు. నెల రోజులు తర్వాత ధూప నైవేద్యాలు పసుపు కుంకుమ పెట్టి ఒక సరస్సులో నిమజ్జనం చేస్తారు. ఒక ఇంటి ఆడపడుచుకి ఏవైతే మనం చేసి అత్తవారింటికి పంపిస్తాము అదేవిధంగా చేసి సాగనంపుతారు మూలపేట పట్టు శాలి సంఘం చేనేత కార్మికులు తెలియజేశారు శుక్రవారం మధ్యాహ్నం ఈ వేషాలు వేస్తామని ఈ కార్యక్రమం సిద్ధి సత్యనారాయణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నామని కత్తిపోటు వేషాలు రాజ పంతులు గొల్లబ్బాయ్ .కొత్తల ప్రకాశరావు పర్యవేక్షణలో వేషాలను తీర్చి దిద్దుతారని వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ఈ వేషాలు వేస్తామని ఇవి చూడ్డానికి పిఠాపురం నుండే కాకుండా ఇతర గ్రామాల నుండి కొన్ని వేల మంది ప్రజలు వచ్చి తిలకిస్తారని వారు తెలిపారు. ఎవరి ఇంట్లో గౌరీదేవిని ప్రతిష్ట చేస్తామో అదే విధంగా వరి దుబ్బు తీసిన వ్యవసాయం పంటవారికి సకల సౌభాగ్యాలు కలుగుతాయని ఇది పురాతన కాలం నుండి వస్తున్న ఆచారం మా పెద్దల ఆచరించారు ఇప్పుడు మేము అందరం ఆచరిస్తున్నామని వారు తెలిపారు. ప్రతి ఒక్కరూ వచ్చి ఈ అద్భుతమైన వ్యాసాలను చూసి ఆనందిస్తారని వారు తెలిపారు.

## స్వతంత్ర ఉద్యమానికి స్ఫూర్తినిచ్చిన గీతం వందేమాతరం

### ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

జగ్గంపేట.ప్రజాభూమి ప్రతినిధి.



150 సంవత్సరాల వందేమాతర గీతం వేడుకలలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్.

భారత మాతను స్తుతిస్తూ ఆలపించే వందేమాతర గీతాన్ని రచించి 150 వసంతాలు పూర్తయిన సందర్భంగా శుక్రవారం జగ్గంపేట కాపు సామాజిక భవనంలో వందేమాతరం 150 సంవత్సరాలు వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై వందేమాతరం గీతం రచయిత బంకిం చంద్ర ఛటర్జీ చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం జగ్గంపేట శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల విద్యార్థులు వందేమాతర గీతాలపనతో సభను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ 150 సంవత్సరాల క్రితం స్వతంత్ర ఉద్యమ స్ఫూర్తికి వందేమాతర గీతం నిలిచిందని 150 సంవత్సరాలుగా భారతమాతకు వందేమాతరం ఒక నీరాజనం గా నిలుస్తూ వస్తుందని భారత జాతి ఉన్నంతవరకు వందేమాతరం గీతం ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం ఎస్వీఎస్ అప్పలరాజు, జీను మణిబాబు, కొత్త కొండబాబు, దేవరపల్లి మూర్తి, భూపాలపట్నం ప్రసాద్, పాలచర్ల నాగేంద్ర చౌదరి, పైడిపాల సూరిబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, సర్వసిద్ధి లక్ష్మణరావు, పాంద్రంగి రాంబాబు, కోట సత్యవతి, నకిరేడ్డి సూర్యవతి, శ్రీ ప్రజ్ఞ విద్యా సంస్థల డైరెక్టర్ తుమ్మల శ్వేత ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవల్లో రోగులు పట్ల విశ్వసనీయత పెంపొందించాలి

### ఏరియా ఆసుపత్రిలో ఆర్డీవో అఖిల అకస్మిక తనికి

రామచంద్రపురం, ప్రజా భూమి ప్రతినిధి.



ప్రాంతీయ ఆసుపత్రి ద్వారా మెరుగైన వైద్య సేవలను అందిస్తూ రోగుల్లో సేవల పట్ల విశ్వసనీయ తను పెంపొందించాలని ఆర్డీవో దేవరకొండ అఖిల వైద్య సిబ్బందికి సూచించారు. ఈమేరకు శుక్రవారం స్థానిక ఏరియా ఆసుపత్రిలో పలు విభాగాల్లో ఆమె ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఆకస్మిక తనిఖీ ప్రక్రియలో




ఆసుపత్రి సేవల, సిబ్బంది హాజరు, మందుల నిల్వ, రోగుల సమస్యలు ఆసుపత్రి శుభ్రత వంటి అంశాలను పరిశీలించి లోపాలను గుర్తించి సరిదిద్దేందుకు పలు ఆదేశాలను ఆమె జారీ చేశారు ఆకస్మికంగా ఆసుపత్రులకు వెళ్లి, వైద్య సిబ్బంది, సిబ్బంది హాజరు పత్రాలు, మందుల సప్లై, ప్రయోగశాల, క్యాజువలిటీ, ఎమర్జెన్సీ సేవలను పరిశీ లించి రోగులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు వైద్య సేవల ప్రమాణాలు మెరుగుపరచాలని, సిబ్బంది పనితీరు మెరుగు పడాల్సి ఉందన్నారు. అత్యవసర వైద్య సేవల పట్ల అప్రమత్తంగా ఉంటూ ప్రాణ నష్టాలకు తావు లేకుండా వ్యవహరించాలన్నారు. ఓ పి నమోదు చేయడానికి ఎంత సమయం పడుతు న్నది అనే విషయంపై ఆసుపత్రి సూపరింటెం డెంట్ జి.ప్రవీణ్ ను అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రి సిబ్బంది ఎంతమంది ఉన్నారు .ఎన్ని ఖాళీలు ఉన్నాయనీ ఆర్డీవో అడిగి తెలు సుకున్నారు . ముఖ్యంగా ఆసుపత్రి నందు ఎముకలు చర్మవ్యాధుల వైద్యుల కొరత వలన చాలా కేసులు కాకినాడకు పంపించడం జరుగుతుందని కావున త్వరలో ఆయా పోస్టులను భర్తీ చేయాలని డిసిహెచ్ఎస్ ని ఆదేశించారు .ఆసుపత్రి వైద్యులు రోగులు పట్ల దురుసుగా ప్రవర్తించ కుండా మానవతా దృక్పథంతో పవిత్రమైన వైద్య వృత్తి ద్వారా మెరుగైన వైద్య సేవలు వైద్య వ్యవస్థకు వన్నె తేవాలని ఆమె సూచించారు. ఆసుపత్రికి వచ్చే వారందరూ పేద ప్రజలేనని వారి పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు .ఏరియా హాస్పిటల్ దయాలసిస్ సెంటర్ పెట్టడానికి ఏరియా హాస్పిటల్ వెనుక వైపు ఉన్న ఖాళీ స్థలాన్ని సందర్శించారు . అనంతరం ఏరియా హాస్పిటల్ కు సంబంధించిన రక్త నిధి మరియు హెచ్ఐవి బ్లాక్ ను తనిఖీ చేసి రోగులు వివరాలు నమోదు జరుగుతున్న విధానాన్ని, రక్త పరీక్షలు చేస్తున్న విధానాన్ని ల్యాబ్ టెక్నీషియన్లు , ఇన్చార్జిలను అడిగి తెలుసు కొని సమంత రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో డిసిహెచ్ఎస్ కార్తీక్, సూపరింటెండెంట్ ప్రవీణ్ ,హాస్పిటల్ అభివృద్ధి చైర్మన్ గొల్లపల్లి కృష్ణ, హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## భారతీయుల్లో స్వాతంత్ర కాంక్షను రగిలించిన గేయం వందేమాతరం

### - జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నం లో ఆర్ఆర్ బి హెచ్ ఆర్ మున్సిపల్ హై స్కూల్లో శుక్రవారం భారతీయుల్లో వందేమాతరం గేయం స్వాతంత్ర కాంక్షలు రగిలించిందని, ఈ గేయం స్ఫూర్తితో ఎందరో మహనీయులు స్వతంత్ర పోరాటంలో పాల్గొన్నారని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పేర్కొన్నారు. వందేమాతరం




గేయం నేటితో 150 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం పిఠాపురం ఆర్ఆర్బీహెచ్ఆర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్వతంత్ర సమరయోధుల చిత్రపటాలకు పుష్పాంజలి కట్టించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ వందేమాతరం గేయాన్ని ఆలపించారు. అనంతరం అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాల్లో భాగంగా బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం కింద జిల్లా స్త్రీ, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలలకు ఒక్కరోజు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమానికి సంబంధించిన బస్సును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. ప్రజాప్రతినిధులతో కలిసి జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ 1875 సంవత్సరం నవంబర్ 7న బెంగాలీకి చెందిన ప్రముఖ కవి బంకించంద్ర ఛటర్జీ ఆనందమఠ్ అనే నవల నుంచి ఈ వందేమాతరం గేయాన్ని రచించడం జరిగిందన్నారు. అనతి కాలంలోనే ఈ గేయం భారతీయుల్లో స్వాతంత్రకాంక్షను రగిలించిందన్నారు. ఈ గేయం స్ఫూర్తితో ఎంతోమంది స్వతంత్ర పోరాటంలో చురుకుగా పాల్గొన్నారన్నారు. నేటి యువత కూడా వందేమాతరం గయాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అదేవిధంగా అంతర్జాతీయ బాలల హక్కుల వారోత్సవాలు-2025 భాగంగా బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమం కింద జిల్లా స్త్రీ, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాలలకు ఒక్కరోజు క్షేత్రస్థాయి అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం కింద విద్యార్థులను ప్రభుత్వ కార్యాలయాలకు తీసుకువెళ్లి పరిపాలన, కెరియర్ గైడెన్స్ కు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి, పిఠాపురం మాజీ ఎమ్మెల్యేలు ఎస్వీఎస్ఎన్ వర్మ, పెండెం దొరబాబు, కాకినాడ ఆర్డీవో ఎస్ మల్లి బాబు, పాడా ఏపీడీ వసంత మాధవి, స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ మున్సిపల్ కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు అన్నవరపు నగేష్ స్కూల్ చైర్మన్ భవాని వైస్ చైర్మన్ కుమారి స్కూల్ ఉపాధ్యాయులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పక్కన చెత్త లేకుండా చూడాలి



ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

సంపూర్ణ పారిశుధ్య గ్రామాలుగా తీర్చి దిద్దే లక్ష్యంతో రోడ్ల పక్కన ఎక్కడా చెత్త లేకుండా చర్యలు తీసుకోవాలని డిప్యూటీ ఎంపిడివో శాస్త్రి పేర్కొన్నారు. శుక్రవారం రెడ్డిపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామాలను క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ కరాటం రత్నప్రసన్న ప్రవీణ్, కార్యదర్శి కె గణపతి, వీఆర్వో గంధం దొరబాబు, ఎల్ జ్యోతి తదితరులు పాల్గొన్నారు

## నేషనల్ హైవే నిర్మాణ కార్మికులకు బకాయి జీతాలు వెంటనే ఇవ్వాలి

### ఆందోళన బాట పట్టిన నేషనల్ హైవే కార్మికులు




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ అచ్చంపేట జంక్షన్ నుంచి పోర్టు వరకు నిర్మాణ పనుల్లో పనిచేస్తున్న కార్మికులకు ఆరు నెలల నుంచి జీతాలు బకాయి పెట్టారు. తక్షణమే బకాయి జీతాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ సిఐటియు ఆధ్వర్యంలో కలెక్టరేట్ వద్ద ఆందోళన చేశారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు నగర కన్వీనర్ మలకా వెంకటరమణ కోకన్వీనర్ మేడిశెట్టి వెంకటరమణ మాట్లాడుతూ నేషనల్ హైవే నిర్మాణం పనులు కాంట్రాక్టుకు తీసుకున్న సంతోష్ అనే కాంట్రాక్టర్ ఈ కార్మికుల చేత పనులు చేయించుకుని ఆరు నెలల నుంచి జీతాలు ఇవ్వకపోతే వీరి కుటుంబాలను ఎలా పోషించుకుంటారని ప్రశ్నించారు. బకాయి జీతాలు వెంటనే చెల్లించకపోతే సిఐటియు ఆధ్వర్యంలో ఆందోళన ఉధృతం చేయడానికి సిద్ధపడుతున్నామని హెచ్చరించారు. కార్మికుల యొక్క జీతాలు ఇప్పించడంలో జిల్లా అధికార యంత్రాంగం తగు చర్యలు తీసుకుని కాంట్రాక్టర్ వారితో కార్మికులు జీతాలు ఇప్పించేందుకు కృషి చేయాలని అన్నారు. గతంలో కూడా ఈ కాంట్రాక్టర్ కొంతమంది కార్మికులకు జీతాలు ఇవ్వకపోతే ఆందోళన చేపట్టగా జిల్లా అధికారులు యొక్క ఒత్తిడితో వారికి జీతాలు చెల్లించారని అదేవిధంగా ఇప్పుడు కూడా ఈ కార్మికుల యొక్క బకాయి జీతాల కోసం అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, గోవిందు, వెంకటేష్, రాజశేఖర్, తరుణ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత జాతిని జాగృతం చేసింది వందేమాతరం గీతమే

### కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి కొండబాబు




ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

భారత స్వాతంత్ర్య పోరాటం లో దేశ ప్రజల్లో జాతి చైతన్యాన్ని, దేశభక్తిని నింపిన గీతం వందేమాతరం అని కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు) అన్నారు.కాకినాడ సాలిపేట గర్ల్స్ హై స్కూల్ లో వందేమాతరం 150వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సుమారు 2 వేల మంది విద్యార్థినిలు సమూహగానం ద్వారా వందేమాతరం ఆలపించగా, ఆ దృశ్యం దేశభక్తి జ్వాలలను రగిలించింది. కాకినాడ సిటీ ఎమ్మెల్యే వనమాడి వెంకటేశ్వరరావు (కొండబాబు)మాట్లాడుతూ వందేమాతరం ఉద్యమ స్ఫూర్తితో ఏడాది పాటు వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలు 2025 నవంబర్ 7 నుంచి 2026 నవంబర్ 7 వరకు కొనసాగుతాయని పేర్కొన్నారు. బంకిమ్ చంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం దేశవ్యాప్తంగా కశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు స్వాతంత్ర్య యోధులకు ప్రేరణగా నిలిచింది. ఈ గీతం దేశమంతటా రణనినాదంలా మారి, స్వతంత్ర సమరయోధులకు మనోబలం ఇచ్చింది అని తెలిపారు.జిల్లా విద్యాశాఖాధికారి పిల్లి రమేష్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలకులకు వందేమాతరం అనే మాటే భయపెట్టేది. ఆ గీతం భారతీయుల నోట మంత్రంలా మారింది. దానిని పలికిన వారిని జైళ్లలో వేయడం జరిగింది అని గుర్తు కు చేశారు.వందేమాతరం గేయంలో ఉన్న శక్తి, ఆత్మవిశ్వాసం, పోరాట స్ఫూర్తి నేటి తరాలకు కూడా ప్రేరణగా నిలుస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బచ్చు శేఖర్, కాకినాడ సిటీ అధ్యక్షుడు మల్లిపూడి వీరు, ఉపవిద్యాశాఖాధికారి కె.వి.వి. సత్యనారాయణ, మండల విద్యాశాఖాధికారి-1 తాడి గణపతి సుబ్బారావు ప్రధానోపాధ్యాయురాలు విశాలాక్షి, కౌశల్ జిల్లా సమన్వయకర్త కేసరి శ్రీనివాసరావు, ఆలయ కమిటీ చైర్మన్ చిట్టిబాబు, గంగరాజు, బరయ్య పాల్గొన్నారు.

## మత్స్యకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలి

యు.కొత్తపల్లి ప్రజా భూమి



తీర ప్రాంతంలో ఏర్పాటు చేస్తున్న పరిశ్రమలలో స్థానిక మత్స్యకారులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ఆల్ ఇండియా ఫోర్ట్ ట్రస్ట్ వర్కర్స్ ఫెడరేషన్ ఆంధ్ర ప్రదేశ్ చైర్మన్ షేక్ ఖలీఫాతుల్లా భాష అన్నారు. మొంథా తుఫాన్ సహాయ చర్యలు లో భాగంగా శుక్రవారం ఉప్పాడ, సుబ్బంపేట, కొత్తపట్నం, తదితర తీర ప్రాంతాల మత్స్యకార గ్రామాలను పర్యటించి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమల కాలుష్యం వల్ల మత్స్య సంపద అంతరించిపోతుందని స్థానికంగా ఏర్పాటు చేసిన పరిశ్రమల్లో స్థానిక మత్స్యకారులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వకపోవడం, తదితర ప్రతి అంశమును కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లి త్వరితగతిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముస్లిం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు షేక్ రఫీ, ఆంధ్రప్రదేశ్ ఆర్టిఐ జేఏసీ అధ్యక్షులు పప్పు దుర్గా రమేష్, ముస్లిం థింకర్స్ ఫోరం కన్వీనర్ హాసన్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు

# మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరిస్తే సహించేది లేదు

## -కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతాం ● తూముకుంట రచ్చబండలో వైకాపా పరిశీలకులు ఆనంద రంగారెడ్డి

ప్రజాభూమి, హిందూపురం టౌన్

రాష్ట్రంలో పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని, బడుగు బలహీన నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు వైద్య విద్యను చదువుకోవాలని సంకల్పించి వైకాపా అధికారంలో ఉన్న సమయంలో జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలను తీసుకురావడం జరిగిందని వైకాపా పరిశీలకులు ఆనంద రంగారెడ్డి, హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త దీపికా వేణు రెడ్డిలు పేర్కొన్నారు. అనంతరం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వైద్య కళాశాలలో ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమైందని. ఇది జరిగితే కూటమిని కూకటి వేళ్ళతో సహా తెగలించడానికి రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. శుక్రవారం హిందూపురం రూరల్ మండలం తూముకుంట పంచాయతీలో రచ్చబండ, కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి వీరితోపాటు రాష్ట్ర మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి మధుమతి రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీలో ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలకు పునాది రాళ్లు వేసి పనులను ప్రారంభించడం జరిగిందని, ఇందులో ఇప్పటికే ఐదు మెడికల్ కళాశాలలు ప్రారంభమైనట్లు తెలిపారు తెలిపారు. అయితే పేదలకు ప్రభుత్వ వైద్యాన్ని అందని ద్రాక్షగా మార్చడమే ధ్యేయంగా పెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్ని కళాశాలలను ప్రైవేటీకరణ చేయడానికి సిద్ధమయ్యారన్నారు. దీనిని నిరసిస్తూ రాష్ట్రవ్యాప్తంగా వైకాపా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తోందన్నారు. ఇందులో భాగంగానే కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని చేపట్టి, సంతకాలతో కూడిన ప్రతులను రాష్ట్ర



గవర్నర్ ను కలిసి అందజేసి ప్రైవేటీకరణ ఆపాలని కోరడం జరుగుతుందన్నారు. 2029 ఎన్నికల్లో తప్పకుండా వైకాపా అధికారంలోకి రావడంతో పాటు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్నారు. అనంతరం వార్డు కమిటీలను ఎంపిక చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రాము, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి అమానుల్లా, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు రామాంజనేయులు, ఎస్సీ సెల్ అధ్యక్షులు మోహన్, నాయకులు దేవరాజు, చంద్ర, బాలు, రామంజి, హయాత్ బాషా, చంద్ర, తిమ్మారెడ్డి, పెద్ద తిమ్మయ్య, శివరాజు, ఉదయ్, నరేంద్ర, లోకేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ




ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలోని సప్తగిరి డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ఆధ్వర్యంలో శుక్రవారం కొల్లకుంటలో ప్రత్యేక శిబిరంలో భాగంగా సీజనల్ వ్యాధులపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని సప్తగిరి డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనాథ్ రెడ్డి, ఏవో బి. గంగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా పర్యావరణం, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పిస్తూ ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ప్లకార్డులను చేతపట్టి దోమతెరలను వాడండి, దోమ కాటు నివారించండి, చెత్తను చెత్త బండికే ఇవ్వండి, ఆరోగ్యమే మహాభాగ్యం, ఇంటింటా చెట్టు ఊరువనం, ప్లాస్టిక్ వాడకం నివారించండి, పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించండి అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ -1 ప్రోగ్రాం ఆఫీసర్ ఎస్.పార్థసారథి, ఎన్ఎస్ఎస్ పిఒ కేశవరెడ్డి ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వందేమాతర గీతం ఆలాపన



ప్రజాభూమి, ధర్మవరం

భారత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి వందేమాతరం గీతం ఆలాపన కార్యక్రమాన్ని కూటమి నాయకులు గణంగా నిర్వహించారు. వందేమాతరం గీతం ఉద్భవించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ప్రతి ఒక్క పాఠశాలలోనూ ప్రతి ఒక్క సంస్థలోనూ వందేమాతరం గీతం ఆలాపన జరిగే విధంగా తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా ధర్మవరం పట్టణంలోని కూటమి నాయకులు భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షుడు జింకా చంద్రశేఖర్ , జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి, టిడిపి నాయకుల ఆధ్వర్యంలో కొత్తపేట రైల్వే స్కూల్ బాలుర పాఠశాల నందు వందేమాతర గేయాన్ని ఆలపించి,వందేమాతరం యొక్క గొప్పతనాన్ని స్కూల్ పిల్లలకు తెలియజేశారు. ప్రతి ఇంటా స్వదేశీ -ఇంటింటా స్వదేశీ నినాదంతో విద్యార్థుల చేత భారతమాత సేవకై గౌరవార్థం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులతో పాటు బిజెపి పట్టణ అధ్యక్షులు జింక చంద్రశేఖర్ మరియు జనసేన పార్టీ నాయకులు రాజారెడ్డి, టిడిపి నాయకులు వాసుదేవ్,గిర్రాజు నగేష్, కొత్తపేట రైల్వే స్కూల్ చైర్మన్ గరుగు మల్లికార్జున, దాము, రామకృష్ణ, నాగభూషణ ,ప్రవీణ్ ,మిరియాల అంజి, బీజేపీ మహిళ నాయకురాళ్ళు శారదమ్మ, విజయలక్ష్మి, బీజేపీ నాయకులు, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్ఫూర్తి నింపిన గీతం “వందేమాతరం”




ప్రజాభూమి, హిందూపురం టౌన్

భారతీయుల్లో వందేమాతరం గీతం స్ఫూర్తిని నింపిందని బిట్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రమేష్ పేర్కొన్నారు. వందేమాతరం గీతానికి 150 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శుక్రవారం కళాశాలలో విద్యార్థులు, అధ్యాపకులు సామూహికంగా వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, బంకించంద్ర ఛటర్జీ రచించిన వందే మాతరం గీతం కోట్ల మంది భారతీయులలో స్ఫూర్తి నింపిందని తెలిపారు. ఈ గీతం భారత స్వాతంత్ర్య పోరాటానికి నూతన ప్రేరణగా నిలిచి, దేశభక్తి, ఐక్యతకు ప్రతీకగా మారిందన్నారు. విద్యార్థులు దేశభక్తి, ఐక్యత, సాంస్కృతిక విలువలను పాటించడానికి ఇటువంటి కార్యక్రమాలు ప్రేరణగా నిలుస్తాయని కళాశాల చైర్మన్ డా. పి చంద్ర మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

## -ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల అవగాహన ర్యాలీ, శ్రమదానం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎస్.డి.జి.ఎస్ కళాశాల అభివృద్ధి కమిటీ కార్యదర్శి బైసాని రాంప్రసాద్ సూచించారు. కళాశాల యన్.యస్.యస్ ప్రత్యేక శిబిరంలో భాగంగా శుక్రవారం పూలకుంట గ్రామ పరిధిలో ఉన్న శివాలయం, రహదారులలో వాలంటీర్లు శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలును తొలగించారు. అనంతరం రాంప్రసాద్, కళాశాలల ప్రిన్సిపాళ్లు జె.ఎస్.వి.ఎస్. ప్రసాద్, డాక్టర్ ఎ నాగేంద్ర కుమార్, 8వ వార్డు కౌన్సిలర్ గిరీష్ కుమార్ పాల్గొని మాట్లాడారు. ప్రతి విద్యార్థి



తమ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు కృషి చేయాలన్నారు. మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించడం ద్వారా ఇతరుల ఆరోగ్యాన్ని కాపాడడమే కాకుండా మన ఆరోగ్యాన్ని కూడా కాపాడుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్, పి ఓ. బి. రాజన్న, ఎన్.సి.సి. లెఫ్ట్ నెంట్ ఫణీంద్ర, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంపై చెలగాటమాడుతున్న మాంసం వ్యాపారులు.!!

## ● రోగాలు సోకిన కోళ్లు, గొర్రె మాంసం విక్రయాలు ● కన్నెత్తి చూడని ఆహార భద్రత అధికారులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్









వారాంతం వస్తే.. మాంసాహారం విక్రయించే దుకాణాలన్నీ కిటకిటలాడుతుంటాయి. అన్ని పట్టణాల్లోనూ లక్షల రూపాయల వ్యాపారం సాగుతుంది. ఇష్టమైన మాంసం తెచ్చుకుంటున్నాం. తింటున్నాం. కానీ... అదెంత నాణ్యమైందో చూస్తున్నామా..? అది నిజంగా స్వచ్ఛమైందో లేదో సరి చూసుకుంటున్నారా ? అయితే.. ప్రమాదంలో పడినట్టే. ఇవాళ ఎక్కడ, ఏ పట్టణం, నగరంలో చూసినా... కల్తీ మాంస విక్రయం యథేచ్ఛగా కొనసాగుతోంది. అపరిశుభ్ర వాతావరణంలో పెరుగుతున్న కోళ్లు, మేకల్ని వధించి వాటినే విక్రయిస్తున్నారు. అవి కొని తెచ్చుకుని తిని రోగాల బారిన పడుతున్నారు ప్రజలు. రెస్టారెంట్లు, హోటళ్ల లోనూ ఇదే తంతు. యాజమాన్యాలపై పర్యవేక్షణ లేకపోవటం వల్ల నాసిరకం మాంసాన్నే వినియోగదారులకు విక్రయిస్తున్నారు. అప్పుడప్పుడూ అధికారులు వచ్చి తనిఖీ పేరుతో హడావుడి చేసినా తరవాత షరామామూలే. ఈ నిర్లక్ష్యమే ప్రజారోగ్యాన్ని ప్రమాదంలోకి నెడుతోంది. మాంసంతో రకరకాల వంటకాలు చేసి అరగించేస్తున్నారు. చికెన్ వ్యాపారులు రోగాలు సోకిన కోళ్లను తీసుకొచ్చి వ్యాపారం చేస్తే మటన్ వ్యాపారులు ఏకంగ పొట్టేలు పేరుతో గొర్రెల మాంసాన్ని విక్రయిస్తున్నారు. దీనిపై పర్యవేక్షణ చేయాల్సిన అహార భద్రత అధికారులు, పశు వైద్యాధికారులు మచ్చుకైన తనఖీలు చేయడం లేదు. దీంతో మాంసం వ్యాపారులు రోజు రోజుకు రెచ్చి పోతున్నారు. ప్రజలకు ఏ మాత్రం నాణ్యమైన, స్వచ్ఛమైన మాంసం లభించటం లేదు. నిలదీయాల్సిన యంత్రాంగం నీళ్లు నములుతోంది. ప్రజలూ ప్రశ్నించే ఓపిక లేక వదిలేస్తున్నారు. అందుకే. కల్తీ మాంస విక్రయాలు జోరుగా కొనసాగుతున్నాయి.

**రోగాలు తెచ్చి పెడుతున్న మాంసాహారం**

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా మాంసం విక్రయాలపై పర్యవేక్షణ లోపిస్తోంది. ఎక్కడ చూసినా వ్యాపార ధోరణితో ప్రజారోగ్యం గాలికొదిలేస్తున్నారు. కల్తీలు, నాణ్యత లేని మాంసం, కుళ్లిన సరకు వినియోగదారులకు అంటగడుతున్నారు. అనారోగ్యాలపాలు చేస్తున్నారు. కోవిడ్-19 నేపథ్యంలో పౌష్టికాహారం పట్ల శ్రద్ధ పెరిగింది. మాంసంతో పాటు చికెన్, కోడిగుడ్లకు డిమాండ్ పెరిగిపోయింది. దీంతో జిల్లా కేంద్రాలతో పాటు పట్టణాల్లో, గ్రామీణ ప్రాంతాలలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయాలు కొనసాగుతున్నాయి. పశు సంవర్ధక శాఖ, నగరపాలక సంస్థలు, పురపాకల సంఘాల కనుసన్నల్లో కొనసాగాల్సిన మాంసం విక్ర యాలను పట్టించుకునే దిక్కే కరవైంది.

**యథేచ్ఛగా కొనసాగుతున్న నకిలీ దందా**

మున్సిపాలిటీల్లో ప్రత్యేకంగా మాంసం మార్కెట్లు ఉండాలన్న నిబంధన అమలుకు నోచు కోవడం లేదు. వ్యాపారులు ఇష్టారాజ్యంగా గొర్రెలు, మేకలు, పశువులను వధిస్తున్నారు. పట్టణాల్లో మాంసం విక్రయాలకు ఓ పద్ధతి లేకపోవడం వల్ల ఎవరికి వారుగా దుకాణాలు తెరిచి మాంసం విక్రయిస్తున్నారు. వీధుల్లో నిబంధనలకు విరుద్ధంగా అమ్మకాలు సాగిస్తున్నారు. పలువురు వ్యాపారులు అత్యాశకు పోయి నాసిరకం, కల్తీ మాంసం విక్రయిస్తున్నారు. అనారోగ్యానికి గురైన గొర్రెలు, మేకలు, చనిపోయిన జీవాలను నిబంధనలకు విరుద్ధంగా అమ్ముతున్నారు. కల్తీ చేస్తున్నారు. అపరిశుభ్ర వాతావరణంలో జంతువధ చేయడమేగాక, వేర్వేరు ప్రాంతాల నుంచి మృత, అనారోగ్యకర జంతువులను తీసుకొచ్చి, మార్కెట్లలో అడ్డగోలుగా విక్రయిస్తుండం ఆందోళనకు తావిస్తోంది. దాడులు చేయాల్సిన పశువైద్య విభాగం అధికారులు దాడులు చేయడం లేదు. దీంతో నకిలీ దందా కొనసాగుతున్నది.

**కుళ్లిన మాంసం అంటగడుతున్న వ్యాపారులు**

చికెన్, మటన్ వ్యాపారులు ఎప్పటికప్పుడు తాజా మాంసాన్ని విక్రయించాల్సి ఉంది. అయితే మాంస విక్రయాలపై అధికారుల పర్వేక్షణ లేక పోవడంతో వ్యాపారులు చనిపోయిన మేకలు, గొర్రెలను సైతం ఇళ్ల వద్దనే ప్రాసెస్ చేసి విక్రయిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అమ్ముడు పోగా మిగిలిన మాంసం నిల్వ చేసి విక్రయిస్తున్నారు. నిల్వచేసిన మాంసంలో బ్యాక్టీరియా వృద్ధి చెంది, మాంసం కండరాలు కుళ్లిపోయి అహారం కలుషితమవుతోంది. ఇలాంటి మాంసాన్ని వ్యాపారులు విక్రయిస్తున్నారు.

**కనిపించని పశువైద్య విభాగం అధికారులు**

పశువైద్యుడి సమక్షంలో అరోగ్యకర మేకలు, గొర్రెలు, అవులను వధించాల్సి ఉండగా అలా జరగడం లేదు. కోసిన ప్రతి భాగం వైద్యుడు పరిశీలించి తినకూడని భాగాలు తొలగించాలి. ఈ ప్రక్రియ ఎక్కడా అమలుకు నోచుకోవటం లేదు. ప్రతి వినియోగదారుడు దుకాణం వెళ్లి మాంసం కొనుగోలు చేసిన తర్వాత తప్పని సరిగా యజమాని నుంచి బిల్లు తీసుకోవాలి. సూపర్ మార్కెట్లలో మాంసం లేదా చేపలు కొనుగోలు చేస్తే సంస్థ బిల్లు ఇస్తుంది. అదే తరహాలో దుకాణదారులు బిల్లు ఇవ్వకపోతే పశుసంవర్ధక శాఖకు ఫిర్యాదు చేయాల్సి ఉంది. అయితే జిల్లాల్లో ఎక్కడా పశు వైద్యాధికారులు కనిపించడం లేదు.

**ప్రాణాలతో చెలగాటమాడే వారిపై కొరవడిన నిఘా**


వెటర్నరీ విభాగం అధికారులు ఆమోద ముద్ర వేసిన జంతు కళేబరాల నుంచే మాంసాన్ని కొనుగోలు చేయాల్సి ఉంది. అయితే వినియోగదారులు పట్టించుకోవటం లేదు. ప్రభుత్వం కబేళాలు ఏర్పాటు చేయాలి. అధికారిక కబేళాల్లో వధించిన మేక, గొర్రె పొట్టేలు, గొడ్డు మాంసాన్ని మాత్రవే ఉపయోగించాలి. అయితే...అంత తీరిక, ఓపిక ప్రజలకు ఉండటం లేదు. రుచి కోసం ఆరోగ్యాన్ని ఫణంగా పెడుతున్నారు. నిజానికి... ప్రతీ మాంస విక్రయ దుకాణంలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలి. బిల్లింగ్ మిషన్ కూడా ఏర్పాటుకు ప్రభుత్వమే సరఫరా చేయాలి. ఆన్ లైన్ బిల్లింగ్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవడం వల్ల ఎన్ని గొర్రెలు , మేకల్ని వధించారు, ఎన్ని కిలోల మాంసం విక్రయించారు అన్న లెక్కలు తేలుతాయి. అయితే ప్రభుత్వం మాంస విక్రయాలపై కనీసం నిఘా సైతం పెట్ట డం లేదు.

**ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధిన బారిన పడే ముప్పు**

100 డిగ్రీల సెంటీగ్రేడ్ వరకు మాంసం ఉడికించి వండుతాం కాబట్టి... ఏమైనా బ్యాక్టీరియా ఉంటే చనిపోతుంది. వ్యాధుల సంక్రమణకు అవకాశాలు తక్కువగా ఉంటాయి. అయితే... ఉరుకుల పరుగుల జీవితంలో అధికశాతం వినియోగదారులు నిల్వ చేసుకుని వండుకుని తినడం అలవాటు అయింది. దుకాణాల్లోనూ మిగిలిన మాంసం నిల్వ చేసి మరునాడు విక్రయిస్తున్నారు. హోటల్లో ఇవాళ వండిన మాంసం మిగిలిపోతే... రాత్రి దాచిపెట్టి మరునాడు మళ్లీ వేడి చేసి వడ్డించడం కూడా పరిపాటైపోయింది. రిఫ్రిజిరేటర్ లో నిల్వ చేసినప్పుడు బయటకు తీసి మళ్లీ సాధారణ స్థితిలోకి రాక ముందే... అలాగే కూరలు చేస్తున్నారు. రుచి కోసం ఫ్రై. డీప్ ఫ్రై చేస్తున్నారు. ఇలా చేయటం వల్ల ఆ మాంసం.. కార్సోజెనిక్ కారకంగా మారుతుంది. ప్రాణాంతక క్యాన్సర్ వ్యాధిన బారిన పడే ముప్పు ఎక్కువగా ఉంటుందని నిపుణులు చెబుతున్నారు.

# చేనేత కార్మికుల సమస్యలపై మంత్రి నారా లోకేష్ కి వినతిపత్రం అందజేసిన సిపిఐ నాయకులు

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరంలో చేనేత కార్మికులకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్, నేతన్న భరోసా రూ.25 వేలు పథకాల హామీ ఇచ్చిన అమలు పరిచాలని సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ముసుగు మధు పేర్కొన్నారు. శుక్రవారం ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ ధర్మవరంలో పర్యటించారు. పర్యటనలో భాగంగా సిపిఐ నాయకులు చేనేతల సమస్యలపై మంత్రి లోకేష్ కి వినతిపత్రం



అందజేశారు. మంత్రి లోకేష్ అనుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా మునుగు మధు మాట్లాడుతూ.. ఆగష్టు 07 జాతీయ చేనేత దినోత్సవం రోజున ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు చేనేత కార్మికులకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్, నేతన్న భరోసా క్రింద రూ.25,000 వేల పథకం అమలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది. హామీ ఇచ్చి 4 నెలలు పూర్తి అయినా కూడా ఇంతవరకు ఆ పథకాలకు సంబంధించిన విధి విధానాలను కూడా ప్రభుత్వం విడుదల చేయలేదు అన్నారు. ఇప్పటికే చేనేతలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కూటమి ప్రభుత్వం చేనేతలకు ఇచ్చిన హామీలను నెరవేరిస్తే కొంత ఉపశనం కలుగుతుంది. కావున 200 యూనిట్లు ఉచిత విద్యుత్, నేతన్న భరోసా రూ 25,000 వేలు పథఖాన్ని వెంటనే అమలు చేసి ఆదుకోవాలని కోరుతున్నాము. అలాగే వర్షాకాలంలో చేనేత కార్మికులకు ఉపాధి లేకుండా పోతుంది అందువల్ల వర్షకాల భృతి క్రింద చేనేత కార్మికులకు నెలకు రూ.5 వేలు చొప్పున నాలుగు నెలలు ఇవ్వాలని ఆత్మహత్య చేసుకున్న చేనేత కార్మికులకు ఎక్స్గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాము మీరు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకు వెళ్లాలని కోరుతున్నాము. చేనేత కార్మికులకు ఉపయోగ పడె మరి కొన్ని డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెల్లి చేనేత పరిశ్రమను ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కాపాడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజవర్గ కార్యదర్శి మధు, ఏపీ చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, జిల్లా గౌరవాధ్యక్షులు గుర్రం వెంకటస్వామి, పట్టణ కార్యదర్శి రవి కుమార్, సహాయ కార్యదర్శిలు రమణ, శ్రీనివాసులు, ఆదినారాయణ చెన్నంపల్లి శ్రీనివాసులు శివ పాలగిరి శ్రీధర్ శంకరపు రాజా పామాల శ్రీనివాసులు పూజారి రమేష్ చేనేత కార్మికులు పాల్గొన్నారు

# ఉమ్మడి అనంత జిల్లాలో మంత్రి లోకేష్ కు అడుగడుగునా జన నీరాజనం

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



అనంతపురం జిల్లాలోని కళ్యాణదుర్గం పట్టణంలో ఈనెల 8న రాష్ట్ర స్థాయి శ్రీ శ్రీ భక్త కనకదాసు జయంతి మహోత్సవం కార్యక్రమంలో పాల్గొనేందుకు శుక్రవారం విచ్చేసిన రాష్ట్ర ఐటీ, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ కు ఉమ్మడి అనంతపురం జిల్లాలో పుట్టపర్తి ఎయిర్పోర్ట్ లో మొదలు కళ్యాణదుర్గం వెళ్లే వరకు అడుగడుగునా జననీరాజనం లభించింది. నారా లోకేష్ పర్యటన నేపథ్యంలో శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి విమానాశ్రయంలో రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక,వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ను శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, జాయింట్ కలెక్టర్ మౌర్య భరద్వాజ, తదితరులు తొలుత మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందజేశారు. అనంతరం రోడ్డు మార్గాన కళ్యాణదుర్గం బయలుదేరిన నారా లోకేష్ కు ధర్మవరం పట్టణం పొట్టి శ్రీరాములు కూడలిలో ఆ ప్రాంత టీడీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ధర్మవరం తెలుగు యువత ఆధ్వర్యంలో గజమాలతో ఘన స్వాగతం పలికారు. పెద్దఎత్తున తరలి వచ్చిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలకు నారా లోకేష్ సెకండ్ ఇస్తూ, అభివాదం చేస్తూ ముందుకు సాగారు. ప్రతిఒక్కరిని ఆప్యాయంగా పలకరించి అర్జీలు కూడా స్వీకరించారు. ఇక రాప్తాడు నియోజకవర్గం మామిళ్లపల్లి గ్రామంలో మంత్రి లోకేష్ కు టీడీపీ శ్రేణులు స్వాగతం పలికాయి. కాన్వాయ్ ఆపి ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగిన మంత్రికి వడ్డేపల్లి గ్రామంలో విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల కార్పోరేషన్ చైర్మన్ జి.నారాయణ స్వామి ఆధ్వర్యంలో స్వాగతం పలికారు. మంత్రి లోకేష్ రాకను పురస్కరించుకుని బాణసంచా కాల్చి తమ ఆనందాన్ని టీడీపీ నాయకులు పంచుకున్నారు. అలాగే అనంతపురంలో స్థానిక ఎమ్మెల్యే దగ్గుబాటి ప్రసాద్ ఆదేశాల మేరకు పార్టీ నాయకులు కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

# అవగాహనతో కాన్సర్‌ను అరికట్టవచ్చు డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల

హెచ్ పి వి వ్యాక్సిన్ తో కాన్సర్ ను నియంత్రణ చేయొచ్చు అలాగే అవగాహన తో కాన్సర్ ని అరికట్టవచ్చు అని ప్రముఖ జనరల్ ఫిజీషియన్ డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి పేర్కొన్నారు.జాతీయ కాన్సర్ అవగాహనా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల లో స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు, ఎన్ ఎస్ ఎస్ యూనిట్ కో.ఆర్డినేటర్ లు శ్రీనిత, శ్రీనివాసులు ల సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన కాన్సర్ పై అవగాహనా కార్యక్రమం లో డాక్టర్ హర్షవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ నేటి కాలానుగుణంగా ఆహారపు అలవాట్లు కాగా, కొన్ని దురాలవాట్లతో పాటు మనిషి ఆరోగ్యంపై గల నిర్లక్ష్యం కూడా ఒక కారణం అని వీటితో పాటు కాన్సర్ పై అవగాహన లేమి వలన కాన్సర్ అనగానే భయం అనే భూతం ప్రాణాంతకంగా మారిపోతోంది అని, మనిషి శరీరం లో ఏదైనా అనుమానిత,ఎలాంటి అసహజ ఆరోగ్య పు లక్షణాలు ఉన్నా వెంటనే సరైన సమయంలో వైద్యులను సంప్రదించి వ్యాధి నిర్ధారణ పరీక్షలు చేయించుకుని వ్యాధి ని గుర్తించి వైద్యం చేయించు కుంటే కాన్సర్ ను అరికట్టవచ్చు అన్నారు. ఈ సందర్భంగా స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ కాన్సర్ కి ప్లాస్టిక్ భూతం, జంక్, ఫాస్ట్ ఫుడ్ ఆహారపు అలవాట్లు ఒక కారణం అని, ప్లాస్టిక్ వాడకం తో మనిషి ఆరోగ్యం పాడు చేసుకోవడమే కాకుండా ప్లాస్టిక్ అనాలోచిత వినియోగం కారణం గా పశు పక్షాదులు,జల జీవ రాశులకు కూడా మనం హాని చేస్తున్నామని వెంటనే ప్లాస్టిక్ నిషేదానికి ప్రతి ఒక్కరు ముందుకు రావాలన్నారు. ఈ సందర్భంగా ఎన్ ఎస్ ఎస్




కో. ఆర్డినేటర్ శ్రీ నీత మాట్లాడుతూ బాలిక వయసు నుండి మంచి ఆహారపు అలవాట్లతో ఉంటే ఆరోగ్య రమైన మహిళా ఎదుగుతూ ఆరోగ్యకరమైన ఆరోగ్యకరమైన బిడ్డలకు తల్లులవుతారన్నారు. ఈ కార్యక్రమం లో కళాశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటి సంతకాల కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ సలహాదారుడు నాగార్జునరెడ్డి

ప్రజాభూమి పోరుమామిళ్ల:

పోరుమామిళ్ల మండలం పులివీడు గ్రామపంచాయతీలోని కోటి సంతకాల కార్యక్రమానికి ముఖ్య అతిగ. మాజీ పంచాయతీరాజ్ %డ% రూరల్ డెవలప్మెంట్ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి స్థానిక సర్పంచ్ రఘునాథరెడ్డి వైస్ ప్రెసిడెంట్ వెంకటరెడ్డి. నేలటూరి జయరాంరెడ్డి. జడ్పిటిసి ముత్యాలప్రసాద్. మండల ఉపాధ్యక్షులు సి.బాషా.చిన్ను రాజశేఖర్. మస్తాన్. కే రమణారెడ్డి. పోల్ రెడ్డి. బడే సాబ్. డాక్టర్ బాబు. కృష్ణారెడ్డి. వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు ఈ సందర్భంగా నాగార్జున్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జగన్మోహన్ రెడ్డి మంజూరు చేసిన 17 మెడికల్ కళాశాలలను ప్రవేట్ పరం చేస్తూ తన అనుచరులకు అప్పనంగా అప్పచెప్పేదానికి సిద్ధమయ్యారు. జగనన్న ప్రభుత్వంలో ఐదు మెడికల్ కళాశాలలు పూర్తయి విద్యార్థులు కూడా చేరడం జరిగింది మరో రెండు మెడికల్ కళాశాలలో పులివెందుల. పాడేరు ప్రారంభానికి సిద్ధంగా ఉన్న ఎలక్షన్ కోడ్ వల్ల ప్రారంభించలేకపోయారు మిగతా మెడికల్ కళాశాలలు వివిధ దశల్లో పూర్తి అవుతున్న సందర్భంగా అవన్నీ కూడా చౌకగా ఇవ్వడానికి సిద్ధపడ్డారు దీనికి దృష్టిలో పెట్టుకొని వైఎస్ జగన్ అన్న కోటి సంతకాల కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా చేయడం జరుగుతున్నది అందులో భాగంగా ఈరోజు మన పులివీడు గ్రామంలో ప్రారంభించడం జరిగింది. రాష్ట్రంలో ఆరోగ్యశ్రీ ఆటకెక్కింది. గత జగనన్న ప్రభుత్వంలో 25 లక్షల వరకు ఆరోగ్యశ్రీ ఇవ్వడం జరుగుతున్నది కానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత. ప్రైవేట్ హాస్పిటలకు 4 వేల కోట్ల రూపాయలు బాకీపడ్డం వాళ్ళ ఆరోగ్యశ్రీని నిలుపుదల చేయడం ఇప్పుడు సామాన్య ప్రజలు కూడా ఇబ్బందులు పడుతున్నారు జగనన్న 17 మెడికల్ కాలేజీలకు 84 79 వేల కోట్లను శాంక్షన్ చేసి ప్రజలకు అందుబాటులో తెచ్చేదానికి సిద్ధమైతే ఇప్పుడు చంద్రబాబు తన అన్యులకు ఇవ్వడం జరుగుతున్నది గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీలో10 59. జబ్బులకు మాత్రమే ఉన్నది తర్వాత జగనన్న వచ్చిన తరువాత 3257 రకాల జబ్బులకు ఆరోగ్యశ్రీలో కలపడం జరిగింది కావున ఇప్పుడు కోటి సంతకాల కార్యక్రమం ప్రజా ఉద్యమంగా రాష్ట్రవ్యాప్తంగా





జరుగుచున్నది. కోటి సంతకాలు పూర్తి అయిన తర్వాత రాష్ట్ర గవర్నర్‌కి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున తమ ప్రజల నిరసన తెలియజేయడం జరుగుతుంది అని నాగార్జున రెడ్డి అన్నారు.

# వందేమాతరం గేయంతో మార్మోగిన జడ్పీహెచ్ఎస్ 11వ బెటాలియన్

ప్రజా భూమి ఒంటిమిట్ట:

వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 11వ బెటాలియన్‌లో గురువారం ఒక ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సమీర్ బాష అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి 11వ బెటాలియన్ కమాండెంట్ గౌ. ఆనంద రెడ్డి గారు విశిష్ట అతిథిగా, డీఎస్పీ వెంకట్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా మాట్లాడిన కమాండెంట్ ఆనంద రెడ్డి, డీఎస్పీ వెంకట్ రెడ్డి విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, సేవా భావం పెంపొందించుకోవాలంటూ ప్రేరణాత్మకంగా ప్రసంగించారు. స్వాతంత్ర్య సమర కాలంలో 'వందేమాతరం' గేయం దేశ ప్రజల్లో దేశభక్తి జ్వాలలు రగిలించిన మహత్తర గేయమని పేర్కొన్నారు ప్రధానోపాధ్యాయులు సమీర్ బాష మాట్లాడుతూ, 'వందేమాతరం' భారత జాతి ఆత్మను ప్రతిబింబించే గేయమని, దానిని బంకిమ్ చంద్ర చటర్జీ రచించారని తెలిపారు. దేశమాత గౌరవం మన హృదయాల్లో ఎల్లప్పుడూ నిలిపి పెట్టుకోవాలని విద్యార్థులకు సూచించారు తరువాత ఉపాధ్యాయులు, పోలీసులు, విద్యార్థులు కలిసి 'వందేమాతరం' గేయాన్ని సమూహంగా ఆలపించి దేశభక్తి ఉత్సాహంతో మార్మోగించారు. ఈ కార్యక్రమంలో బెటాలియన్ పోలీసు అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# ఎస్సి హాస్టల్లో ప్యూరిఫైడ్ డ్రింకింగ్ వాటర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

## ఎంపీటీసీ కల్వకూరి రమణ ను అభినందించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ

ప్రజాభూమి పోరుమామిళ్ల

పోరుమామిళ్ల మండలంలోని రంగ సము ద్రం పంచాయతీలో ఉన్న ఎస్సీ హాస్టల్లో విద్యార్థులకు మంచి నీటి కొరత ఉందని గమనించిన రంగస ముద్రం-1 ఎంపీటీసీ కలవకూరి రమణ వాటర్ ప్యూరిఫైడ్ సిస్టం నువితరణగా ఇచ్చారు. దానిని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ప్రారం భించారు. ఈసందర్భంగా ఆవె మాట్లాడుతూ విద్యా ర్థుల కోసం కల వకూరి రమణ తనసొంత ఖర్చులతో వాటర్ ప్యూరిఫైడ్ సిస్టాన్ని ఇవ్వడం అభినందనీయమన్నారు. అదేవిధం గా నాయకులు ప్రతి ఒక్కరూ విద్యా సంస్థ ల్లో, ఆసుప త్రిలో ప్రజా ఉపయో గకరమైన అవసరమైన వాటిని వితరణగా అందించి అందరికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కలవకూరి రమణ సింగిల్ విండో అధ్యక్షుడు కల్లూరి కృష్ణారెడ్డి, టిడిపి సీనియర్ నాయకుడు కొండా కృష్ణారెడ్డి, బద్వేలు మార్కెట్ యార్డ్ చైర్మన్ సుప్రజ, పోరుమామిళ్ల బీజేపీ అధ్యక్షుడు నాగేంద్ర, రమణాచారి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెంద్రరాయుడు, టిడిపి నాయకులు పాపయ్య, మొఘల్ చిన్నరంతుల్లా, వార్డెన్ బాలుడు, కార్యకర్తలు పాల్గొన్నారు.





# క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి




ప్రజాభూమి,పులివెందుల

ప్రతి ఒక్కరికి క్యాన్సర్ పై అవగాహన కలిగి ఉండాలి అని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు స్నేహ ప్రత్యూష, డిప్యూటీ హెచ్ఈఓ ప్రసన్న లత లు అన్నారు. శుక్రవారం నగిరిగుట్టలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్. స్నేహప్రతుషా , డిప్యూటీ ఎ ఛ్ఈఓ అధికారిణి ఆర్.ప్రసన్నలత ఆధ్వర్యంలో క్యాన్సర్ పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రసన్న లత మాట్లాడుతూ క్యాన్సర్ పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి అప్రమత్తంగా ఉండాలని అన్నారు. స్త్రీ ,పురుషుల్లో అసంక్రమణ వ్యాధులైన మధుమేహం ,రక్తపోటు, పక్షవాతం, క్యాన్సర్ వ్యాధులు అవగాహనలో 18 సంవత్సరముల పైబడిన వారిలో ఇంటింటా పరీక్షలు జరిపి సకాలం లో త్వరితగతిన వ్యాధులు గుర్తించి నివారణ చర్యలు,చేసినచో మరణాల శాతాన్ని నివారించ వచ్చు అన్నారు. ఈ అసంక్రమణ వ్యాధులకు చికిత్స లేదని నివారణ ఒక్కటే మార్గం అన్నారు. క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, వాటి నివారణలో ముఖ్యంగా పొగాకు ఉత్పత్తులు వాడకుండా ఉండటం, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను మాత్రమే భుజించటం, జీవనశైలి మార్పుతో నడక ,యోగ, ధ్యానం లాంటి వాటితో ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. పై విషయాలపై ప్రతి ఒక్కరు ముందుగా తెలుసుకొని అప్రమత్తంగా ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు వై ద్య సిబ్బంది, పాల్గొన్నారు.

# స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తి వందేమాతరం గీతం

## - బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్



ప్రజాభూమి, వేంపల్లె

భారతదేశ స్వాతంత్ర్య పోరాటానికి స్ఫూర్తిగా వందేమాతరం గీతం నిలిచిందని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. శుక్రవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డితో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య కాంక్షను రగలించేందుకు బకింగ్ చంద్ర చటర్జీ వందేమాతరం గీతాన్ని రచించారన్నారు. స్వరాజ్యం, స్వదేశీ, సమైక్యత నినాదాలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఎందరో మహానీయుల త్యాగఫలమే స్వాతంత్ర్యం అని ఉద్బోధించారు. భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమైన భారతదేశంలో కుల, మత, వర్గ, వర్ణం అని తేడా లేకుండా ప్రతి ఒక్కరూ వందేమాతరం గీతాన్ని ఆలపిస్తారన్నారు. ప్రతి ఒక్కరూ దేశ భక్తిని పెంపోదించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీజేపీ వాణిజ్య విభాగం జిల్లా అధ్యక్షుడు దొంతు సుమన్, శ్రీ లక్ష్మి వృషభాచలేశ్వర దేవస్థానం సభ్యులు సునీల్, ఎస్సీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శివకృష్ణ, విహెచ్ పి నాయకులు దివాకర్, రాము, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల తప్పిదాలకు సామాన్యులను ఇబ్బందులు పెట్టొద్దు : చమర్తి జగన్ మోహన్ రాజు

ప్రజా భూమి ఒంటిమిట్ట:

రాజంపేట పట్టణం, నియోజకవర్గ కార్యాలయం రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం, అవకతవకల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురి కాకూడదని తెదేపా పార్లమెంట్ అధ్యక్షులు, రాజంపేట నియోజకవర్గ ఇంచార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు స్పష్టం చేశారు శుక్రవారం రాజంపేట నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్‌లో పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను చమర్తి దృష్టికి తీసుకువచ్చారు. సుండుపల్లె ఎమ్మార్వో కార్యాలయ సిబ్బంది అవకతవకల కారణంగా అనేకమంది పొజిషన్ సర్టిఫికెట్లు రద్దు అయిన విషయాన్ని బాధితులు ప్రస్తావించారు ఈ విషయంపై వెంటనే స్పందించిన చమర్తి, మండల తహసీల్దార్‌తో ఫోన్‌లో మాట్లాడి పూర్తి స్థాయిలో విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని, అవకతవకలకు పాల్పడిన సిబ్బందిపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇటువంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు అలాగే నందలూరు మండలం టంగుటూరుగ్రామానికి చెందిన అవసాని శాంతమ్మ భూమిని బండి హరిబాబు అక్రమంగా ఆన్లైన్ చేసుకున్నట్లు బాధితులు తెలియజేయగా, చమర్తి నందలూరు ఎమ్మార్వోతో ఫోన్‌లో మాట్లాడి తక్షణమే సమస్యను పరిష్కరించాలంటూ ఆదేశాలు జారీ చేశారు ఈ కార్యక్రమంలో రాజంపేట పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి సుబ్రహ్మణ్యం నాయుడు, మండల అధ్యక్షులు మేడికొండు రవికుమార్ నాయుడు, వీరబల్లి మండల అధ్యక్షులు భానుగోపాలరాజు, సిద్దవటం, సుండుపల్లె మండల ప్రధానకార్యదర్శులు రామచంద్ర, ప్రసాద్ రాజు, పార్టీ ప్రముఖులు పాల్గొన్నారు.





# కీటక జనిత వ్యాధులపై విద్యార్థులకు అవగాహన




ప్రజాభూమి ఒంటిమిట్ట:

సిద్ధవటం,కీటక జనిత వ్యాధులపై విద్యార్థుల్లో అవగాహన పెంచే కార్యక్రమం శుక్రవారం మండల కేంద్రమైన సిద్ధవటం శివ సాయి ఉన్నత పాఠశాలలో నిర్వహించబడింది ఈ కార్యక్రమానికి పి.కొత్తపల్లి ప్రైమరీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి డాక్టర్ రంగలక్ష్మి ఆధ్వర్యం వహించారు. మలేరియా సబ్ యూనిట్ అధికారి ఇండ్ల సుబ్బరాయుడు విద్యార్థులకు తగు సూచనలు, జాగ్రత్తల గురించి వివరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "దోమల కాట్లను నివారించడం ద్వారా మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధులనుండి రక్షించుకోవచ్చు. త్రాగునీటిని తప్పనిసరిగా కాచి చల్లార్చి త్రాగడం వల్ల కామెర్లు, వాంతులు, విరోచనాలు వంటి జబ్బులనుండి దూరంగా ఉండవచ్చు. పాఠశాలలు మరియు ఇళ్ల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. ఆహారం తినే ముందు, మల విసర్జన తరువాత చేతులు శుభ్రం చేసుకోవాలి. పూల కుండీలు, ప్లాస్టిక్ గ్లాసులు, కొబ్బరి బొండాలు వంటి వాటిలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్త వహించాలి" అని సూచించారు ఆరోగ్యంపై నిర్లక్ష్యం ప్రాణాంతకమని, ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రతపై శ్రద్ధ చూపాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ మౌలాలి, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సేవా మనసుతో ఆదర్శంగా నిలిచిన కానిస్టేబుల్ పవన్ కుమార్

ప్రజా భూమి ఒంటిమిట్ట:


అన్నమయ్య జిల్లా రాయచోటి అర్బన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన కానిస్టేబుల్ ఎస్. పవన్ కుమార్ తన సేవా మనసుతో సమాజంలో ఆదర్శంగా నిలిచారు హీబా బ్లడ్ డోనర్స్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన కార్యక్రమంలో ఆయన గురువారం గాలివీడు మండలానికి చెందిన మహిళకు అవసరమైన రక్తాన్ని 29వ సారి స్వచ్ఛందంగా దానం చేశారు ప్రతి మూడు నెలలకోసారి రక్తదానం చేయడం అలవాటుగా మార్చుకున్న పవన్ కుమార్, పేద విద్యార్థులకు విద్యా సామగ్రి అందించడం, ఆర్థికంగా వెనుకబడిన వారికి సహాయం చేయడంలో కూడా ముందుంటారు సమాజ సేవ పట్ల ఆయన చూపిస్తున్న నిబద్ధతను స్థానికులు, సహచరులు, సామాజిక సంస్థలు ప్రశంసిస్తున్నాయి.




# వధూవరులను ఆశీర్వదించిన వైకాపా నాయకులు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల పట్టణములోని స్థానిక శ్రీకర్ ఫంక్షన్ హాల్ లో వైసీపీ యువ నాయకులు ముతుకూరు ప్రదీప్ రెడ్డి సోదరి శ్వేత , ప్రసాద్ రెడ్డి వివాహం అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ వివాహ వేడుకలకు ముఖ్యఅతిథులుగా మునిసిపల్ ఇంచార్జి వైయస్ మనోహర్ రెడ్డి, మునిసిపల్ చైర్మన్ వరప్రసాద్, జెడ్పిటీసీ సభ్యులు బయపు రెడ్డి, మార్కెట్ యార్డ్ మాజీ ఛైర్మెన్ చిన్నప్ప, పట్టణ అధ్యక్షుడు హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షు లు పార్నపల్లి కిషోర్, కౌన్సిలర్ లక్ష్మి భార్గవి, వైసిపి నాయకులు మరకా శివ కృష్ణా రెడ్డి, రసూల్ తదితరులు హాజరై నూతన వధూవరులను దీర్ఘ సుమంగళీభవ, అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషాల తో ఉండాలని వధూవరులను దీవించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శనివారం 08 నవంబర్ 2025

# సచివాలయంలో సిబ్బంది కరువు

ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు



తిరుపతి జిల్లా వాకాడు మండలం సచివాలయంలో విఆర్ఓ మినహా ఎవరు హాజరుకాని పరిస్థితి. అక్కడున్న ఎంపీడీవో దగ్గర, దగ్గర ఉన్న సచివాల




యాలు తనిఖీ చేస్తుంటారు. క్రమ శిక్షణ అధికారుల పర్యవేక్షణ కరువై సిబ్బంది రాకపోవడం వాకాడు ప్రజలు చర్చించు కుంటున్నారు. తాసిల్దార్ ఇక్బాల్ మరియు ఆర్.ఐ అఖిల్ కుమార్ యాదవ్ సర్వేయర్లు మరియు మిగిలిన రెవెన్యూ సిబ్బంది మారుమూల ప్రాంతాలలో పర్యవేక్షిస్తుంటారు. వీఆర్ఏలు అందుబాటులో ఉంటారు. అది తాసిల్దార్ క్రమ శిక్షణ అని ప్రజలు చర్చించుకుంటున్నారు.

# ప్రజా సమస్యలపై అధికారులతో సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి:



నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరి మండలంలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన ఫిర్యాదులపై చంద్రగిరి రెవెన్యూ కార్యాలయంలో ఎమ్మెల్యే పులివర్తి నాని అధికా



రులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలపై అధికారులు తక్షణం స్పందించి ప్రజలకు పరిష్కారం చూపాలని అధికారులను ఆదేశించారు. మండలంలోనిగ్రామాల నుండి వచ్చిన అర్జీలు ఇంటి పట్టాలు,



డ్రైనేజీ, సి సి రోడ్లు సమస్యలపై అధికారులు త్వరగా చర్యలు తీసుకొని పరిష్కరించాలని కోరారు. చంద్రగిరిలో అసంపూర్తిగా నిలిచిపోయిన ఎమ్మార్వో కార్యాలయ భవనాన్ని పూర్తిచేయాలని కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఆర్టీసీ అధికారులపైవచ్చిన పిర్యాదులు పైతిరుపతి,పుంగనూరు డిపో మేనేజర్లతోమాట్లాడుతూ పల్లె వెలుగు బస్సులుపుంగునూరు తిరుపతి జాతీయ రహదారిలో వెళుతున్నాయనివాటిని సర్వీస్ రోడ్డులో ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.సర్వీస్ రోడ్డులో వెళ్లి గ్రామాల వద్ద కచ్చితంగా నిలిపి ప్రయాణికులను ఎక్కించుకోవాలని ఆర్టీసీ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే నానితోపాటు కూటమి నాయకులు, కార్యకర్తలు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి కలెక్టర్ - ఎస్పీని మర్యాద పూర్వకంగా కలిసిన శ్రీకాళహస్తి దేవస్థానం చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి చైర్మన్‌గా ఎన్నికైన అనంతరం, కొట్టే సాయి ప్రసాద్ మొదటి సారిగా తిరుపతి జిల్లా కలెక్టర్ ని మరియు జిల్లా



ఎస్పీ ని మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా చైర్మన్, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి తీర్థ ప్రసాదాలు మరియు స్వామివారి ఫోటోలను జిల్లా కలెక్టర్ కి మరియు జిల్లా ఎస్పీ కి అందజేశారు. ఈ భేటీలో ఆలయ అభివృద్ధి, యాత్రికుల సౌకర్యాల మెరుగుదల, జిల్లా స్థాయి సమన్వయం పై చర్చించడం జరిగింది...

# మొంథా తుఫాన్ భాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ

## -సూళ్లూరుపేట ఎమ్మెల్యే డా.నెలవల విజయశ్రీ

ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట



మొంథా తుఫాను ప్రభావిత కుటుంబాలకు శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ నెలవల విజయశ్రీ నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సూళ్లూరుపేట నియోజకవర్గంలో మొంథా తుఫాను ప్రభావంతో జీవనోపాధి దెబ్బతిన్న కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన సహాయక కార్యక్రమాలు నిరంతరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. సూళ్లూరుపేట నియోజకవర్గంలోని 1742 మత్స్యకారుల కుటుంబాలకు, సూళ్లూరుపేట మండలం మన్నారపోలూరు గ్రామంలోని 54 నేత కుటుంబాలకు 6 రకాల నిత్యావసర సరుకులతో పాటు ప్రతి కుటుంబానికి 50 కిలోల బియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తిరుమూరు సుధాకర్ రెడ్డి, సూళ్లూరుపేట ఏఎంసీ చైర్మన్ ఆకుతోట రమేష్, పలువురు టిడిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు...

# దంతాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

## -ఎస్సీ గురుకుల కళాశాలలో దంత వైద్య శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి – కోట

దంతాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు మరియు చాణుక్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డెంటల్ సర్జన్ డాక్టర్ వి. వేణుగోపాల్ కోరారు. తిరుపతి జిల్లా కోట మండలం కోటలోని ఏపీ.ఎస్. డబ్ల్యూ.ఆర్.ఎస్ జూనియర్ కళాశాలలో కోట మండలం చెందోడు గ్రామానికి చెందిన విద్యా ప్రదాత స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మి జ్ఞాపకార్థం ఎం.వి.రావు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరాన్ని కళాశాల ప్రిన్సిపాల్ ఏ.వెంకటేశ్వర్లు ఏ.వి.ఎల్ ప్రారంభించారు. ముందుగా స్వర్గీయ ముప్పవరపు వెంకటేశ్వరరావు, ముప్పవరపు ఆదిలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి జ్యోతి ప్రజలను చేసి నివాళులర్పించారు. నెల్లూరు పట్టణానికి చెందిన చైతన్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ దంత వైద్య నిపుణులు డెంటల్ సర్జన్ డాక్టర్ వి.వేణుగోపాల్, డాక్టర్ బి.మోహన్ చంద్ర, నెల్లూరు జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురుకుల కళాశాలలోని 600 మంది విద్యార్థులకు దంతాల పట్ల అవగాహన కల్పించి వైద్య పరీక్షలు నిర్వహించారు. విద్యార్థులకు దంతాలను పరీక్షించి పిప్పి పళ్ళు ఉన్న వారికి పిప్పి పళ్ళను పీకి వేయడం మరియు ఇతర సమస్యలు గుర్తించి వారికవసరమైన వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. దంత వైద్య నిపుణులు డాక్టర్ వి.వేణుగోపాల్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..గత 18 సంవత్సరాలుగా ఎంవి.రావు ఫౌండేషన్ తో







మాకు సత్సంబంధాలు ఉన్నాయని వారితో కలిసి తాము ఎన్నో సేవా కార్యక్రమాలు చేశామన్నారు. విద్యార్థులకు దంత పరిరక్షణ పై మరియు దంతాలను సంరక్షించుకునే విధానం పై మెళుకువలు గురించి వివరించి వారికి అవగాహన కల్పించారు. కళాశాల ప్రిన్సిపాల్ ఏ.వి.ఎల్ మాట్లాడుతూ..తల్లిదండ్రులకు తల్లిదండ్రుల జ్ఞాపకార్థంగా మా స్నేహితుడు లీలా మోహన్ కృష్ణ 17 సంవత్సరాల క్రితం ఎం.వి రావు ఫౌండేషన్ స్థాపించి ఆనాటి నుంచి నిత్యం నిరుపేదలకు అవసరమైన సేవలను అందిస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారని మా కళాశాలలో విద్యార్థుల సౌకర్యార్థం దంత వైద్య శిబిరం ఏర్పాటు చేయటం వారికి ఉచితంగా వైద్య సేవలు అందించి వారికి అవసరమైన మందులు ఇవ్వడం అభినందనీయమని అన్నారు. ఈ దంత వైద్య శిబిరం ఏర్పాటు చేసిన చాణుక్య మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రి డెంటల్ సభ్యులను సిబ్బందిని ఆయన అభినందించారు. ఎం.వీ రావు ఫౌండేషన్ చైర్మన్ ముప్పవరపు లీలా మోహన్ కృష్ణ మాట్లాడుతూ..తాము కోరిన వెంటనే ఈ వైద్య శిబిరానికి సహకారం అందించిన వైద్యులకు కళాశాల ప్రిన్సిపాల్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేశారు. తమ ఫౌండేషన్ ప్రారంభం నాటి నుంచి డాక్టర్ వేణుగోపాల్ ఎన్నో వైద్య శిబిరాలు ఏర్పాటు చేశారని తమ ఫౌండేషన్ కు పూర్తి సహకారం అందించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.వి. రావు ఫౌండేషన్ కార్యదర్శి ఎం.విజయలక్ష్మి, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు కోట వెంకటాచలం, జన విజ్ఞాన వేదిక సభ్యులు పీవీ.కృష్ణయ్య, కే.వేణుగోపాల్, పి.రాజేంద్రప్రసాద్, రమేష్, కళాశాల ఏ.ఎన్.ఎం. సుగుణ మరియు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు...

# బాలికల ఉన్నత పాఠశాలలో అంగరంగ వైభవంగా 150వ వందేమాతరం జయంతి వేడుకలు

## నేటికీ వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తి..శ్రీకాళహస్తిలో ఘనంగా జయంతి వేడుకలు





ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి

తిరుపతి జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆదేశాలు మేరకు శ్రీకాళహస్తి పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల నందు ఉదయం 10.00 గంటలకు ఘనంగా 150వ వందేమాతరం జయంతి సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కె.సుచరిత నేతృత్వంలో మరియు బీజేపీ నేతలు జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జీవి అమర్నాథ్, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీపురం సుధాకర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం సూచనలు మేరకు జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 150వ వందేమాతరం జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది. విద్యార్థినుల చేత వందేమాతరం పూర్తి గీతాన్ని పాడించి స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయాలని ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలను స్వీకరించడం జరిగినది. వందేమాతరం గీతం జాతీయ ఉద్యమానికి సంబంధించి ప్రత్యేక స్థాయిలో స్ఫూర్తినించిందని వక్తలు వెల్లడించారు. ఈ వందేమాతరం గీతాన్ని 1875 నవంబరు 7వ తేదీన బంకించంద్రఛటర్జీ రచించారని, వందేమాతరం అంటే మాతృభూమికి నమస్కారం అని అర్థమని ఈ సందర్భంగా మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, జీవి అమర్నాథ్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.సుచరిత, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రమణ్యం



రెడ్డి, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు జీవి అమర్నాథ్, పట్టణ ఉపాధ్యక్షులు శ్రీపురం సుధాకర్ తో పాటు ఉపాధ్యాయబృందం, విద్యార్థునులు పాల్గొన్నారు...

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంగరంగ వైభవంగా 150వ వందేమాతరం జయంతి వేడుకలు

## నేటికీ వందేమాతరానికి 150 ఏళ్లు పూర్తి : ప్రధానోపాధ్యాయులు రమణయ్య


ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అలాగే నెలవాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు హరిప్రియ ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కేంద్ర ప్రభుత్వ ఆదేశాలుహొ మేరకు జిల్లా పరిషత్హొఉన్నత పాఠశాల నందు ఉదయం 10.00 గంటలకు ఘనంగా 150వ వందేమాతరం జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయలు కే.రమణయ్య, నేతృత్వం మరియు మండల తాసిల్దార్ శ్రీదేవి ఎంపీడీవో వెంకటరత్నమ్మ విద్యాశాఖ అధికారి ముని.సుబ్రహ్మణ్యం సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగినది. అధికారులు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం సూచనలు మేరకు జిల్లా పరిషత్హొఉన్నత పాఠశాలలో 150వ వందేమాతరం జయంతి వేడుకలు నిర్వహించడం జరిగినది. విద్యార్థినుల చేత వందేమాతరం పూర్తి గీతాన్ని పాడించి, స్వదేశీ వస్తువులు కొనుగోలు చేయాలని ప్రతిజ్ఞ చేయించి, కరపత్రాలను స్వీకరించడం జరిగినది. వందేమాతరం గీతం జాతీయ ఉద్యమానికి సంబంధించి ప్రత్యేక స్థాయిలో స్ఫూర్తినించిందని అధికారులు వెల్లడించారు. ఈ వందేమాతరం గీతాన్ని 1875 నవంబరు 7వ తేదీన బంకించంద్రఛటర్జీ రచించారని వందేమాతరం అంటే మాతృభూమికి నమస్కారం అని అర్థమని వారు తెలియజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి బస్టాండ్ ఆవరణ వరకు వందేమాతరం జేజేలు కొడుతూ విద్యార్థిని విద్యార్థులు ర్యాలీ నిర్వహించి అనంతరం బస్టాండ్ ఆవరణలో మానవహారం నిర్వహించారు. ఈ మానవహారం చూసి మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు స్థానిక సబ్ ఇన్స్పెక్టర్ హరిప్రసాద్, ట్రైని ఎస్ ఐ సుధీర్ రెడ్డి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థునులు పాల్గొన్నారు...

# వైభవంగా శ్రీ స్వర్ణాకర్షణ భైరవ హోమము

ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



రామచంద్రపురం మండలం రాయల చెరువు కట్ట దగ్గర వెలసియున్న శ్రీ శక్తి పీఠం నందు శుక్రవారం శ్రీ కాలభైరవ నవరాత్రుల ఉత్సవాలు, కుర్తాళం సిద్దేశ్వరీ పీఠాధిపతి శ్రీ సిద్ధేశ్వరానందభారతీ మహాస్వామి వారి దివ్య సమక్షంలో మంత్ర మహేశ్వరి శ్రీ శక్తి పీఠాదీశ్వరి మాతాజీ శ్రీ రమ్యానందభారతీ స్వామినీ వారి ఆధ్వర్యంలో అంగరంగ వైభవముగా జరుగుతున్నాయి. శ్రీ కాలభైరవ స్వామి కి పంచామృత అభిషేకం, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శత సహస్ర మాషచక్ర (లక్ష మినప గారెలతో) నిర్వహిస్తున్న హోమలలో భాగముగా రెండవ రోజు 11,116 మాషచక్ర ములతో దారిద్ర్య ఋణ బాధలను తొలగించి స్వర్ణమును, సిరిసంపదలను కలిగించే శ్రీ స్వర్ణాకర్షణ భైరవ హోమము నిర్వహించారు. ఈ కార్యక్రమనికి దేశ విదేశాల నుండి విశేష సంఖ్యలో భక్తులు పాల్గొని గురువుల, దేవతల అనుగ్రహమును పొందారు. వచ్చిన భక్తులందరికీ అన్నదాన ప్రసాద వితరణ చేశారు.

ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 9

శనివారం 08 నవంబర్ 2025

# ప్రకృతి వ్యవసాయంతోనే మానవాళికి మనుగడ : టిడిపి అధ్యక్షులు తిరుమలరెడ్డి

**- ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన మేఘాలయ రాష్ట్ర టీం, అగ్రికల్చర్ స్టూడెంట్స్**





ప్రజా భూమి ప్రతినిధి,రామచంద్రపురం

రామచంద్రపురం మండలం కొత్త కండ్రిగ పంచాయతీ టీవీ సపార్లు గ్రామంలో బి రాగమ్మ మహిళ రైతుకు సంబంధించిన బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని శుక్రవారం ఉదయం 10 గంటలకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేకల తిరుమలరెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంమానవాళి మనుగడకు సురక్షితమని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆర్థిక సహాయ సహకారాలతో ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా మన మండలంలో ప్రతి పంచాయతీలోనూ ఒక బయో ఇన్పుట్స్ తయారీ కేంద్రాన్ని ఏర్పాటు చేశారని ప్రతి ఒక్క రైతు రసాయనక ఎరువులకు స్వస్తి పలికి ప్రత్యామ్నాయంగా పశువుల, ప్రకృతి వనరులతో సహజ సిద్ధంగాతయారు చేసే ఇన్పుట్స్ వినియోగించాలని సూచించారు. రైతులంతా ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలిపారు. ప్రకృతి వ్యవసాయ మోడల్ మండల టీం లీడర్ విమల మాట్లాడుతూ దేశం మొత్తం ప్రకృతి వ్యవసాయ విధానాల కోసం మన రాష్ట్రం వైపు చూస్తున్నారని అందులో భాగంగా మేఘాలయ రాష్ట్రం నుంచి కొంతమంది ప్రతినిధులు రామచంద్రపురం మండలంలోని ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను వారం రోజులుగా సందర్శిస్తున్నారన్నారు. అలాగే అగ్రికల్చర్ స్టూడెంట్స్ ప్రకృతి వ్యవసాయ క్షేత్రాలను సందర్శిస్తూ కషాయాల తయారీ విధివిధానాల గురించి ప్రత్యక్షంగా చేసి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బిఆర్సి సెంటర్ యజమాని బి . రాగమ్మ మాట్లాడుతూ తిరుపతి జిల్లా డిపిఎం ఏ . షణ్ముగం ఆదేశాలతో ప్రకృతి వ్యవసాయానికి అవసరమైన జీవ ఉత్ప్రే రకాలు ఘనజీవామృతం, ద్రవ జీవమృతం, పంటలో తెగుళ్ళకు నివారణకు వాడే కషాయాలు దశపర్ని, బ్రహ్మాస్త్రం, వావిళ్ళకు, వేప గింజల ద్రావణం. పంట ఎదుగుదలకు, దిగుబడి కి వినియోగించే పంచగవ్య, పుల్లటి మజ్జిగ, చేప బెల్లం ద్రావణం ప్రతి ఒక్కటి ఈ కేంద్రంలో లభించునని తెలిపారు. దేశీయ




విత్తనాలు, పిఎండిఎస్ కిడ్స్, వ్యవసాయ పరికరాలు అందుబాటులో తెచ్చామన్నారు. భావితరాల మనుగడ కొరకు ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయం చేస్తేనే భూమి ఆరోగ్యం, మన అందరి ఆరోగ్యం బాగుంటుందని తెలిపారు., ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీం దాదాబీర్ గ్రామస్తులు శేఖర్ నాయుడు, విఏఓ, హెల్త్ న్యూట్రిషన్ సిబ్బంది,,ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, డ్వాక్రా మహిళలు, రైతులు పాల్గొన్నారు.

# కేన్సర్ పై ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలి

**• కార్యక్రమంలో డాక్టర్ రమేష్, డాక్టర్ సోహెల్, డాక్టర్ లావణ్య • కార్యక్రమంలో ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు హేమభూషణం**

**• జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం**

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

కేన్సర్ పై ప్రతీ ఒక్కరికీ అవగాహన ఉండాలని, మొదటి దశలోనే దాని లక్షణాలను గుర్తిస్తే వ్యాధిని జయించవచ్చని డాక్టర్ లావణ్య అన్నారు. శుక్రవారం సత్యవేడు లోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆసుపత్రిలో జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవంను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా డాక్టర్ రమేష్ పాల్గొనడం జరిగినది. ఈ సందర్భంగా డాక్టర్ లావణ్య మాట్లాడుతూ కేన్సర్ బాధితుల్లో ప్రతి ముగ్గురిలో ఇద్దరికి వ్యాధి ముదిరిన తరవాతే ఇది నిర్ధారణ అవుతోందని, అందువల్ల బతికే అవకాశాలు తగ్గిపోతున్నాయని, దీనిపై సరైన అవగాహన లేక కేన్సర్ బారిన పడి ప్రాణాలు కోల్పోతున్నారన్నారు. నోటిలో, స్తనంలో, గర్భాశయ ముఖ భాగంలో క్యాన్సర్‌లను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయమవుతాయన్నారు. ఆలస్యంగా గుర్తిస్తే కీమో అండ్ రేడియో థెరపీ వంటి చికిత్స తీసుకోవలసి రావడం , తీరి నయం చేయలేని స్తితిలో ఉండడంలో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని, ముఖ్యంగా 18 ఏళ్ల పైబడిన మహిళలు మరియు పురుషులు ఇంటింటికి వచి స్క్రీనింగ్ చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు సహకరించి స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ డాక్టర్ రమేష్ మాట్లాడుతూ కేన్సర్ పై ప్రజలలో అవగాహన లేక పోవడం, నిరక్షరాస్యత, భయం, వివిధ రకాల అపోహల వల్లే కేన్సర్ నిర్ధారణ ఆలస్యమవుతోందని తెలిపారు. అలాగే పొగాకు, మద్యపానం, ఊబకాయం, ఆహారపు అలవాట్లు, ఇన్ఫెక్షన్లు ద్వారా కేన్సర్ వచ్చే అవకాశాలు మెండని, మన దేశంలో క్యాన్సర్



కారకాలలో 70 శాతం నివారించదగినవేనన్నారు. 40శాతం పొగాకుకు సంబంధించినవి, 20శాతం ఇతర వ్యాధుల వల్ల కలిగేవి, 10శాతం ఇతర కారణాల వల్ల సంభవించే కేన్సర్లన్నాయన్నారు. ఈ సందర్బంగా డాక్టర్ డాక్టర్ సోహెల్ మాట్లాడుతూ అనారోగ్యకర ఆహారపు అలవాట్లను ప్రతీ ఒక్కరు మార్చుకోవాలని, అధిక కొవ్వు పదార్థాలు, ముఖ్యంగా సాల్టెడ్ ఫుడ్స్ తినడం, తక్కువ పండ్లు, కూరగాయలు తినే అలవాట్ల వల్ల అనేక రకాల కేన్సర్లు చుట్టుముట్టే ముప్పు ఉందని, పొగాకు తాగడం , నమలడం, నషం పీల్చడం పూర్తిగా మానేయాలని, ఆ వ్యసనం నుంచి బయట పడటానికి అవసరమైతే వైద్యుల సహాయం తీసుకోవాలన్నారు. మద్యం, మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, శారీరకంగా చురుకుగా ఉండటంతో పెద్దపేగు, రొమ్ము, ఎండోమెట్రియల్ క్యాన్సర్‌ల ముప్పులను తగ్గించడంలో సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రన్, డాక్టర్ మంజుల, డాక్టర్ ప్రేమ, సురేఖ, కమలమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# తలారి వెట్టు పంచాయతీలో సంక్షేమాభివృద్ధి పథకాలకు శ్రీకారం

**గ్రామాభివృద్ధికి 20 లక్షల నిధులు**

**- తుఫాన్ బాధిత చేనేత కార్మికులకు ఆహార సామగ్రి పంపిణీ**



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ

తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండలం తలారి వెట్టు గ్రామ పంచాయతీ పరిధిలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు నియోజకవర్గ టిడిపి ప్రోగ్రామ్ కో – ఆర్డినేటర్ శంకర్ రెడ్డి, రాష్ట్ర యాదవ సంఘం చైర్మన్ నరసింహ యాదవ్ శుక్రవారం తలారి పెట్టు గ్రామంలోని డ్రైనేజ్ నిర్మాణం, హై స్కూల్ మరుగుదొడ్లు, పంచాయతీ బోరు మోటర్‌తో పాటు ఇతర అభివృద్ధి పనులకు మొత్తం 20 లక్షల రూపాయల నిధులు కేటాయించినట్టు తెలిపారు. దాని నిమిత్తము భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ..ప్రజల అవసరాలను గుర్తించి శాశ్వత పరిష్కారాలు తీసుకురావడం తమ పార్టీ లక్ష్యమని తెలిపారు. తలారి పెట్టు ఎన్టీఆర్ నగర్లో 130 ఇంటి పట్టాలు, హౌసింగ్ కోసం గ్రామ ప్రజలు ఇచ్చిన అర్జీలను వెంటనే తహసిల్దార్ శ్రీదేవికి అందజేసి త్వరితగతిన చర్యలు చేపట్టాలని కోరినట్టు చెప్పారు. తదుపరి తుఫాన్ బాధితులు, ముఖ్యంగా చేనేత కార్మిక కుటుంబాలకు ఆహార సామగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. 50 కిలోల బియ్యం, ఒక్క కిలో చక్కెర, వంట నూనె, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి సుధాకర్ నాయుడు కమిటీ ద్వారా ఉల్లిగడ్డలు, ఎర్రగడ్డలను శంకర్ రెడ్డి స్వయంగా బాధితులకు ఇచ్చారు. తలారి వెట్టులో 18 కుటుంబాలకు, కళ్లివెట్టు గ్రామంలో 22 కుటుంబాలకు ఈ సహాయం అందించబడింది. కొంత మంది యూరియా లభ్యతపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రతి రైతు ఎకరాకు 3 బస్తాలు, కౌలు రైతులు సహా అందరికీ యూరియా అందుబాటులో ఉందని అవసరమైతే పై అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు...

# క్యాన్సర్ పై ప్రజలకు అవగాహన కల్పించాలి

**ర్యాలీలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా బాలకృష్ణ నాయక్ - జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం**

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

ప్రజల్లో క్యాన్సర్‌పై అవగాహన కల్పించడం అత్యంత అవసరం అని తిరుపతి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా బాలకృష్ణ నాయక్ తెలిపారు. శుక్రవారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో, అన్ని మండలాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో క్యాన్సర్ అవగాహన ర్యాలీలు నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా డా బాలకృష్ణ నాయక్ మాట్లాడుతూ నోటిలో, స్తనంలో, గర్భాశయ ముఖ భాగంలో క్యాన్సర్‌లను ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయమవుతాయన్నారు. ఆలస్యంగా గుర్తిస్తే కీమో అండ్ రేడియో థెరపీ వంటి చికిత్స తీసుకోవలసి రావడం, తీరి నయం చేయలేని స్తితిలో ఉండడంలో ఎక్కువ మరణాలు సంభవిస్తున్నాయన్నారు. ప్రతి ఒక్కరూ క్యాన్సర్ స్క్రీనింగ్ చేయించుకోవాలని, ముఖ్యంగా 18 ఏళ్ల పైబడిన మహిళలు మరియు పురుషులు ఇంటింటికి వచి స్క్రీనింగ్ చేస్తున్న ఆరోగ్య కార్యకర్తలకు సహకరించి స్క్రీనింగ్ చేయించుకోవాలన్నారు. సమీప ఆరోగ్య కేంద్రంలో స్క్రీనింగ్ సేవలను వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శాంతాకుమారి, డాక్టర్ శైలజ, డాక్టర్ మురళి కృష్ణ, డాక్టర్ రెడ్డి ప్రసాద్, మౌనిక, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ బాను నెహ్రూ రెడ్డి, ఎస్ రాజు , రత్నాకర్, ప్రోగ్రాం ఆఫీసర్లు, డాక్టర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## ముఖ్యమంత్రి సహాయానిధి 38 చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేసిన - డాక్టర్ పాశిం సునీల్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి – కోట

అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స చేసుకుని ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన 21 లక్షల 79 వేల 860 రూపాయుల 38 చెక్కులను పంపిణీ చేసిన గూడూరు నియోజకవర్గ శాసనసభ్యులు పాశిం సునీల్ కుమార్, లబ్ధిదారుని వివరాలు.. తిరుపతి జిల్లా కోట మండలంకు చెందిన దుంపల.లీలా మోహన్, సూరిశెట్టిపాలెం గ్రామం, 40000 రూపాయలు, గుంజి ఆంజనేయులు, కొక్కుపాడు గ్రామం, 30000, రూపాయిలు, లాలాపేట. మన్విత, విద్యానగర్ గ్రామం, 25000 రూపాయిలు, అల్లం.రామూర్తి, కోట గ్రామం,139581, రూపాయలు, ఉప్పల.మంగమ్మ, కొత్తపాలెం గ్రామం, 30028, రూపాయలు, కుదురు. రమణయ్య, దైవాలదిబ్బ గ్రామం, 47450, రూపాయిలు, ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ.. అనారోగ్యంతో బాధపడుతూ ఎంతో ఖర్చుతో కూడిన చికిత్స చేయించుకోవటం కోసం ఎమ్మెల్యేని సహాయం కోసం అడిగితే అడిగిన వెంటనే ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా తమకు ఆర్థిక సహాయం అందజేశారని వారు చేసిన సహాయం ఎప్పటికీ మర్చిపోమని ఈ సందర్భంగా సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలియజేశారు...

## వంశీ కృష్ణారెడ్డి కావ్య దంపతులు ఆధ్వర్యంలో అంజనేయస్వామికి ప్రత్యేక పూజలు



ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం శ్యామసుందరపురం కాలనీలోని కట్ట చివర ఉన్న అభయ అంజనేయ స్వామి ఆలయంలో ఆలయ నిర్వకులు శరవణ, బాలు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రత్యేక పూజలు నిరహించారు. అనంతరం కోటలోని వంశీ కృష్ణా రెడ్డి హొటల్



అధినేత దువ్వూరు వంశీకృష్ణా రెడ్డి కావ్య, దంపతుల కుమారుడు దువ్వూరు మహీధర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వారి కుటుంబ సభ్యులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు అన్న వితరణ కార్యక్రమానికి దాతలుగా వ్యవహారించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు శరవణ మాట్లాడుతూ.. వంశీకృష్ణారెడ్డి హొటల్ అధినేత దువ్వూరు వంశీకృష్ణారెడ్డి, కావ్య దంపతులు ప్రతి నెల స్వామివారికి ఉభయ దాతలుగా వ్యవహరిస్తూ సహాయ సహకారాలు అందిస్తున్నారని వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామి భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## తిరుమూరులో రైతులకు యూరియా పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండలం తిరుమూరు సచివాలయ పరిధిలోని రైతులకు యూరియా ఎరువును గురువారం పంపిణీ చేశారు. తెలుగు దేశం పార్టీ తిరుపతి జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి మరియు తిరుమూరు గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ కుంచం దయాకర్ రైతులకు స్వయంగా యూరియా సంచులను అందజేశారు. ఈ సందర్భంగా దయాకర్ మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడడం లక్ష్యం. గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ కృషితో నియోజకవర్గంలో యూరియా సమృద్ధిగా అందుబాటులో ఉంది. ప్రతి రైతుకు అవసరమైన మేరకు ఎరువు అందజేస్తున్నాము అని తెలిపారు.కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి వ్యవసాయ శాఖ సిబ్బంది వెంకటసుబ్బయ్య పలువురు రైతులు పాల్గొన్నారు.

## ప్రజలకు సురక్షిత త్రాగునీరు అందించడమే ఎమ్మెల్యే ఆశయం - బొజ్జల బృందమ్మ

ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు

తిరుపతి జిల్లా తొట్టంబేడు మండలం రౌతు సూరమాల గ్రామం నందు ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి పర్యటించినప్పుడు గ్రామ ప్రజల విజ్ఞప్తి మేరకు దాదాపు 5 లక్షల రూపాయలతొ ఆర్.వో ప్లాంట్ ను ఏర్పాటు చేశారు, ఈ రోజు నూతనంగా ఏర్పాటు చేసిన ఆర్.వో ప్లాంట్ ను ప్రారంభించిన బొజ్జల బృందమ్మ, బొజ్జల బృందమ్మ మాట్లాడుతూ..గతంలో బొజ్జల. గోపాలకృష్ణారెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేద ప్రజలకు మంచి నీటిని సరఫరా చేసే విధంగా ఎన్నో కార్యక్రమాలు చేశారని అదే విధంగా ఇప్పుడు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రజలకు ఏ కష్టం వచ్చినా ముందుంటారని ప్రతి ఇంటికి మంచి నీటిని అందించే లక్ష్యంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రావిళ్ల.మునిరజా నాయుడు, కొన్నలి.రమేష్, రామానాయుడు, ప్రతాప్ రెడ్డి, రత్నయ్య, సర్పంచ్ రాజా రెడ్డి, వేణు, తిరుపాల్, శ్రీను, సుమతి, కుమారి, మహిళలు, ప్రజలు పాల్గొన్నారు...



## ప్రకృతి వ్యవసాయ ఉత్పత్తుల విక్రయ కేంద్రాలు ప్రారంభం



నాగలాపురం ప్రజా భూమి ప్రతినిధి

నేషనల్ మిషన్ ఆఫ్ నాచురల్ ఫార్మింగ్ పథకాన్ని రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం అమల్లోకి తీసుకొచ్చింది. ఇందులో భాగంగా నాగలాపురం మండలంలో ప్రకృతి వ్యవసాయ విభాగం శుక్రవారం బి ఆర్ సి బయో రిసోర్స్ సెంటర్ల ను కృష్ణాపురం, వెల్లూరు, వేంబాకం, కడివేడు, ఎస్ ఎస్ పురం గ్రామాలలో ప్రారంభించింది. ప్రకృతి వ్యవసాయం ద్వారా రైతులు పండించే పంటలకు కావలసిన కషాయాలు, ద్రావణాలు తయారు చేసి రైతులు పండించే పంటలలో పురుగులు, తెగుళ్ల నివారణకు విక్రయించనున్నారు. ఈ దుకాణాలలో విక్రయించే కషాయాలు, ద్రావణాలు పంటలకు వాడితే నాణ్యమైన దిగుబడి, రసాయనాలు లేని పంట లభిస్తుందని వారు తెలిపారు. ఈ పంటలను ప్రజలు ఆహారంగా తీసుకోవడం వలన ప్రజలు ఆరోగ్యవంతంగా ఉంటారని తెలిపారు. ఈ పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ఘనంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ ఫౌండేషన్ డే ఉత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్

తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ 75వ వ్యవస్థాపక దినోత్సవాలు ఘనంగా జరుగాయి. శ్రీకాళహస్తిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల, ఆర్.పి.బి.ఎస్ ఉన్నత పాఠశాల, బాబుగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాల, తొండమనాడు జెడ్పీ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ విద్యార్థులు గౌరవ జెండా వందనం చేశారు. అనంతరం ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, మాట్లాడుతూ..చిన్నతనం నుండే విద్యార్థులు సేవా కార్యక్రమాలలో పాల్గొనాలని అందుకు భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ ఎంతగానో దోహదం చేస్తుందని చెప్పారు. విద్యార్థులు క్రమశిక్షణ, సేవా భావంతో మెలిగితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీదేవి, గైడ్ కెప్టన్లు పద్మావతి, మధుమతి, సరిత స్కౌట్ మాస్టర్లు వెంకటాద్రి, మహేంద్ర, జయసింహ, విద్యాసాగర్, చంద్ర, మణికంఠ తదితరులు పాల్గొన్నారు...

## నేడు నాగలాపురంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం- విద్యుత్ శాఖ ఏడి రమేష్ చంద్ర

నాగలాపురం,ప్రజా భూమి ప్రతినిధి



నాగలాపురం మండల కేంద్రంలోని 132 కేవీ విద్యుత్ సబ్స్టేషన్ పరిధిలోని సబ్ స్టేషన్ లలో మరమ్మత్తు పనులు చేయనున్నారు. ఇందుకోసం నాగలాపురం, బీర కుప్పం, సుబ్బానాయుడు కండిగ గ్రామాలలో ఉన్న సబ్ స్టేషన్ల పరిధిలో శనివారం ఉదయం 9:00 నుండి మధ్యాహ్నం ఒక గంట వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని నాగలాపురం ఏడి ఏ రమేష్ చంద్ర, ఏఈ పృధ్వి తెలిపారు. ఆయా సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల విద్యుత్ వినియోగదారులు, ప్రజలు తమ సిబ్బందికి సహకరించాలని వారు విజ్ఞప్తి చేశారు.

## తాహసిల్దార్ జయ జయ రావు ను సత్కరించిన కోట మీసేవ అసోసియేషన్



ప్రజాభూమి ప్రతినిధి – కోట

సైక్లోన్ మొంథా ఫైటర్ అవార్డును రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అందుకొన్న కోట మండల తహసీల్దార్ జయ జయ రావును కోట మీసేవ అసోసియేషన్ సభ్యులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శాలువా, పూల మాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మీ సేవ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ.. మొంథా తుఫాను సమయంలో తహసీల్దార్ జయ జయ రావు సేవలును గుర్తించి రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ తుఫాన్ ఫైటర్ గా అవార్డును అందించడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో కోట మండల మీ సేవ అసోసియేషన్ అధ్యక్షులు కంటేపల్లి శ్రీనివాసులు, సభ్యులు మట్టిగుంట సురేంద్రబాబు, సుధీర్, చింతల శీనయ్య, నిస్సార్ పాల్గొన్నారు...



## హాకీ క్రీడకు 100 ఏళ్లు

### -గూడూరులో హాకీ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో హాకీ క్రీడ ప్రారంభమై 100 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా..గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తన నివాసంలో హాకీ క్రీడాకారులతో కలిసి హాకీ క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీల్ కుమార్ మాట్లాడుతూ..హాకీ క్రీడ ద్వారా గూడూరు నుండి ఎంతో మంది మంచి స్థాయికి ఎదిగి గుర్తింపు పొందాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. హాకీ 100 సంవత్సరాల వార్షికోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది. నేటి యువ హాకీ క్రీడాకారులు బాగా రాణించి గూడూరుకు మంచి పేరు తీసుకురావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అబ్రహం, దీపు, తదితరులు పాల్గొన్నారు...



## గండి పడిన ఓలూరు రాయల చెరువును పరిశీలించిన జిల్లా కలెక్టర్

- ఇది ఒక పెద్ద విపత్తు ప్రతి బాధిత కుటుంబానికి విపత్తు నిర్వహణ నిధుల కింద తగిన పరిహారం అందజేస్తాం.
- గ్రామాలు మళ్లీ సాధారణ స్థితికి చేరుకునేలా అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేస్తున్నాయి

ప్రజాభూమి ప్రతినిధి – కె వి బి పురం:



కె వి బి పురం మండలం పాతపాలెం వద్ద గల ఓలూరు రాయల చెరువును పరిశీలించి, చెరువు గండి పడిన గల కారణాలను ఆరతీసినా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్. శుక్రవారం సత్యవేడు నియోజకవర్గంలోని కేవీబీపురం మండలం గండి పడిన ఓలూరు రాయల చెరువును ట్రైనింగ్ కలెక్టర్ సందీప్ రఘువాన్షి, కాళహస్తి ఆర్డిఓ భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్ శాఖ అధికారుల తో కలిసి పర్యటించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. కెవిబిపురం మండలంలోని ఓలూరు గ్రామ పరిధిలో ఉన్న రాయల చెరువు కట్ట తెగిపోవడంతో గ్రామాల వరకూ నీరు చేరి భారీ నష్టం జరిగింది. ఈ చెరువు పుత్తూరు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం నుంచి నీరు అందుకునే క్యాచ్మెంట్ ఏరియా కలిగి ఉంది, దాని నీటి నిల్వ సామర్థ్యం సుమారు 0.8 టి ఎం సి చెరువు కింద సుమారు 1200 ఎకరాల ఆయకట్టు ఉంది, ఇది నాలుగు గ్రామాలకు సాగునీరు అందిస్తుందని తెలిపారు. ఈ ప్రమాదం మట్టి బలహీనత వల్ల చోటు చేసుకుందన్నారు. చెరువు బండ్ కింద ఉన్న మట్టి బలహీనంగా ఉండటంతో గ్రాద్యువల్ సాయిల్ స్లిప్పేజ్ ఏర్పడి, నీరు బండ్‌పైకి చేరింది అని తెలిపారు. ఉదయం 5 గంటల సమయంలో చేపలు పడుతున్న గ్రామస్థులు నీటిలో బురద కలుస్తున్నట్లు గమనించి సర్పంచ్, ఉపసర్పంచ్‌లకు సమాచారం ఇచ్చారని. వారు 6.30 గంటల సమయంలో చేరుకునే సరికి నీరు బండ్ మీదుగా ప్రవహించడం ప్రారంభమైందన్నారు. వెంటనే ఇరిగేషన్ అధికారులు స్పందించి యంత్రాలు తెచ్చినా, నీటి ఫోర్స్ చాలా ఎక్కువగా ఉండటంతో కట్టను కాపాడలేకపోయారు. మొత్తం చెరువు కట్ట తెగిపోయి, నీరు కింద ఉన్న గ్రామాలపైకి ఉప్పెనలుగా వచ్చి చేరిందిన్నారు. ఈ ఘటనతో కలత్తూరు, పాతపాలెం, ఎస్.ఎల్.పురం, హరిజనవాడ గ్రామాలు తీవ్రంగా ప్రభావితమయ్యాయి. నీటి ప్రవాహం వల్ల మొత్తం నాలుగు గ్రామాలు బురదతో నిండిపోయాయిన్నారు. దేవుడి దయవల్ల ఎవరూ మృతి చెందలేదు. స్థానిక నాయకులు, పోలీసులు ముందుగానే ప్రజలను అప్రమత్తం చేశారన్నారు. అనేక గేదెలు, గొర్రెలు, మేకలు కొట్టుకుపోయాయని, కలత్తూరులో నీరు సుమారు 7 అడుగుల ఎత్తు వరకు చేరింది. ఇంట్లో ఫర్నిచర్, ఎలక్ట్రికల్ సామగ్రి, బట్టలు తడవడంతో పెద్ద నష్టం జరిగిందన్నారు. దాదాపు బైకులు మరియు కొన్ని ట్రాక్టర్లు నీటితో కొట్టుకుపోయాయని, ప్రధానంగా రబీ సీజన్‌లో వేసిన వేరుశనగ పంట పూర్తిగా నాశనం అయిందని తెలిపారు. ప్రమాదం జరిగిన వెంటనే పోలీస్ శాఖ, ఇరిగేషన్ అధికారులు, స్థానిక నాయకులు గ్రామాలను అలర్ట్ చేశారని, ప్రజలు మిద్దెల మీదకి, సురక్షిత ప్రదేశాలకు తరలించడం జరిగిందన్నారు. యుద్ధ ప్రాతిపదికను గ్రామాలలో వెంటనే శానిటేషన్ పనులు, రోడ్డు మరమ్మత్తులు చేపట్టడం జరిగిందన్నారు. ప్రభావిత గ్రామాల్లో రిలీఫ్ సెంటర్లు ఏర్పాటు చేసి, ప్రజలకు తాగునీరు, ఆహారం, అవసరమైన వస్తువులు అందించారని, జిల్లా పరిపాలన యంత్రాంగం మొత్తం ప్రాంతంలో శుభ్రపరిచే పనులు, చెత్త తొలగింపు, చర్యలు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ ఘటనను ప్రభుత్వం విపత్తుగా పరిగణించి నివేదికను స్వీకరించి కలెక్టర్ ఆధ్వర్యంలో నష్టాల అంచనా (ఎన్యూమరేషన్) పనులు ఇంటింటికీ జరుగుతున్నాయని, ప్రతి కుటుంబానికి పశువుల సంఖ్య, పంట నష్టం, గృహ సామాగ్రి నష్టం మొదలైన వివరాలను సేకరిస్తున్నారన్నారు.

## ఘనంగా వందేమాతరం జాతీయ గేయం 150 వ ఆవిర్భావ ఆలాపన వేడుకలు- మండల పరిషత్ కార్యాలయం

ప్రజాభూమి ప్రతినిధి,వాకాడు




వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శుక్రవారం నాడు జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరములు పూర్తి కాబడిన సందర్భముగా ప్రతి ఒక్కరు ఆ మధుర జాతీయ గేయాన్ని ఆలపించాలని ప్రభుత్వం వారు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి ఉన్నారు.ఈ సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం నందు కార్యాలయ పరిపాలనాధికారి సి.శ్రీనివాసులు అధ్యక్షతన వందేమాతరం జాతీయ గేయం ఆలపించడం జరిగింది.ఈ 150 వసంతాలు పూర్తికాబడిన సందర్భంగా వాకాడు మండలం లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థినిలు ఆ మధుర గేయాన్ని ఆలపించారు.అనంతరం కార్యాలయ పరిపాలన అధికారి శ్రీనివాసులు మాట్లాడుతూ ఈస్ట్ ఇండియా కంపెనీ ద్వారా మన భారతదేశంలో చొరబడి మన హక్కులను హరించి మనల్ని 200 సంవత్సరాలు పైగా పాలించారన్నారు అప్పట్లో మన స్వతంత్ర సమరయోధులు పోరాటానికి ఊతమిచ్చి వారి నరములలో జాతీయ వాదాన్ని నింపిన గొప్ప గేయంగా వందేమాతరం నిలిచింది అని అన్నారు.బంకించంద్ర ఛటర్జీ రచించిన ఈ వందేమాతరం గేయాన్ని ఆనందమఠ్ అనే నవల నుంచి సేకరించారని 1875వ సంవత్సరంలో దీన్ని రచించడం జరిగింది అన్నారు. 1896వ సంవత్సరం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ మీటింగ్లో దీన్ని మొట్టమొదటిసారిగా ఆలపించడం జరిగింది అని తెలియజేశారు.ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం వారు వందేమాతర గేయానికి 150వ వసంతాలు పూర్తికాబడిన సందర్భంగా ప్రతి ఒక్కరు జాతీయవాదాన్ని మదిలో నింపుకొని స్వతంత్ర సమరయోధులు మన కోసం తీసుకువచ్చిన స్వతంత్రాన్ని దేశ అభివృద్ధికై ప్రతి ఒక్కరు తమ వంతు కృషి చేస్తూ పనిచేయాలని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల తాసిల్దారు మహమ్మద్ ఇక్బాల్ మాట్లాడుతూ మన యొక్క చరిత్రను ఎప్పటికీ మర్చిపోకూడదని అప్పటి స్వతంత్ర సమరయోధులు త్యాగాలే ఈరోజు మనం అనుభవిస్తున్నటువంటి ఫలాలుగా చెప్పుకొచ్చారు.అదేవిధంగా ఎంఈఓ మరియు ఎస్.ఎ.ఎల్ సి.ఈ.ఎఫ్ హెచ్.యం పిడుగు ప్రవీణ్ మాట్లాడుతూ అప్పట్లో ఈస్ట్ ఇండియా కంపెనీ బ్రిటిష్ రాణి గురించి పొగుడుతూ పాడాలని బ్రిటిష్ వారు మన భారత దేశ ప్రజలను ఎంతగానో హింసించేవారు అని తెలియజేశారు వారికి వ్యతిరేకంగా బంకించంద్ర చటర్జీ మన దేశ చరిత్రను గొప్పగా వర్ణిస్తూ వందేమాతర గేయాన్ని రచించడం జరిగింది అని తెలిపారు.అనంతరం పరిపాలన అధికారి మరియు తాసిల్దారు వారు పాఠశాల విద్యార్థులకు పెన్నులు మరియు మిఠాయిలు పంచారు.ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి శ్రీనివాసులు తో పాటు మండల తాసిల్దార్ ఇక్బాల్ మరియు ఎంఈఓ నజీమ్ అలీ,ఎంఈఓ 2,ఏ.ఈ పి.ఆర్ కిరణ్ కుమార్, ఆర్.బ్ల్యూ.ఎస్ ఏ.ఈ సుమాంజలి,ఏ.పీ.ఓ విజయ కార్యాలయ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

### వందేమాతరం గీతం - 150వ వార్షికోత్సవం ఘనంగా

## జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం










ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు

తిరుపతి జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తిరుపతి పోలీస్ పరేడ్ గ్రౌండ్స్‌లో జరిగిన ఈ ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్, పోలీస్ సిబ్బందితో కలిసి వందేమాతరం గీతాన్ని ఆలపించారు. దేశభక్తి స్ఫూర్తితో నిండిన ఈ వేడుకలో పోలీసులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. వందేమాతరం కేవలం ఒక గీతం కాదు, అది మన తల్లి భారతమాత పట్ల ఉన్న భక్తి, గౌరవం, త్యాగం, దేశ సేవాస్ఫూర్తికి ప్రతీక. ఈ గీతం భారత స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచింది. ప్రతి భారతీయుని హృదయంలో వందేమాతరం అనే మాట భావోద్వేగ జ్వాలలా వెలిగిపోవాలి, అని పేర్కొన్నారు. దేశం కోసం, ప్రజల భద్రత కోసం పని చేయడం పోలీస్ సిబ్బందికి గర్వకారణమని ఇలాంటి సందర్భాలు దేశభక్తిని మరింత బలపరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు రవిమనోహరాచారి, శాంతి భద్రతలు, శ్రీనివాసులు, సాయుధ దళం, డీఎస్పీలు, సాయుధ దళం, చంద్రశేఖర్ అడ్మిన్, చిరంజీవి, హెూంగార్డ్స్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు...

## బాలుర ఉన్నత పాఠశాలలో 150వ వందేమాతరం గీతం జయంతి ఉత్సవాలు



ప్రజాభూమి ప్రతినిధి – సూళ్లూరుపేట టౌన్

తిరుపతి జిల్లా సూళ్లూరుపేట బాలుర ఉన్నత పాఠశాలలో 150వ వందేమాతరం గీతం జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఆనాటి బ్రిటిష్ హయాంలో భారతీయులను పెడుతున్న చిత్రహింసల్లో నుంచి పుట్టుకు వచ్చిందే ఈ వందేమాతరం గీతం. ఈ గీతం భారతీయుల గుండెల్లో నిలిచిపోయేలా వందేమాతరం అన్న నినాదంతో ఎంతో మంది స్వతంత్ర సమరయోధులు మన దేశ స్వతంత్రం కోసం ప్రాణాలు విడిచేటప్పుడు వందేమాతర గీతాన్ని ఆలపించారు. అంతటి గొప్ప వందేమాతరం గీతం 150వ జయంతి ఉత్సవాలు మన దేశ వ్యాప్తంగా జరుగుతున్న కార్యక్రమంలో భాగంగా ఈ రోజు ఉదయం 10 గంటలకు జూనియర్ కళాశాలలో మైదానంలో ఉపాధ్యాయులు విద్యార్థులు కలసి పూర్తిగా వందేమాతరం గీతాన్ని ఆలపించి స్వతంత్ర సమరయోధులను ఒక్కసారి అందర్నీ స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు, విద్యార్థులు ఉపాధ్యాయులు, పూర్వపు విద్యార్థులు మరియు పూర్వపు విద్యార్థుల సంఘం పాల్గొన్నారు...

# ఘనంగా భారత విజ్ఞాన పితామహుడు సివి రామన్ జయంతి

- వందేమాతరం పాట భారతీయులలో దేశభక్తి ఐక్యతను నింపిన గొప్ప గీతం
- సిద్ధార్థ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ అశోక్ రాజు






ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం పుత్తూరులోని సిద్ధార్థ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ, కళాశాలలో శుక్రవారం వందేమాతరం పాట 150 ఏళ్లు, భార త విజ్ఞాన పితామహుడు, నోబెల్ బహుమతి గ్రహీత సి.వి. రామన్ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిద్ధార్థ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డా. కె. అశోక్ రాజు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ వందేమాతరం పాట భారతీయులలో దేశభక్తిని, ఐక్యతను నింపిన గొప్ప గీతం. ఇది మన స్వాతంత్ర్య ఉద్యమానికి ప్రేరణగా నిలిచిందన్నారు . 150 ఏళ్ల తర్వాత కూడా ఈ గీతం మనలో అదే దేశభక్తిని నింపుతుందన్నారు. విజ్ఞాన శాస్త్రంలో సి.వి. రామన్ కృషి భారత యువతకు స్ఫూర్తి అని ఆయన చూపిన మార్గంలో నడిచి, పరిశోధన, సాంకేతికతలో భారత్‌ను మరింత ముందుకు తీసుకెళ్లడం ప్రతి విద్యార్థి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ డా. బి. మధు, డా. ఎం. జనార్ధన్ రాజు, విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని వందేమాతరం గీతాన్ని సమూహంగా ఆలపించారు, సి.వి. రామన్, బంకిమ్ చంద్ర చట్టర్జీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

# పడి..పోతేనే.. పట్టించుకుంటరా..?

## - కల్వర్టును పునరుద్ధరించండి మహాప్రభో! ప్రజల వేడుకోలు

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కోట ఆర్టీసీ నుండి క్రాస్ రోడ్డు వరకు సుమారు రూ.2 కోట్లతో రోడ్డు నిర్మాణం చేపట్టి అర్ధాంతరంగా పనులు నిలిపి వేసిన సంగతి తెలిసిందే. ఆర్టీసీ నుండి ముత్తూట్ ఫైనాన్స్ వరకు సీసీ రోడ్డు. అక్కడ నుండి క్రాస్ రోడ్డు వరకు బీటీ రోడ్డు వేస్తామని పనులు మొదలు పెట్టారు. ఆర్టీసీ – ముత్తూట్ ఫైనాన్స్ కు మధ్యలో ఎన్సీఆర్ నగర్ ప్రాంతంలోనికి వెళ్లే మలుపు సమీపంలో ఉన్న పాత కల్వర్టును పునరుద్ధరణ చేయకుండా వదలివేసారు. కల్వర్టు పై రోడ్డు నిర్మించకుండా అటు ఇటు రోడ్డు నిర్మాణం పూర్తి చేయడంతో కల్వర్టు వద్ద హెచ్చు తగ్గులు ఏర్పడ్డాయి. రోడ్డు వెడల్పు కంటే కల్వర్టు వెడల్పు తక్కువ కావడంతో కల్వర్టు వద్ద రోడ్డు కుంచించుకుపోయి తరచూ ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడుతోంది. కల్వర్టు ఎత్తును కొంత మేర పెంచే ప్రయత్నంలో తాత్కాలికంగా సిమెంట్, గులకరాళ్ల మిశ్రమం వేసి చేతులు దులుపుకున్నారు. కాలక్రమంలో గుంతలు ఏర్పడ్డాయి. మళ్ళీ కల్వర్టు క్రుంగింది. దీంతో ప్రయాణికులు ఒక్కసారిగా నడుములు విరిగేంతలా కుదుపులకు లోనవుతున్నారు. రోడ్డు నిర్మాణం జరిగి ఆరు నెలలు కూడా కాకమునుపే కల్వర్టు వద్ద గుంతలు ఏర్పడి వాహనాల రాకపోకలకు ఏ మాత్రం అనువుగా లేదు. కోట పట్టణంలో ఇదే ప్రధాన రహదారి కావడంతో నిత్యం స్కూల్ బస్ లు, వందలాది ద్విచక్ర వాహనాలు, ఆటోలు, కార్లు, భారీ వాహనాలు నిత్యం ఈ రోడ్డు మీదుగా



ప్రయాణం సాగిస్తుంటాయి. అత్యవసర సమయాల్లో 108 –అంబులెన్సులు, ఫైర్ ఇంజన్ వాహనాలు కూడా ఆగి వెళ్లేంతగా కల్వర్టు ఉపరితలం ఉండడంతో రోజూ నరకమే.. గతంలో ప్రజా ప్రతినిధులు, అధికార పార్టీ నాయకులు ఇక్కడి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. కాలం గడుస్తున్నా నూతనంగా కల్వర్టు నిర్మాణం జరగలేదు. సరికదా కల్వర్టుకు రక్షణ గోడలు కూడా ఏర్పాటు చేయలేదు. ఇదింకా ప్రమాదకరం.. ఏమాత్రం ఆదమరచినా నేరుగా కాలువలోకే అన్నట్టు ఇక్కడ ప్రమాదకర పరిస్థితులు ఏర్పడ్డాయి. నూతనంగా కల్వర్టు నిర్మించాలంటే ప్రత్యేకంగా నిధులు మంజూరు కావాల్సిందేనని అధికారులు తేల్చేశారు. కల్వర్టు వద్ద రక్షణ గోడలు లేకపోవడంతో ఏ క్షణం ఏం ప్రమాదం జరుగుతుందోనన్న పరిస్థితులు నెలకొన్నాయి...

# ముందు వచ్చిన వారికి ముందు ప్రాతిపదికన ఆన్ లైన్ లో అంగప్రదక్షిణం టోకెన్లు కేటాయింపు

- శ్రీవారి దర్శనానికి దళారులను నమ్మి మోసపోవద్దు
- ఈ నెల 27వ తేదీన అమరావతిలోని ఎస్వీ ఆలయం విస్తరణ పనులు
- శ్రీ పద్మావతీ అమ్మవారి బ్రహ్మోత్సవాలకు పటిష్ట ఏర్పాట్లు
- డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో ఈవో అనిల్ కుమార్ సింఘాల్



ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

శ్రీవారి భక్తుల విజ్ఞప్తి మేరకు అంగప్రదక్షిణం టోకెన్ల జారీ కొరకు గతంలో ఉన్న డిప్ విధానం కాకుండా ఆన్‌లైన్ లో ముందు వచ్చిన వారికి ముందు అను పద్ధతిలో వచ్చే ఫిబ్రవరి నుండి ఆన్‌లైన్ కోటా విడుదల చేయనున్నట్లు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ చెప్పారు. తిరుమలలోని అన్నమయ్య భవనంలో శుక్రవారం జరిగిన డయల్ యువర్ ఈవో కార్యక్రమంలో టీటీడీ ఈవో అనిల్‌కుమార్ సింఘాల్ భక్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఆ తరువాత మీడియాతో మాట్లాడుతూ తిరుచానూరులోని శ్రీపద్మావతి అమ్మవారి ఆలయంలో నవంబరు 17 నుండి 25వ తేదీ వరకు కార్తీక బ్రహ్మోత్సవాలు వైభవంగా నిర్వహిస్తాం. భక్తుల సౌకర్యార్థం దాదాపు రూ.25 కోట్లతో తిరుమలలోని ఆళ్వార్ ట్యాంక్ గెస్ట్ హౌస్ నుండి గోగర్భం డ్యాం సర్కిల్ వరకు శాశ్వత ఆశ్రయం, క్యూ లైన్లు, స్టీల్ ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, టాయిలెట్లు నిర్మించేందుకు నిర్ణయం తీసుకున్నాం అని తెలిపారు. భక్తుల సూచనలు మేరకు శ్రీవారి దర్శనాలకు సంబంధించి శ్రీవాణి, ఇతర దర్శన టోకెన్లు జారీ చేసే విధానంపై పరిశీలించి నివేదిక సమర్పించేందుకు టీటీడీ బోర్డు ఒక కమిటీని ఏర్పాటు చేసింది. కమిటీ నివేదిక ఆధారంగా తదుపరి చర్యలు తీసుకుంటాం అన్నారు. రాష్ట్రంలోని వెనుకబడిన ప్రాంతాలలో రూ.750 కోట్ల శ్రీవాణి ట్రస్ట్ నిధులతో 5 వేల భజన మందిరాలు నిర్మాణం. తిరుమల అటవీ ప్రాంతంలో రానున్న 10 సంవత్సరాలలో జీవవైవిద్యాన్ని కాపాడేందుకు, పచ్చదనాన్ని పెంపొందించేందుకు టీటీడీ బోర్డు నిర్ణయం. టిటిడి ఆలయాలలోని ఆయా ప్రాంతాలలో భక్తుల రద్దీకి తగ్గట్లుగా అన్నప్రసాదాలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నాం అని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలోని వెంకటపాలెంలో గల శ్రీవేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ఆలయ ప్రాకారము, కల్యాణోత్సవ మండపం, రాజగోపురం తదితర అభివృద్ధి పనులు ఈనెల 27వ తేదీ నుండి ప్రారంభమవుతాయి. శ్రీవారి దర్శనానికి దళారులను నమ్మి మోసపోయినట్లు ఇటీవల హైదరాబాద్‌కు చెందిన కొందరు భక్తులు ఫిర్యాదు చేయడం జరిగింది. ఇలాంటి ఫిర్యాదులు తరచు వస్తున్నాయి. కావున భక్తులు శ్రీవారి దర్శనానికి దళారుల మాటలు విని మోసపోవద్దని, ఆన్‌లైన్ ద్వారానే దర్శన టోకెన్లు పొందాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఈవో సిహెచ్ వెంకయ్య చౌదరి, జేఈవో వి. వీరబ్రహ్మం, సివిఎస్వో కే.వి.మురళీకృష్ణ, సిఇ టి.వి. సత్యనారాయణ ఇతర విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# కె వి బి పురం మండలం పాతపాలెం వద్ద గల ఓలూరు రాయల చెరువుకు గండి పడి ముంపుకు గురైన ప్రాంతాలను సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి పరిశీలించిన జిల్లా కలెక్టర్

**- గ్రామ ప్రజలు ఎవ్వరు అధైర్య పడొద్దు - ప్రభుత్వం అన్ని విధాలుగా గ్రామ ప్రజలకు అండగా నిలిచి సహాయ సహకారాలు అందిస్తుంది - రెండు రోజుల్లో మొత్తం ఊరంతా శుభ్రం చేసి, వీధి దీపాలను ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరిస్థాం - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వరు**

ప్రజా భూమి ప్రతినిధి కెవిబిపురం : గ్రామ ప్రజలు ఎవరూ అధైర్యపడొద్దని, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం కె వి బి పురం మండలం పాతపాలెం వద్ద గల ఓలూరు రాయల చెరువుకు గండి పడి ముంపుకు గురైన గ్రామాలను ప్రాంతాలను సత్యవేడు ఎమ్మెల్యే ఆదిమూలం, శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జలసుధీర్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, శ్రీకాళహస్తి ఆర్ డి ఓ. భాను ప్రకాష్ రెడ్డి, ఇరిగేషన్, రెవెన్యూ, పంచాయతీ శాఖ అధికారుల తో కలిసి జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరూ అధైర్యపడొద్దని, ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని రెండు రోజుల్లో మొత్తం ఊరంతా శుభ్రం చేసి, వీధి దీపాలను ఏర్పాటుచేసి విద్యుత్ సరఫరా పునరుద్ధరించడం జరుగుతుందని తెలిపారు. ఇళ్ళు తడిగా ఉన్నందున విద్యుత్ సరఫరా కష్టం కనుక జాగ్రత్తగా, రెండు రోజుల తర్వాత మాత్రమే ఇస్తామని, అంతవరకు ప్రభుత్వం భోజనం, నీటి సదుపాయాలు, అవసరమైన దుప్పట్లు అందిస్తుందని చెప్పారు. తాత్కాలికంగా ప్రజలకు స్థానిక పాఠశాలలో పునరావాసంతో ఆటు అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. నీటితో మునిగిన క్లీనింగ్ సహాయంలో భాగంగా ప్రతి ఇంటికి రూ.10,000





చొప్పున నష్టపరిహారం ప్రభుత్వం ద్వారా ఇవ్వనున్నట్టు తెలిపారు. పశువులు చనిపోతే కూడా మేక, గొర్రెకు రూ.7,500, ఆవుకు రూ.40,000, ఒక గేదెకు రూ.50,000 చొప్పున పరిహారం అందిస్తామని తెలిపారు. అదనంగా ప్రతి కుటుంబానికి 25 కిలోల బియ్యం, నిత్యావసర వస్తువులు, 3,000 వంట సామానుల కోసం అందజేస్తామని పేర్కొన్నారు. ఇంటి స్థలాలు కోల్పోయిన వారికి కొత్త స్థలాలు కేటాయించి, ఇళ్ళు మంజూరు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. మీ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా అయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. ముఖ్యమం త్రి సూచనలతో ప్రభుత్వం వేగంగా సహాయక చర్యలు చేపడుతోందని, ఎవరూ నిరాశ చెందవద్దని, ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన నిలుస్తుందని హామీ ఇచ్చారు. గ్రామంలోని ప్రజలకు నిత్యవసర సరుకులైన 25 కేజీల బియ్యం, కేజీ కందిపప్పు, కేజీ చక్కర, లీటర్ వంటనూనె, కేజీ ఉల్లిగడ్డలు, కేజీ చక్కర, రూ. 3 వేల రూపాయలు, దుప్పట్లును సత్యవేడు, శ్రీకాళహస్తి ఎమ్మెల్యేలతో కలిసి జిల్లా కలెక్టర్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎస్సీ రాధాకృష్ణ, జిల్లా పంచాయతీ అధికారి సుశీల దేవి, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, మెప్మా పీడీ శ్రీనివాస ప్రసాద్, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి శేషాచలం రాజు, విద్యుత్ శాఖ ఎస్ ఈ చంద్రశేఖర రావు, సంబంధిత శాఖ మండల అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థ సేవకు డిఇఓ ప్రశంస




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తిలో గత 30 సంవత్సరాలుగా శ్రీకాళహస్తిలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థలో వందలాది మంది విద్యార్థినీ విద్యార్థులను చేర్పించి వారిని సమాజిక సేవా కార్యక్రమాలలో భాగస్వామ్యం చేస్తూ నిస్వార్థంగా సేవలు అందిస్తున్న జిల్లా రోవర్ కార్యాలయ కమీషనర్ టి.రమేష్ బాబును జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ ప్రశంసించారు. తిరుచానూరు జెడ్పీ ఉన్నత పాఠశాలలో భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 75వ ఫౌండేషన్ డే ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చీఫ్ కమీషనర్, జిల్లా విద్యాశాఖాధికారి కె.వి.ఎన్. కుమార్ పాల్గొన్నారు...

# శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో వందేమాతరం 150వ జయంతి వేడుకలు





ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్ తిరుపతి జిల్లా గూడూరు నందు శ్రీ సరస్వతీ శిశు మందిరం పాఠశాలలో వందేమాతరం 150వ సంవత్సరం పాఠశాల కార్యదర్శి మరియు తిరుపతి జిల్లా టెన్నికాయెట్ అసోసియేషన్ అధ్యక్షుడు డాక్టర్ బండి శ్యాంసుందరరావు మయూరి శ్యామ్ యాదవ్ మాట్లాడుతూ.. విద్యార్థులకు వందేమాతరం ఉద్యమం గురించి మరియు ప్రతి ఒక్కరూ దేశభక్తిని చిన్నప్పుడు నుంచే పెంపొందించుకోవాలని తెలిపారు. సంచాలిత సమితి సహకారదర్శి యస్వి.యల్ ప్రసాద్ మాట్లాడుతూ..వందేమాతరం ఉద్యమంలో ప్రాణ త్యాగం చేసిన వీరులను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ గూడూరు నగరం ప్రచారక్ వరదా రెడ్డి, ప్రధానచార్యులు, వి.రంగనాయకులు ఉపాధ్యాయ, ఉపాధ్యాయునులు మరియు విద్యార్థి విద్యార్థినులు పాల్గొని వందేమాతరం గీతం ఆలపించి విజయవంతం చేశారు...

# శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శాస్త్రీయంగా ముగిసిన చండీయాగం



ప్రజాభూమిప్రతినిధి – తిరుపతి(తిరుమల)

తిరుపతి శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో శ్రీ కామాక్షి అమ్మవారి హోమం (చండీ యాగం) శుక్రవారం వైభవంగా ముగిసింది. నెల రోజుల పాటు జరుగుతున్న హోమ మహోత్సవాల్లో భాగంగా అక్టోబర్ 30 నుండి నవంబర్ 07వ తేదీ వరకు చండీయాగం నిర్వహించారు. ఇందులో భాగంగా యాగశాలలో ఉదయం 8 నుండి 11 గంటల వరకు చండీ యాగం సమాప్తి, మహాపూర్ణాహుతి, కలశ ఉద్వాసన, మహాభిషేకం, అమ్మవారి మూలవర్లకు కలశాభిషేకం, అలంకరణ, నివేదన మరియు హారతి నిర్వహించారు. సాయంత్రం 6 నుండి 8 గంటల వరకు శ్రీ కపిలేశ్వరస్వామివారి కలశస్థాపన, పూజ, జపం, హోమం, నివేదన, హారతి నిర్వహిస్తారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో నాగరత్న, సూపరింటెండెంట్ కె.పి. చంద్రశేఖర్, ఆలయ అర్చకులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

**నవంబరు 08 నుండి రుద్ర హోమం**

శ్రీ కపిలేశ్వరస్వామివారి ఆలయంలో నవంబరు 08 నుండి 18వ తేదీ వరకు 11 రోజుల పాటు శ్రీ కపిలేశ్వరస్వామివారి హోమం (రుద్ర హోమం ) జరుగనుంది. గృహస్తులు రూ.500/– చెల్లించి టికెట్ కొనుగోలు చేసి ఒక రోజు హోమంలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక ఉత్తరీయం, ఒక రవికె, అన్నప్రసాదం అందజేస్తారు.

# మిట్టూరులో "భేటీ బచావో బేటి పడావో " కార్యక్రమం



ప్రజా భూమి ప్రతి ,రామచంద్రాపురం రామచంద్రపురం మండలంలోని మిట్టూరు గ్రామంలో మిషన్ శక్తి – సంబల్ కార్యక్రమంలో భాగంగా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భేటీ బచావో... బేటి పడావో చేపట్టారు. మిట్టూరు గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో మండల ఎంఈఓ మార్కొండ నాయుడు ఆధ్వర్యంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ కే. మనీలా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల బాలికలకు, పిల్లల అక్రమ రవాణా, బాల కార్మిక వ్యవస్థ, బాల్య వివాహాల నిషేధం పై ప్రతి ఒక్కరూ అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో, పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, అరుణ, లక్ష్మీనారాయణ, అంగన్వాడీ కార్యకర్త వాణి, చెంచమ్మ, గీత బాల బాలికలు పాల్గొన్నారు.



## కోట్లమంది భారతీయుల్ని కలిపి ఉంచుతున్న సూత్రం వందేమాతరం

### రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్

మలికిపురం ప్రజాభూమి ప్రతినిధి.




140 కోట్లమంది భారతీయుల్ని కలిపి ఉంచుతున్న సూత్రం వందేమాతరం అనే పదం అని రాజోలు శాసన సభ్యులు దేవ వరప్రసాద్ తెలిపారు. స్థానిక ఏ ఎఫ్ డి టి విద్యాసంస్థల ఆధ్వర్యంలో జరిగిన వందేమాతరం గీతం 150 వసంతాల వేడుక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మూడు విద్యా సంస్థల విద్యార్థులు, అధ్యాపకులను ఉద్దేశించి ప్రసంగించారు. ప్రపంచంలోనే అత్యంత బలమైన బ్రిటిష్ ప్రభుత్వానికి ఎదురొడ్డిన స్వాతంత్య్ర పోరాటయోధులకు వందేమాతరం అనే ఒక్క పదమే అంతులేని స్ఫూర్తిని కలిగించినదని ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులు, అధ్యాపకులు, అతిథులు కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. యం.పి.పి. మేడిచర్ల సత్యవాణి రాము, మాజీ శాసనసభ్యులు అయ్యాజీ వేమా, ఏ ఎఫ్ డి టి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ రుద్రరాజు పద్మరాజు, కరెస్పాండెంట్ మంగెన వెంకట సత్యనారాయణ మూర్తి, ప్రిన్సిపాళ్ళు ఆనంద మహని, ఆర్. వీ. రామరాజు, పీ. శ్రీనివాస రాజు, సీనియర్ అధ్యాపకులు నక్కా రమేష్ బాబు, చిట్టాల సత్యనారాయణ, పీ. సూర్యనారాయణ రాజు, పీ. డీ. కే. ప్రసాద్ మొదలుగువారు పాల్గొన్నారు.

## శభాష్ కైవల్య

### వ్యోమగామి శిక్షణకు నిడదవోలు యువతి కైవల్య రెడ్డి ఎంపికపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం

### కైవల్య రెడ్డికి మంత్రి దుర్గేష్ అభినందనలు





నిడదవోలు ప్రజా భూమి ప్రతినిధి

అమెరికాలో ప్రతిష్టాత్మక వ్యోమగామి శిక్షణకు తూర్పుగోదావరి జిల్లా నిడదవోలుకు చెందిన కుంచల కైవల్య రెడ్డి ఎంపికపై మంత్రి కందుల దుర్గేష్ హర్షం వ్యక్తం చేశారు. అంతరిక్షంలోకి అడుగుపెట్టే తన కలను సాకారం చేసుకునే దిశగా కీలక మైలురాయిని దాటిందని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాల అధిరోహించాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు. ఏపీకి చెందిన నిడదవోలు యువతి అరుదైన ఘనతను సొంతం చేసుకోవడం రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. ఫ్లోరిడాలోని 'టైటాన్స్ స్పేస్ ఇండస్ట్రీస్' ఆధ్వర్యంలో జరిగే ఈ శిక్షణ కోసం ప్రపంచవ్యాప్తంగా 36 దేశాల నుంచి వేలాది మంది పోటీ పడగా, కేవలం 150 మంది మాత్రమే అర్హత సాధించారని వారిలో కైవల్య రెడ్డి ఒకరిగా నిలవడం విశేషమని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. ఈ సందర్భంగా కైవల్య రెడ్డికి మంత్రి కందుల దుర్గేష్ అభినందనలు తెలిపారు.కైవల్య సాధించిన విజయాలను, వచ్చిన అవార్డులను మంత్రి దుర్గేష్ గతంలోనే ఒక పర్యాయం నిడదవోలు క్యాంప్ ఆఫీసులో పరిశీలించారు.చిన్న వయస్సులోనే ప్రతిభ చాటుకొని పదుల సంఖ్యలో రికార్డులు సాధించడం ఆనందంగా ఉందన్నారు. అంతరిక్ష పరిశోధన రంగంలో ఏపీ తరఫున చిన్నప్రాయంలోనే గుర్తింపు తెచ్చుకున్న చిన్నారిని అభినందిస్తూనే వ్యోమగామి కావాలన్న చిన్నారి కల నెరవేరాలని మంత్రి దుర్గేష్ ఆకాంక్షించారు.

## అగ్ని బాధితులకు టార్పాలిన్స్, బకెట్లు ఏ ఎస్ డి ఎస్ వితరణ

ప్రజాభూమి, ప్రతినిధి, వి.ఆర్.పురం.



మండలంలోని సీతంపేట గ్రామానికి చెందిన ముత్యాల జయలక్ష్మి, కోట్ల రమణయ్య లకు చెందిన ఇళ్లు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా గత బుధవారం అగ్ని ప్రమాదానికి గురై పూర్తిగా దగ్ధమయ్యాయి. ఏ ఎస్ డి ఎస్ సంస్థ నుంచి 2 టార్పాలిన్స్, 2 బకెట్స్ %దం% మగ్స్, 2 మ్యాట్స్, బెడ్ షీట్స్ బాధితులకు శుక్రవారం వితరణగా అందించారు. ఈ కార్యక్రమంలోని ప్రజా ప్రతినిధులు టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు బొర్రా నరేష్ కుమార్, పార్టీ సీనియర్ నాయకులు పాయం రామారావు, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు పులి సాహెబ్, మాజీ సొసైటీ చైర్మన్ ముత్యాల చంద్రశేఖర్, టీడీపి పార్టీ కన్వీనర్ ముత్యాల అప్పాజీ, ఏ ఎస్ డి ఎస్ సంస్థ సిబ్బంది దివ్యాంగుల కోఆర్డినేటర్ నెరుపాటి రవి, రేఖపల్లి క్లస్టర్ కోఆర్డినేటర్ కొవ్వాసి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద స్కూల్లో వందేమాతరం ఉత్సవం.

రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.

రామచంద్రపురం పట్టణంలో గల శ్రీ వివేకానంద స్కూల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సి హెచ్ శైలూషా ఆధ్వర్యంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాస్ అధ్యక్షతన వందేమాతరం గీతం 150 సంవత్సరాల ఉత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు మాట్లాడుతూ భారత దేశ సమైక్యతకు వందేమాతరం గీతం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.స్కూల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శైలూషా మాట్లాడుతూ వందేమాతర పూర్తి గీతాన్ని ప్రతి విద్యార్థి నేర్చుకొని పాడాలనీ అఖండ భారతదేశ చరిత్రలో వందేమాతర గీతం ప్రాముఖ్యత గురించి ఈసందర్భంగా స్కూలు విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు, జిల్లా స్వచ్ఛ భారత్ కన్వీనర్ సలాది సతీష్ నాయుడు, స్కూల్ యాజమాన్యం,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




## వందేమాతరం గేయం 150 ఏళ్ల స్ఫూర్తి, భావి తరాలకు మార్గదర్శి

### వందేమాతరం స్ఫూర్తిని భావి తరాలకు అందించడం మన బాధ్యత

### కలెక్టర్ కీర్తి చేకూరి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

జిల్లా కలెక్టరేట్‌లో వందేమాతరం 150 ఏళ్ల సంస్మరణోత్సవ సందర్భాన్ని పురస్కరించుకుని గేయ ఆలాపన ఘనంగా నిర్వహించారు. జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి ముఖ్యప్రస్తావనతో హాజరై, వందేమాతరం గీతం యువత, విద్యార్థులు మరియు ప్రజల్లో దేశభక్తి, ఏకత్వం, త్యాగస్ఫూర్తిని నింపే ప్రధానతను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ వందేమాతరం కేవలం గీతం కాదు భారతీయుల అస్మిత గౌరవం అభిమానం ఏకత్వానికి ప్రతీక అన్నారు. ప్రతి ఒక్కరు ఈ పవిత్ర గీతాన్ని ఆలపిస్తూ స్వాతంత్య్ర వీరుల త్యాగాలను స్మరించుకోవాలని, దేశ ప్రధాని నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారిక. విధి నిర్వహణలో నిబద్ధతతో సమయపూర్వకంగా ప్రతి కార్యక్రమాన్ని సాఫీగా నిర్వహించడం అత్యంత కీలకం అన్నారు.జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది మరియు జిల్లా ప్రజలు కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యార్థులతో ముఖాముఖి సమావేశంలో కలెక్టర్ మరియు జాయింట్ కలెక్టర్, స్వాతంత్య్ర పోరాటానికి ప్రేరణ ఇచ్చిన వందేమాతరం గీతం ప్రాముఖ్యతను పంచుకున్నారు. నాడు పరిస్థితులు భిన్నంగా ఉండేవి, జైలు శిక్ష విధించబడింది, నేడు స్వేచ్ఛగా గీతం ఆలపిస్తున్నాం అని, ప్రతీ యువతికీ ఈ స్ఫూర్తి దేశ నిర్మాణంలో భాగస్వామ్యం అవ్వాలని పిలుపు ఇచ్చారు.

**విద్యార్థులతో ముఖాముఖి, స్వాతంత్య్ర పోరాట స్ఫూర్తి పంచుకున్న కలెక్టర్, జేసి**

కార్యక్రమం ద్వారా ప్రజలకు వందేమాతరం గీతం పవిత్రత, దేశభక్తి మరియు సమరస్ఫూర్తిని అనుభూతి పరచే కార్యక్రమం ఏర్పాటు చేయడం ద్వారా దేశ ప్రజలకు వందేమాతరం గీతం పవిత్రత, దేశభక్తి మరియు సమరస్ఫూర్తిని అనుభూతి పరచడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె. ఎన్. జ్యోతి, జిల్లా బిసి సంక్షేమ అధికారి బి. శశాంక్, వైస్ ప్రిన్సిపాల్ వి గీతా, టిజిటి ఉమ, గిరిజన సంక్షేమ వసతి గృహ ఉపాధ్యాయులు కె వెంకట లక్ష్మి, బి. సత్య ప్రియ, గిరిజన, సాంఘిక సంక్షేమ, బిసి వసతి గృహాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## జగ్గంపేట బ్లాక్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు, కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం మహోత్సవం

### ముఖ్యఅతిథిలుగా హాజరైన జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్.

జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి.



జగ్గంపేట గోకవరం రోడ్డులోని కాపు సామాజిక భవనంలో జగ్గంపేట బ్లాక్ వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ (ఆత్మ) కమిటీ చైర్మన్ పైడిపాల సూరిబాబు,24 మంది కమిటీ సభ్యులు ప్రమాణస్వీకారం మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ, ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ, జిల్లా టిడిపి అధ్యక్షులు, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా జగ్గంపేట వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు జి శ్రీనివాస్ చైర్మన్ పైడిపాల సూరిబాబు, 24 మంది కమిటీ సభ్యుల తో ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం నూతన చైర్మన్ పైడిపాల సూరిబాబును, 24 మంది కమిటీ సభ్యులను ఎమ్మెల్యేలు నెహ్రూ, సత్యప్రభ, నవీన్ ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు. మరో విశిష్ట అతిథిగా జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గం లోని జగ్గంపేట, గండేపల్లి, ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం, ప్రత్తిపాడు మండలాలకు సంబంధించి ఆత్మ కమిటీ కి నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఆత్మ కమిటీ చైర్మన్ సూరిబాబు , సభ్యులు కలిసి రైతులకు అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తూ ఆత్మ కమిటీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల మాట్లాడుతూ నూతన చైర్మన్ సూరిబాబు ఆత్మ కమిటీని సమర్థవంతంగా నిర్వహించగలరని ఆయన గతంలో క్లస్టర్ ఇంచార్జిగా మంచి పనితనం కనబరిచారని ఆ నమ్మకంతో ఈరోజు చైర్మన్ గా నియమించమని అన్నారు. వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ నూతన కమిటీ ఆధ్వర్యంలో ఐదు డిపార్ట్మెంట్లు మీ సంస్థకు అనుబంధ సంస్థలు గా పని చేస్తాయని ఆ సంస్థల ద్వారా మీరు రైతులకు అన్ని రకాల ఆధునిక వ్యవసాయ పద్ధతులు, భూసార పరీక్షలు, లాభసాటి వ్యవసాయం కావలసిన అన్ని రకాల యాజమాన్య పద్ధతుల ద్వారా రైతులకు మేలు చేసే విధంగా పనిచేయాలని ప్రతి నెల సమావేశం ఏర్పాటు చేసుకుని రైతులకు అన్నివేళలా అందుబాటులో ఉండే విధంగా పనిచేయాలని అన్నారు. కూటమి ప్రభుత్వం పనిచేసే ప్రభుత్వాన్ని దానికి ఉదాహరణ మొంతా తుఫాన్ భారీ నష్టం నుండి రైతులను, ప్రజలను, కాపాడడమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో అడపా భరత్, కొమ్ముల కన్నబాబు, ఎన్నీఎస్ అప్పలరాజు, కోర్పు లచ్చయ్య దొర, జీవి మణి బాబు, కొత్త కొండబాబు, తోట రవి, పోతుల మోహనరావు, వీరం రెడ్డి కాశి బాబు, పిల్ల చంటిబాబు, కుంచే రాజా, అడబాల భాస్కర్ రావు, జంపన సీతారామచంద్ర వర్మ , అడబాల వెంకటేశ్వరరావు, యాళ్ల జగదీష్ , జ్యోతుల పెద్దబాబు, కందుల చిట్టిబాబు, కత్తిపూడి బాబీ,జగ్గంపేట నియోజకవర్గం, ప్రత్తిపాడు నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు అభిమానులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## హాసన్ బాదలో ధ్వజస్తంభం పునః ప్రతిష్ట: భారిగా తరలివచ్చిన భక్తులు





రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి

డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం హసనబాద గ్రామంలో వేంచేసియున్న శ్రీమాణిక్యాంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి ఆలయంలో అర్చకులు ఉండి అక్కయ్యశర్మ , వీరభద్రశర్మ, వేద పండితుల బ్రహ్మత్వంలో దాత సత్తి సుబ్బారెడ్డి సీతారత్నం దంపతులచే ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కార్యక్రమం అత్యంత వైభవముగా జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వి.సత్యనారాయణ సహాయ కమిషనర్ కోనసీమ జిల్లా దేవాదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ వి.సత్యనారాయణ ధ్వజస్తంభ దాత సత్తి సుబ్బారెడ్డి సీతారత్నం దంపతులు వారి కుమారులు, ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు,మాజీ జడ్పీటీసి వైస్ చైర్మన్ శ్రీ చింతపల్లి వీరభద్రరావు హసనబాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు, చింతపల్లి నాగ సత్య సూర్య శివప్రసాద్,గ్రామ వార్డు మెంబర్లు ఎంపీటీసీలు గ్రామ పెద్దలు,కే.గంగవరం గ్రూపు దేవాలయాల అధికారి,సిబ్బంది వి.బాలకృష్ణ విశేషంగా భక్తులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని కార్యనిర్వహణాధికారి యాళ్ళ సత్యనారాయణ పర్యవేక్షించారు.

## బంకిం చంద్ర చటర్జీ చిత్ర పటానికి పూలమాలతో సత్కారం

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





మండలంలోని సోములగూడెం గ్రామంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికొన్నత పాఠశాల ఆవరణలో మరియు మూడు రాష్ట్రాల కూడలిలో బంకిం చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం, 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భముగా ముందుగా స్కూలు యాజమాన్యం ఆయన చిత్రపటానికి పూలమాలతో శుక్రవారం సత్కరించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన పలువురు మాట్లాడుతూ, వందేమాతరం గేయం 1870 దశకంలో బంకిం చంద్ర చటర్జీ రచించిన దీన్ని ఆయన 1882లో ప్రచురించిన ఆనందమఠం అనే నవలలో చేర్చారనీ, అసలు బంకిం చంద్ర చటర్జీ రచించిన సంస్కృత గీతం వందేమాతరం, అహింసాయుత భారత స్వతంత్ర ఉద్యమంలో రణన్నినాదంగా ఉపయోగపడిందనీ అన్నారు. స్వతంత్రం వచ్చిన తరువాత ఈ గేయాన్ని జాతీయ గేయంగా భారత ప్రభుత్వం స్వీకరించడం జరిగిందంటూ వక్తలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సునీత ,లక్ష్మీ పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరులో బంకిం చంద్ర చటర్జీ కి ఎంపిడివో ఘన నివాళులు



కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి

బంకిం చంద్ర ఛటర్జీ వందే మాతరం గీతం రచించి 150 సంవత్సరములు పూర్తి అయిన సందర్భంగా శుక్రవారం కాజులూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు శ్రీ బంకిం చంద్ర ఛటర్జీ చిత్ర పటానికి మండల పరిషత్ అభివృద్ధి అధికారి జె. రాంబాబు పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అనంతరం వందే మాతరం గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఎంపిడివో రాంబాబు మాట్లాడుతూ బంకిం చంద్ర ఛటర్జీ 1875 నవంబర్ 7 న రచించిన వందే మాతరం గీతం యొక్క ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది, స్కూల్ టీచర్లు , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## కాజులూరు ఎంపిడివో రాంబాబు పలు చోట్ల తనిఖీలు

- వాట్సాప్ డోర్ టు డోర్ సర్వేను పూర్తి చేయాలి
- ఉపాధి హామీ రికార్డులు తనిఖీ



కాజులూరు, ప్రజాభూమి ప్రతినిధి

కాజులూరు ఎంపిడివో జె.రాంబాబు మండల పరిధిలో పలుచోట్ల తనిఖీలు నిర్వహించి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు.ఈమేరకు మండలానికి చెందిన గొల్లపాలెం, ఆర్యవటం, జగన్నాథగిరి గ్రామ సచివాలయాలను శుక్రవారం ఎంపిడివో రాంబాబు తనిఖీలు నిర్వహించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి ప్రభుత్వ పథకాలైన మన మిత్ర, వాట్స్ ఆప్ డోర్ టు డోర్ సర్వేను పూర్తి చేయాల్సిందిగా సచివాలయ సిబ్బందికి సూచించారు అలాగే ఉపాధి హామీ రిజిస్టర్ లు సక్రమంగా నిర్వహించాలని ఆయా గ్రామ పంచాయితీల ఫీల్డ్ అసిస్టెంట్ లకు ఆదేశాలు జారి చేసారు.

## ఘనంగా 150 సంవత్సరాల వందేమాతరం ఉత్సవం

### హాసన్ బాదలో పురవీధుల్లో బారీ ర్యాలీ




రామచంద్రపురం, ప్రజాభూమి ప్రతినిధి.

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో, జెడ్పీపి హైస్కూల్ ప్రధానోపాధ్యాయురాలు సుందరి ఆధ్వర్యంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు అధ్యక్షతన స్వాతంత్య్ర సమర నినాదమైన వందేమాతరం 150 సంవత్సరముల ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రామచంద్రపురం మండల బిజెపి ఆత్మనిర్భర్ భారత్ కన్వీనర్, హసన్ బాద గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు మాట్లాడుతూ వందేమాతరం గీతం బంకించంద్ర ఛటర్జీ మనోమథనం లో ప్రభవించి, భారతీయ స్వాభిమాన గీతమైన వందేమాతరం గీతానికి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా స్వరాజ్యం స్వదేశీ సమైక్యత నినాదంతో ప్రతి ఒక్కరూ వందేమాతర గీతాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి దేశ భక్తిని పెంపొందించుకోవాలని కోరారు .స్వదేశీ వస్తువులనే వాడాలని తద్వారా దేశ ఆర్థిక పరిస్థితి వృద్ధిలోకి రాడానికి దోహద పడుతుందని సర్పంచ్ తెలియజేశారు.అనంతరం గ్రామ వీధులలో విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి ర్యాలీ నిర్వహించారు.



Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo APTEL/25/A2316,,. Cell : 9502116677

# సీతంపేట, మొండూరులలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

## ప్రారంభించిన దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**ప్రజా భూమి ప్రతినిధి-దెందులూరు**

దెందులూరు నియోజకవర్గ పరిధిలో 51 ధాన్యం సేకరణ కేంద్రాల ద్వారా, ఖరీఫ్ లో ఒకలక్ష 37వేల 452 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని, ఎటువంటి దళారీలకు అవకాశం లేకుండా ఎంతో పారదర్శకంగా ధాన్యం సేకరణ ప్రక్రియ నిర్వహిస్తున్నామని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు.

ఖరీఫ్ సీజన్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో భాగంగా నియోజకవర్గ పరిధిలో మొదటి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని దెందులూరు మండలం సీతంపేట లోని విశాల సహకార పరపతి సంఘం, కొత్తగూడెం రైతు సేవ కేంద్రం వద్ద, అనంతరం పెదవేగి మండలం ముందూరులోని సొసైటీ ప్రాంగణంలో మరొక ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం ఎమ్మెల్యే రైతులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి ప్రభుత్వమని, అందువల్లనే గత వైసిపి ప్రభుత్వం లో జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన ధాన్యం బకాయిలను సైతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులకు చెల్లించడం జరిగిందని, ఇప్పుడు కూడా ఖరీఫ్ కి సంబంధించిన ధాన్యం కొనుగోలుకు ఎంతో పారదర్శకంగా అమలు చేస్తున్నామని రైతులు రైతు సేవ కేంద్రం ద్వారా తమ ధాన్యం సంబంధించిన వివరాలు నమోదు చేయించుకోవాలని అదేవిధంగా జిపిఎస్ వంటి సాంకేతిక పరికరాలు అమర్చబడిన వాహనాల ద్వారానే ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని ధాన్యం కొనుగోలు జరిగిన గంటల వ్యవదిలోనే రైతులకు వారి అకౌంట్లో ధాన్యం డబ్బులు చెల్లించేలాగా కూడా ప్రభుత్వం చర్యలు చేపట్టి రైతన్నలకు అండగా నిలుస్తుందని తెలిపారు.

అదేవిధంగా నియోజకవర్గ పరిధిలోని రైతులకు అవసరమైన గోనెసంచుల నిల్వలను ఉంచడంతోపాటు అకాల వర్షాల వల్ల ఏ ఒక్క రైతు కూడా తమ ధాన్యం గింజలు నిల్వలు ఇబ్బంది పడకుండా ఉండేలా ముందస్తుగానే టార్పాలిన్లను కూడా సంబంధిత అధికారులు సిద్ధం చేసి ఉంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఈ అంశంలో సంబంధిత ప్రభుత్వాధికారులు చొరవ చూపి రైతులకు అండగా నిలవాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ హబీబ్ భాషా , దెందులూరు ఎమ్మార్వో శ్రీమతి సుమతి , సీతంపేట సొసైటీ చైర్మన్ ఎలమర్తి హేమ శ్రీనివాస్ , ముండూరు సొసైటీ చైర్మన్ కొనకల్ల శివమణి గౌడ్ , సొసైటీల డైరెక్టర్లు, క్లస్టర్ ఇంచార్జ్ పరస వెంకటరావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు అనిల్ కుమారి , వ్యవసాయ అధికారి శ్రీనివాసరాజు సహా వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఎంపీడీవోకు సత్కారం చేసిన జనసేన కార్యకర్తలు



**ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు**

కుక్కునూరు మండలానికి నూతనంగా వచ్చిన ఎంపీడీవో నాగరాజుకు జనసేన పార్టీ మండల అధ్యక్షుడు మొలిశెట్టి యుగంధర్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా సత్కారం చేశారు ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు మంత్రి గోపాలకృష్ణ వెంకన్నబాబు కుకునూర్ టౌన్ ప్రెసిడెంట్ సీతారామయ్య గొమ్ముగూడెం పంచాయతీ కన్వీనర్ సాయి అమరవరం పంచాయతీ కన్వీనర్ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## గోదావరి నది స్నానానికి దిగి వ్యక్తి గల్లంతు



**ప్రజాభూమి ప్రతినిధి-కుక్కునూరు**

కుక్కునూరు మండల పరిధిలో బెస్తగూడెం గ్రామానికి చెందిన కుమ్మరపల్లి నాగార్జున (25) శుక్రవారం నాడు దాచారం గోదావరి రేవులో నది స్థానానికి వెళ్లి గల్లంతయ్యాడు తోటి స్వాములతో గోదావరి దాచారం రేవుకు వెళ్ళిన అందరిలో ఇతను నదిలో దిగి ప్రమాదవశత్తు మునిగి గల్లంతయ్యారు సమాచారం అందుకున్న అధికారులు నదులో గాలింపు చర్యలు చేపట్టారు.

# క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం, ర్యాలీ, మానవహారం




**ప్రజా భూమి ప్రతినిధి-పోలవరం**

క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యం అని వింజరం పిహెచ్ సి వైద్యాధికారి కె.మురళీధర్ అన్నారు. మండలంలోని స్థానిక ఏటిగట్టు సెంటర్లో శుక్రవారం వింజరం పిహెచ్ సి వైద్యాధికారి కె.మురళీధర్ ఆధ్వర్యంలో జాతీయ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం చేశారు. వైద్య ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో ర్యాలీ, మానవహారం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళీధర్ మాట్లాడుతూ సమాజంలో జీవన ప్రమాణాలు పెరగడం జీవన శైలిలో మార్పులు రావడంతో అసంక్రమిత వ్యాధులు, దీర్ఘకాలిక వ్యాధులు పెరుగుతున్నాయని అన్నారు. బిపి,షుగర్ తో పాటు క్యాన్సర్ కేసులు కూడా గణనీయంగా నమోదవుతున్నాయని, వీటిలో చాలా కేసులు ఆలస్యంగా గుర్తించడంతో రేడియో, కీమో చికిత్సలు తీసుకోవలసిన అవసరం రావడం, తిరిగి నయం చేయలేని పరిస్థితిలో అధికమరణాలు సంభవిస్తున్నాయని అన్నారు. ఈ పరిస్థితిలలో పేషెంట్ తో పాటు కుటుంబాలు అధిక ఆర్థిక భారం, మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయని అన్నారు. ఆరోగ్య జీవనశైలిని అలవర్చుకోవడం, క్రమం తప్పకుండా స్క్రీనింగ్ పరీక్షలు, బీపీ, షుగర్ లో పరీక్షలు చేయించుకోవడం ఎంత ముఖ్యమైన భావనలో ఉన్నారో ఆ విధంగా క్యాన్సర్ పై అవగాహన పెంచుకోవడంలోని ఉండాలని తెలిపారు. క్యాన్సర్ పై విజయం స్క్రీనింగ్ తోనే సాధ్యమవుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 18 సంవత్సరాల పైబడిన ప్రతి పౌరునికి ఉచితంగా నోటి,రొమ్ము, గర్భాసయ, ముఖద్వారా క్యాన్సర్ స్క్రీనింగ్ సదుపాయం కల్పిస్తుందని, ఈ పరీక్షలు చేయించుకోవడానికి ఇంటి వద్దకు వచ్చే ప్రభుత్వ ఆరోగ్య సిబ్బందికి సహకరించాలని, సమీపంలో ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో ఈ పరీక్షలు పూర్తిగా ఉచితంగా చేయబడతాయని ఉపయోగించుకోవాలని అన్నారు. ఏవైనా అనుమానస్పద లక్షణాలు ఉంటే వారిని వెంటనే మెడికల్ కాలేజీ ఆసుపత్రులలో ప్రత్యేకంగా ఏర్పాటు చేయబడిన ప్రివెంటివ్ అంకాలజీ యూనిట్ కి రిఫర్ చేసి ప్రత్యేక సదుపాయం ఉచితంగా అందించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ కే మురళీధర్, కే వాసు, ఎంపి హెచ్ఈఒ జారం ప్రసాద్, హెల్త్ సూపర్వైజర్లు తెల్లం పోశమ్మ, వై.గంగాభవాని, హెచ్ ఏ జి.చంద్రశేఖర్, ఏఎన్ఎం,లు కుమారి, సీతమ్మ, గౌరీ లక్ష్మి, సుధారాణి, చంద్రమ్మ ఎం ఎల్ హెచ్ పీ లు నాగలక్ష్మి, విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్యాన్సర్ వ్యాధి పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలి
### -డాక్టర్ ఎం నవ్య జీవన్.




**ప్రజాభూమి ప్రతినిధి-పాలకొల్లు**

లంకలకోడేరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ నవ్య జీవన్. పి హెచ్ సి సిబ్బంది మరియు ఏ ఎస్ ఆర్ జూనియర్ కాలేజీ యాజమాన్యం. గ్రామ పెద్దలు. సచివాలయం సిబ్బంది. విద్యార్థులు ఆధ్వర్యంలో బకించంద్ చటర్జీ రచించిన వందేమాతరం గీతం 150 సంవత్సరాలు అయిన సందర్భంగా వందేమాతర గీతం ఆలపించడం జరిగింది. అనంతరం ప్రపంచ క్యాన్సర్ దినోత్సవం సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులకు క్యాన్సర్ వ్యాధిపై అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ నవ్య జీవన్ మాట్లాడుతూ సమాజంలో క్యాన్సర్ వ్యాధి చాప కింద నీరుల ప్రతి ఒక్కరికి ప్రబలి పట్టిపీడిస్తుందని దీనికి కారణం యువతలో చాలామంది డ్రగ్స్కు అలవాటు పడి వారి ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని.అలాగే మహిళలలో బ్రెస్ట్. సర్వైకల్.గొంతు. జీర్ణశయం క్యాన్సర్లు ప్రబలుచున్నవని వీటికి సిబ్బందిచే అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వ్యాధిగ్రస్తులను గుర్తించి వారికి తక్షణ వైద్యసాయం అందించే ఏర్పాట్లు చేయుచున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ యాజమాన్యం పి సూర్య నారాయణ రాజు. ఏ వెంకట పతి రాజు.పి రమేష్ రాజు ఏ సుబ్రహ్మణ్యం రమేష్ రాజు. నెక్కంటి దుర్గాప్రసాద్. ఆరోగ్య విస్తరణాధికారి గుడాల హరిబాబు. సూపర్వైజర్లు ఎస్.కె అమలేశ్వర రావు. కే సత్తిబాబు. సచివాలయం సిబ్బంది కార్యదర్శి కానూరి రాజేష్ కుమార్. మాధురి. పూజ. సురేష్. శ్రావణి. సునీల్. ఏ ఎన్ ఎం లు రత్నకుమారి.మార్తమ్మ. హెల్త్ అసిస్టెంట్లు దివాకర్ బాబు. టి. హరిబాబు. ఎంఎల్ హెచ్ పి మార్త. ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జనసేన ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు వెల్లువ.



**ప్రజా భూమి ప్రతినిధి-జీలుగుమిల్లి**

మాజీ జడ్పిటిసి ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ జన్మదిన శుభాకాంక్షలు ఆయన స్వగృహంలో అభిమానులు జనసేన నాయకులు కార్యకర్తలు ప్రజలు జనసేన శుభాకాంక్షలు వెల్లువితాయి. ఆయనకు జన్మదిన వేడుకలకు ఎప్పుడు దూరంగా ఉండే ఆయన కు సోషల్ మీడియా ద్వారా జన్మదిన తేదీని తెలుసుకుని ఆయన అభిమానులు కార్యకర్తలు ఆయన స్వగృహానికి చేరుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కరాటం సాయి ఆయన గృహానికి వచ్చి దుస్సాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. జీలుగుమిల్లి మీడియా నాయకులు ఆయన అభిమానులు నియోజకవర్గంలో నుండి జనసేన నాయకులు కార్యకర్తలు భారీగా చేరుకునే ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. తనకు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఏపీ ఆక్వా పరిశ్రమతో కలిసి పనిచేయండి

- “నార్వే సీఫుడ్ కౌన్సిల్” సభ్యులకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆహ్వానం.
- ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ట్రోంసో లోని “నార్వే సీఫుడ్ కౌన్సిల్” ప్రధాన కార్యాలయం సందర్శన.




**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ట్రోంసో లోని “నార్వే సీఫుడ్ కౌన్సిల్” ప్రధాన కార్యాలయాన్ని సందర్శించారు. నార్వేలో ఆక్వా రంగం అభివృద్ధి, సముద్ర ఆధారిత ఉత్పత్తుల వాణిజ్యం లాభదాయకంగా నడిపిస్తున్న తీరును అక్కడి అధికారులను అడిగి తెలుసుకున్నారు. మార్కెట్లలో నార్వేజియన్ సముద్ర ఆహార విలువను పెంచడానికి ఆక్వా పరిశ్రమలతో కలిసి కౌన్సిల్ పనిచేస్తున్న విధానాన్ని ఆసక్తిగా విన్న ఏలూరు ఎంపీ, భారతదేశం ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆక్వా రంగం అభివృద్ధికి ఎంతో అవకాశం ఉందని, దీనిపై తన పర్యటనలో దృష్టి పెట్టాలని మంత్రి నారా లోకేష్ గారు చెప్పిన విషయాన్ని నార్వే అధికారులకు తెలియ చేసారు. 1053 కిలోమీటర్లతో దేశంలోనే అత్యధిక తీర ప్రాంతం కలిగిన రెండో రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ అని, ఆక్వా పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలు, పరిష్కారం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను కౌన్సిల్ సభ్యులతో చర్చించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఆంధ్రప్రదేశ్‌ను కూడా సందర్శించవలసిందిగా “నార్వే సీఫుడ్ కౌన్సిల్” సభ్యులను ఎంపీ ఆహ్వానించారు. అంతకు ముందు ఆర్కిటిక్ కౌన్సిల్ కార్యాలయాన్ని, నార్వేజియన్ పోలార్ ఇన్స్టిట్యూట్ ను భారత ఎంపీల బృందం సందర్శించింది. ఈ సందర్భంగా మత్స్య, మైనింగ్, సముద్ర రవాణా, పెట్రోలియం వంటి రంగాలలో సమగ్ర వనరుల నిర్వహణ, వాతావరణ మార్పులపై పరిశోధన, పర్యవేక్షణ జరుగుతున్న తీరును ఆర్కిటిక్ కౌన్సిల్ డైరెక్టర్ మాథ్యూ పార్కర్ భారత బృందానికి వివరించారు. గురువారం సాయంత్రం ట్రోంసోలోని ఫిన్‌మార్క్ కౌంటీలోని కారజోహ్కా గ్రామంలో ఉన్న “సామీ పార్లమెంట్” ను సందర్శించారు. నార్వేలోని సామీ వారసత్వం కలిగిన ప్రజలకు ప్రతినిధిగా ఉంటూ, సామీ ప్రజల కోసం సాంస్కృతిక స్వయంప్రతిపత్తి సంస్థగా పనిచేస్తున్న తీరును అక్కడి అధికారులు భారత ప్రతినిధి బృందానికి వివరించారు.

## గోపన్నపాలెం వ్యాయామ కళాశాలలో విద్యార్థులకు వాలీబాల్ సెమినార్



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

ఎస్ ఎస్ ఆర్ ప్రభుత్వ వ్యాయామ విద్యా కళాశాల గోపన్న పాలెం నందు కళాశాల విద్యార్థులకు నాలుగు రోజుల వాలీబాల్ సెమినార్ ప్రారంభించబడినది. ఈ కార్యక్రమమునకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ నతానియల్ అధ్యక్షత వహించగా ఈ సెమినార్ కు కన్వీనర్ గా డాక్టర్ వై పోలిరెడ్డి వ్యవహరించారు. ఈ సెమినార్ కి రిసోర్స్ పర్సన్ గా ఇండియన్ వాలీబాల్ టీం కోచ్ మరియు జాతీయ వాలీబాల్ క్రీడాకారుడు అయిన కెవి రమణ విశాఖపట్నం నుండి విచ్చేశారు. ఈ సెమినార్ నందు కళాశాల విద్యార్థులకు వాలీబాల్ క్రీడ నందు ప్రాక్టికల్ గా మరియు తీరీటికల్గా ఈ నాలుగు రోజుల్లో పూర్తి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ ఈశ్వర్, పతాంజలి, జై శ్రీ పాల్గొన్నారు.

## కత్తితో పొడవడంతో... వ్యక్తి మృతి



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

ఏలూరు రూరల్ పరిధిలోని గణేష్ నగర్‌లో నివాసముంటున్న నమ్మి హరికృష్ణ 32 ఆటో డ్రైవర్ గా పని చేస్తూ భార్య ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తున్నాడు.అదే ప్రాంతానికి చెందిన దీపక్ అనే వ్యక్తి ఆర్ఆర్ పేటలో ఒక హొటల్లో టీ మాస్టర్ గా పనిచేస్తూ ఉన్నాడు.రాత్రి సమయంలో దీపక్ హరికృష్ణపై కత్తితో దాడి చేశాడు.అతని ఆసుపత్రికి తరలించగా అప్పటికే అతని మృతి చెందినట్లు వైద్యులు దృవీకరించారు. హత్యకు గల కారణాలు ఇద్దరు ఘర్షణ పడటానికి కారణాలపై పోలీసులు సమాచారం సేకరిస్తున్నారు.

# ఏలూరు ఎంపీ కార్యాలయంలో వందేమాతరం వేడుకలు

- వందేమాతరం గీతం 150 ఏళ్లు పూర్తి చేసుకుంది.
- వందేమాతరం స్ఫూర్తితో సమాజం కోసం యువత పోరాడాలి
- ఎంపీ పుట్టా మహేష్ కుమార్.



**ప్రజా భూమి ప్రతినిధి-ఏలూరు జిల్లా**

భారత స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బెంగాల్ లో పుట్టి దేశమంతా వ్యాపించి, బ్రిటిష్ పాలకులను గడగడలాడించిన మహోజ్వల దేశ భక్తి గీతం ‘వందేమాతరం’ కి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఎంపీ కార్యాలయానికి వచ్చిన పాఠశాల విద్యార్థులు వందేమాతరం గీతాలాపన చేశారు. నార్వే పర్యటనలో ఉన్న ఏలూరు ఎంపీ పంపిన సందేశాన్ని ఆయన కార్యాలయ సిబ్బంది చదివి వినిపించారు. బానిస సంకెళ్లను తెంచుకుని స్వాతంత్యం కోసం పోరాటం చేయటంలో, కోట్లాది మంది భారతీయులను ఉత్తేజపరిచిన వందేమాతరం గేయం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా ఏలూరు పార్లమెంటు నియోజకవర్గం సహా దేశ ప్రజలందరికీ ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. వందేమాతరం స్ఫూర్తిగా సమాజంలో జరిగే అన్యాయాలు, అక్రమాలకు వ్యతిరేకంగా యువత పోరాడాలని, పెరిగిపోతున్న డ్రగ్స్, గంజాయి మహమ్మారులను పారద్రోలటంలో తమవంతు పాత్ర పోషించాలని ఎంపీ పిలుపునిచ్చారు. గౌ.ప్రధాని నరేంద్ర మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి పిలుపు మేరకు ఏడాది పాటు జరిగే వందేమాతరం వేడుకల్లో ప్రజలంతా పాల్గొనాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కోరారు.

## దెందులూరు నర్సింగ్ కళాశాలలో క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమం



**ప్రజాభూమి ప్రతినిధి-దెందులూరు**

దెందులూరు బి.ఆర్ అండ్ డి స్కూల్ ఆఫ్ నర్సింగ్ కళాశాలలో క్యాన్సర్‌పై అవగాహన కార్యక్రమాన్ని ను పాటి వీధి రామాలయం వద్ద గ్రామ ప్రజలు ఆశా, హెల్త్ వర్కర్స్ ,అంగన్వాడి స్టాప్, గ్రామ పారిశుద్ధ కార్మికులు సమక్షంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులు దాదాపు 21 రకాల క్యాన్సర్ల పై చక్కటి అవగాహన కల్పించారు. దీనిలో భాగంగా అసలు క్యాన్సర్ అంటే ఏమిటి, క్యాన్సర్ రావడానికి గల కారణాలు, క్యాన్సర్ ఎలా గుర్తించాలి ,చికిత్స పద్ధతులను వివరించారు. అదేవిధంగా ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఏఏ క్యాన్సర్ను ఏ రంగులతో గుర్తించాలో క్యాన్సర్ ఏర్పడిన అవయవం కూడా గుర్తించి వాటి గురించి వివరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, గ్రామ పారిశుద్ధ కార్మికులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# విధులపట్ల నిర్లక్ష్యం వహించే ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను ఉపేక్షించేది లేదు

- 3 నెలల నుండి చెబుతున్నా టాయిలెట్ల నిర్మాణాలలో ఎటువంటి పురోగతి లేదు
- సంక్షేమ వసతి గృహాలలో టాయిలెట్లు నిర్మాణ పనులు పూర్తి చేయాలి
- నిర్దేశించిన లక్ష్యాలు సాధించని అధికారులపై చర్యలు తప్పవు
- ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులు పనితీరుపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆగ్రహం



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

విధులపట్ల నిర్లక్ష్యం, నిర్దేశించిన లక్ష్యాలను పూర్తిచేయని అధికారులను ఉపేక్షించేదిలేదని, వారిపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటానని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులను హెచ్చరించారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలలో, అంగన్వాడీ కేంద్రాలు, పర్యాటక శాఖకు చెందిన ప్రదేశాలలో టాయిలెట్లు నిర్మాణ పనులపై ఆర్ డబ్ల్యూ ఎస్., సంక్షేమ శాఖల అధికారులతో కలెక్టర్ జూమ్ కాన్ఫరెన్స్ శుక్రవారం ద్వారా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలోని సంక్షేమ వసతి గృహాలకు టాయిలెట్లు మంజూరు చేసి 3 నెలల సమయం దాటినా ఇంకా టాయిలెట్లు నిర్మించకపోవడంతో జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. టాయిలెట్లు నిర్మాణంలో గత రెండు నెలల నుండి ఎటువంటి పురోగతి కనిపించని కామవరపుకోట, జీలుగుమిల్లి, కైకలూరు, ముదినేపల్లి, పోలవరం, కలిదిండి మండలాల ఆర్ డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారుల పనితీరుపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తంచేస్తూ, 24 గంటలలోగా పనులలో పురోగతి ప్రదర్శించని సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తానని హెచ్చరించారు. సాంఘిక సంక్షేమ వసతి గృహాలకు మంజూరుచేసిన టాయిలెట్లు, త్రాగునీటి పనులు వెంటనే పూర్తి చేయాలనీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత సంక్షేమ శాఖల అధికారులు తమ శాఖకు చెందిన వసతి గృహాలకు మంజూరైన పనులు పూర్తిఅయ్యేలా సంబంధిత ఇంజనీరింగ్ శాఖ అధికారులతో ఎప్పటికప్పుడు చర్చించాలన్నారు. పనులు పూర్తి నాణ్యతతో ఉండేలా పర్యవేక్షించాలన్నారు. జిల్లాలోని అన్ని సంక్షేమ వసతి గృహాలలో టాయిలెట్లు పూర్తిగా వినియోగంలో ఉండాలని, త్రాగునీరు కలుషితం కాకుండా చర్యలు తీసుకోవాలని, వసతి గృహాల ఆవరణలో సంపూర్ణ పారిశుద్ధ్యం ఉండాలని, దోమల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలన్నారు. సంక్షేమ వసతి గృహాలకు అవసరమైన మౌలిక సదుపాయాలకు సంబంధించి ప్రతిపాదనలను వెంటనే సమర్పించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వసతి గృహాలలో విద్యార్థులకు దోమతెరలు అందించాలని, సిసి కెమెరాలు ఏర్పాటుచేయాలన్నారు. దోమల కారణంగా విషజ్వరాలు ప్రబలకుండా వసతి గృహాల ఆవరణలో ఫాగింగ్ చేయించాలన్నారు. సంక్షేమ వసతి గృహాలలో నిరుపేద విద్యార్థులు విద్య నభ్యసిస్తుంటారని, వారికి కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. సంక్షేమ శాఖల అధికారులు సామజిక సేవ చేయడం లేదని, తీసుకునే జీతానికి న్యాయం జరిగేలా మానవతా దృక్పథంతో పనిచేయాలని కలెక్టర్ హితవు పలికారు. సిపిఒ వాసుదేవరావు, సంక్షేమ శాఖల అధికారులు, క్షేత్రస్థాయి సిబ్బంది, వసతి గృహాల అధికారులు పాల్గొన్నారు.

## వైఎస్ఆర్సిపి "కోట " టౌన్ ప్రెసిడెంట్ గా బీవీఎస్ నారాయణ



**ప్రజాభూమి ప్రతినిధి–కామవరపుకోట**

చింతలపూడి నియోజకవర్గం ఇంచార్జి కంభం విజయరాజు ఆదేశానుసారం కామవరపుకోట మండల కన్వీనర్ రాయంకుల సత్యనారాయణ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన కామవరపుకోట టౌన్ ప్రెసిడెంట్ నీ బొల్లు వెంకట సత్యనారాయణ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది. నూతన టౌన్ ప్రెసిడెంట్ బొల్లు సత్యనారాయణ మాజీ ముఖ్యమంత్రి వర్యులుకి వైస్ జగన్ మోహన్ రెడ్డి కి విజయరాజు అన్న రాయంకుల సత్యనారాయణ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు డాక్టర్ కె రామకృష్ణ అవధానులు వీరిశెట్టిగూడెం పంచాయతీ సర్పంచ్ దేవరపల్లి రామ్మోహన్రావు, కే ప్రసాద్ రెడ్డి, వైఎస్ఆర్సిపి నాయకులు మాజీ టౌన్ అధ్యక్షులు నానాది సాగరు, స్థానిక ప్రజాప్రతితులు, ఎస్ ఆర్ సి పి పార్టీ అభిమానులు నూతన అధ్యక్షులకు శాలువ కప్పి సత్కారం చేశారు.

## ఆక్వా రైతులకు సీడ్ కంపెనీలు మోసం

-సంఘ అధ్యక్షులు గాంధీ భగవాన్ రాజు



**ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు**

ఆక్వా రైతులకు ఫీడ్ కంపెనీలు మేత ధరలు తగ్గించకుండా మోసగిస్తున్నాయని జై భారత్ క్షీరా రామ ఆక్వా రైతు సంఘం అధ్యక్షులు గొట్టుముక్కల గాంధీభవన్రాజు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో విమర్శించారు. రొయ్య ల మేత కిలోకు రు.6 తగ్గించాలని ప్రభుత్వం ఆదేశించిన నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని, ఈ రాయితీ రైతులకు అందటం లేదని అన్నారు. ఫీడ్ కంపెనీ తో పాటు హేచరీ కంపెనీలు, ప్రాసెసింగ్ ప్లాంట్లు కూడా ఆక్వా రైతులను దగా చేస్తున్నాయని ఆయన ధ్వజమెత్తారు.

**అప్సర ధ్రువీకరణ పత్రం ప్రతి రైతు పొందాలి**

ప్రతి ఆక్వా రైతు అప్సర ధ్రువీకరణ పత్రం పొందాలని లేదంటే భవిష్యత్తులో ఈ సర్టిఫికెట్ లేని రైతుల నుంచి రొయ్యలను కొనుగోలు చేయబోరని గాంధీభవన్రాజు తెలిపారు. ఈ సర్టిఫికెట్ ఆక్వారైతులు ఈజీగా పొందేందుకు సీఎం చంద్రబాబు, వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, కమిషనర్ ఆదేశాలు జారీ చేశారని ఈ సందర్భంగా అందుకు వారందరికీగాంధీ భగవాన్ రాజు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘ నేతలు బోనం వెంకట నరసయ్య, మేడిది జాన్ డేవిడ్ రాజు, సంఘ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయం పంటలు తుఫాను తాకిడికి తట్టుకుని నిలిచాయి

**ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**

**ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు**



దెందులూరు మండలం, సీతంపేట గ్రామం: ఇటీవల మొంథా తుఫాను ప్రభావం తర్వాత, రసాయనిక ఎరువులు వినియోగంతో సాగు, మరియు ప్రకృతి వ్యవసాయం మధ్య తేడాను పరిశీలించడానికి శుక్రవారం దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ జిల్లా వ్యవసాయ సంయుక్త సంచాలకులు (జేడీఏ) షేక్ హబీబ్ బాషా , మరియు డిపిఎం బి. వెంకటేష్ సీతంపేట గ్రామాన్ని సందర్శించారు. తుఫాను ప్రభావంతో రసాయనిక ఎరువులు వినియోగించిన పొలాల్లో వరి పూర్తిగా నేలకూలి పడిపోయినట్లు గమనించగా, అదే సమీపంలో ఉన్న ప్రకృతి వ్యవసాయం పొలం మాత్రం తుఫాను తాకిడిని తట్టుకుని దాదాపు ఎలాంటి నష్టం లేకుండా నిలబడి ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ, "ప్రకృతి వ్యవసాయం పంటలు వాతావరణ మార్పులకు తట్టుకునే సామర్థ్యంతో ఉంటాయని, అందుకే ప్రతి రైతు సోదరుడు ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించి ఈ మార్గంలో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా ప్రకృతి వ్యవసాయం వల్ల మన ఆరోగ్యంతో పాటు పర్యావరణం కూడా రక్షించబడుతుందన్నారు. . ఇది రైతుల ఆరోగ్యం, ఆదాయ భద్రతకు కూడా తోడ్పడుతుంది," అని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ రైతు పరశురాముడు మరియు రసాయనిక ఎరువులు వినియోగించిన వ్యవసాయ రైతు రాము పొలాలను అధికారులు పరిశీలించారు. ఇద్దరూ స్వర్ణ వరివిత్తనమే వేశారు, నాటిన తేదీలో కేవలం ఒక రోజు తేడా మాత్రమే ఉంది. పొలాలు పక్కపక్కనే ఉన్నందున తుఫాను ప్రభావం రెండు పొలాలపై సమానంగా ఉండింది. అయితే, రైతు రాము పొలంలో 100% లాడ్జింగ్ (పంట కూలిపోవడం) చోటుచేసుకోగా, ప్రకృతి వ్యవసాయ రైతు పరశురాముడు పొలంలో కేవలం 2% లాడ్జింగ్ మాత్రమే గమనించబడింది.

## స్వాతంత్ర సమరయోధులకు స్ఫూర్తినిచ్చిన వందేమాతరం

**ప్రజా భూమి ప్రతినిధి–పోలవరం**



వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తిగా సందర్భంగా స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయం వద్ద శుక్రవారం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, అధికారులు, సిబ్బంది, ప్రజలందరూ ఏకస్వరంతో వందేమాతర గీతాన్ని ఆలపించారు. అదేవిధంగా పోలవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఎల్ సత్యనారాయణ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు విద్యార్థులు వందేమాతర గీతం ఆలపించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ వందేమాతరం గీతం స్వాతంత్ర్య స్ఫూర్తికి మూలం అన్నారు. బంకించంద్ర ఛటర్జీ రచించిన వందేమాతరం గీతం స్వాతంత్ర్య సమర యోధులకు స్ఫూర్తిని ఇచ్చి, కోట్లాది భారతీయులలో దేశభక్తిని వెలిగించిందన్నారు. వందేమాతరం గీతం మన భారతీయులకు ఎప్పుడూ గర్వకారణమన్నారు. వందేమాతరం గీతాన్ని 150 సంవత్సరాలు పూర్తిగా సందర్భంగా ప్రజలందరూ ఈరోజు ఒకేసారి ఏకస్వరంతో వందేమాతరం గీతాన్ని ఆలపించి మన దేశానికి గౌరవం తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ రవికుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, సెక్రటరీలు యు రాజారావు ,తాతి విజయ కుమారి, కంప్యూటర్ ఆపరేటర్ హరే రామ్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ప్రమోద్, చంద్రశేఖర్, హరీష్, వేణు, సుభాష్ , అశోక్, సచివాలయం సెక్రటరీలు,ఎన్ఆర్ఈజీఎస్, మండల పరిషత్ సిబ్బంది , ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ షిరిడి సాయి ధరించిన పాదుకలు మా ఇంటికి రావడం అదృష్టం - మేయర్ నూర్జహాన్ పెదబాబు



**ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా**

శ్రీ షిరిడి సాయిబాబా వారు ధరించిన పాదుకలు మా ఇంటికి రావడం అదృష్టంగా భావిస్తున్నామని మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబుదంపతులు అన్నారు. మేయర్ నూర్జహాన్ పెదబాబు మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయిబాబా వారి వారసులు మహాల్సపతి కుటుంబం యొక్క ముని మనవాళ్ళ ద్వారా స్థానిక ఎస్ ఎం ఆర్ నగర్ లో ఉన్న మేయర్ నూర్జహాన్ పెదబాబు ఇంటికి బాబా వారి పాదుకలు తీసుకువచ్చారనీ మేయర్ తెలిపారు. హిందూ,ముస్లిం భక్తులను ఆకట్టుకున్న మహా ఆధ్యాత్మిక గురువు బాబా వారు అన్నారు. అటువంటి గురువు యొక్క పాదుకలు వారి ఇంటికి రావడం సంకల్ప బలంగా భావిస్తున్నామనీ మేయర్ నూర్జహాన్ అన్నారు. బాబా వారి కుటుంబ వారసులు మహాల్సపతి కుటుంబం యొక్క ముని మనవాళ్ళ ద్వారా ప్రపంచవ్యాప్తంగా ఎందరో భక్తులకు బాబా వారి పాదుకలు దర్శనమిస్తయనీ మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు .శుక్రవారం నాడు బాబా వారి పాదుకలు వారి ఇంటికి రావడం చాలా సంతోషం గా ఉందనీ మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. గతంలో కూడా బాబా వారి పాదుకలు మేయర్ ఇంటికి వచ్చాయని తెలిపారు. శుక్రవారం ఇంటికి వచ్చిన బాబా వారి పాదుకులను ఎస్ఎంఆర్ పెదబాబు తల మీద పెట్టుకొని మేయర్ నూర్జహాన్ బాబా వారి చిత్రపటాన్ని పట్టుకొని మేళ తాళాలతో బాబా వారికి ఇష్టమైన గులాబీ పువ్వులు చల్లుతూ ఇంట్లోకి తీసుకు వెళ్లి కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమాలు నిర్వహించి హారతులు ఇచ్చామని మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు. మేయర్ కుటుంబాన్ని,ఏలూరు గ్రామాన్ని,బాబా వారి భక్తుల సంకల్పాన్ని నెరవేరుస్తూ. బాబావారి అనుగ్రహం అందరిపై ఉండాలని కోరుకున్నామనీ మేయర్ నూర్జహాన్ పెదబాబు తెలిపారు కార్యక్రమంలో ఆదివారపేట శ్రీ షిరిడి సాయి ప్రేమ మందిర్ చైర్మన్ ఇసుకపల్లి తాతారావు (ఐటిఆర్),ఆలయానికి చెందిన పలువురు సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నా రు. కార్పొరేటర్లు జున్నూరు కనక నరసింహారావు,సబ్బన్న శ్రీనివాసరావు,దేవరకొండ శ్రీనివాసరావు,పాము శామ్యూల్ పాల్గొన్నారు.

## ఘనంగా పోలవరం ఎంపిపి జన్మదిన వేడుకలు




**ప్రజాభూమి ప్రతినిధి–పోలవరం**

పోలవరం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎంపీపీ ఛాంబర్ అధ్యక్షులు పోలవరం ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది సమక్షంలో ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి బర్తడే కేక్ ను కట్ చేసి సిబ్బందికి అందజేశారు. అనంతరం ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ రవికుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, సెక్రటరీలు ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి కిపూలమాలలు వేసి సాలువా తో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస్ బాబు, డిప్యూటీ ఎంపీడీవో ఎల్ రవికుమార్, ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో వెంకటేశ్వరరావు, సెక్రటరీలు యు రాజారావు ,తాతి విజయ కుమారి, కంప్యూటర్ ఆపరేటర్ హరే రామ్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది ప్రమోద్, చంద్రశేఖర్, హరీష్, వేణు, సుభాష్ తదితరులు పాల్గొని ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి కి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు..

## టిడిపి కూటమితోనే అభివృద్ధి సాధ్యం

- ఉపాధి హామీ కింద రూ.4.5 కోట్లు నిధులు మంజూరు
- రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్

**ప్రజాభూమి ప్రతినిధి–వేంపల్లె**



టిడిపి కూటమితోనే అభివృద్ధి సాధ్యమని టిడిపి మైనార్టీ ఫైనాన్స్ సంస్థ మాజీ డైరెక్టర్ మహమ్మద్ షబ్బీర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో పట్టణంలోనీ రోడ్ల వ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందని, దీంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారన్నారు. ఈ విషయాన్ని నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ బిటెక్ రవి, ఎమ్మెల్సీ రామగోపాల్ రెడ్డి, మండల పరిశీలకుడు రఘునాథ్ రెడ్డి లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. మహాత్మాగాంధీ ఉపాధి హామీ పథకం కింద రూ. 4.5 కోట్లు వీటి పునః నిర్మాణం కోసం మంజూరైనట్లు వెల్లడించారు. అలాగే అర్ధాంతరంగా ఆగిపోయిన ప్రధాన రోడ్ల పనులకు సంబంధించి రూ. 11 కోట్లు మంజూరు కాగా, ఆ పనులు పునః ప్రారంభమైనట్లు వివరించారు. అంతేకాకుండా ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సంబంధించి రూ. 5.5 కోట్లు నిధులు మంజూరు చేసి, పెండింగ్ లో ఉన్న పనులను పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి, వేంపల్లె ని అన్ని విధాల రూపు దిద్దడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు బాలస్వామిరెడ్డి, రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ జగన్నాథ రెడ్డి, టిఎన్ఎస్ఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు యాసిన్, తెలుగు యువత ఉపాధ్యక్షుడు గంగాధర్ రెడ్డి, షరీఫ్, వేణుగోపాల్ రెడ్డి, అహ్మద్ అలి, మాబుషరీఫ్, భాస్కర్, శ్రీనివాసులు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అవోపా ఆధ్వర్యంలో వందేమాతరం గీతాలాపన

**ప్రజాభూమి ప్రతినిధి–వేంపల్లె**



అవోపా ఆధ్వర్యంలో వందేమాతరం గేయాలాపన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు అధ్యక్షుడు బైరి శెట్టి సునీల్ కుమార్ అన్నారు. బంకిమ్ చంద్ర చటర్జీ రచించిన వందేమాతరం గేయం స్వాతం త్ర్యోద్యమంలో స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. భిన్నత్వంలో ఏకత్వానికి నిదర్శనమైన భారతదేశంలో కుల, మత బేధాలు లేకుండా ప్రజలు వందే గీతాన్ని ఆలపిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకుడు మిట్టామోహన్, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షుడు రాయవరం సుబ్బు, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగేశ్వరమ్మ, వాసవి బ్లడ్ బ్యాంక్ అధ్యక్షుడు పుల్లగూర అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం తారక మంత్రం

-డా. ఎన్.తులసి రెడ్డి

**ప్రజాభూమి ప్రతినిధి–వేంపల్లె**

స్వాతంత్ర్య ఉద్యమంలో వందేమాతరం గేయం తారక మంత్రంలా పనిచేసిందని మాజీ రాజ్యసభ సభ్యుడు డా.ఎన్.తులసిరెడ్డి అన్నారు. శుక్రవారం స్థానిక నారాయణ విద్యా సంస్థల్లో వందేమాతరం గేయాలోపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మతాలు, కులాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా భారతీయులను ఒక్క తాటిపై తెచ్చి జాతీయ స్ఫూర్తిని, దేశభక్తిని పెంపోదించిందన్నారు. రవి అస్తమించిన బ్రిటిష్ సామ్రాజ్యాన్ని దేశ పొలిమేరల నుండి తరిమికొట్టి భారతమాత దాస్య శృంఖలాలు చేదించేందుకు వందేమాతరం స్ఫూర్తిని ఇచ్చిందన్నారు. ప్రస్తుతం దేశంలో మత, కుల, భాష, ప్రాంత విచ్ఛిన్నకర శక్తులు ప్రబలిపోతున్నాయని, ఈ పరిస్థితిలో భారతీయులను ఏకం చేసే శక్తి వందేమాతరం గేయానికే ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ నారాయణ రెడ్డి, ప్రిన్సిపాల్ విజయ్ కుమార్, వ్యాఖ్యత యాస్మిన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు

## జాతీయ భావం ఉట్టిపడేలా వందేమాతర గీతాలాపన

### చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి–చింతలపూడి

వందేమాతరం గేయ రచన జరిగి 150 సంవత్సరాల వేడుకను ఘనంగా నిర్వహించారు.స్థానిక బాలిక ఉన్నత పాఠశాల విద్యార్థులను పాఠశాల హెచ్ఎం నేతృత్వం లో 200 మీటర్ల పొడవైన జెండాతో500 మంది విద్యార్థినులు ర్యాలీ నిర్వహించారు.అనంతరం పాఠశాల ప్రాంగణంలో జాతీయ ఉట్టిపడేలా వందేమాతరం గీతాలాపన చేసి వందేమాతర గీత రచయిత బకిం చంద్ర చటర్జీ అమర్ రహే అంటూ నినదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రోషన్ కుమార్ మాట్లాడుతూ భారత జాతీయ గీతం వందేమాతరం రచించి 150 సంవత్సరాలు పూర్తయిందన్నారు. 1876లో జాతీయ గీతం బంకిం చంద్ర చటోపాధ్యాయ ఈ దేశభక్తి గీతాలు రచించినట్లు తెలిపారు. 1950 జనవరి 24న రాజ్యాంగ సభ వందేమాతరం ను జాతీయ గీతంగా ఆమోదించిందని తెలిపారు.

## హ్యాట్రిక్ మండల యుటిఎఫ్ అధ్యక్షునిగా టీ.కెనడి ఎంపిక



ప్రజా భూమి ప్రతినిధి–దెందులూరు

దెందులూరు మండలం యుటిఎఫ్ అధ్యక్షునిగా మూడవసారి తోట కెనడి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హ్యాట్రిక్ మండల అధ్యక్షునిగా తోట కెనడి గుర్తింపు పొందారని యుటిఎఫ్ జిల్లా సీనియర్ ఆడిటర్ తేరాప్రసాద్ అన్నారు. ఆయన ఏకగ్రీవ ఎంపికనుశుక్రవారం ధ్రువీకరించారు. తోట కెనడి దెందులూరు మండలం చల్లపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయునిగా పనిచేస్తున్నారు. మండల జనరల్ సెక్రటరీగా ఆర్ రామకృష్ణ ఎన్నికయ్యారు.

## స్వతంత్రాన్ని సాధించింది వందేమాతర గీతమే



ప్రజా భూమి ప్రతినిధి- లింగపాలెం

ఏలూరు జిల్లా. లింగపాలెం మండలం ధర్మాజీ గూడెం గ్రామంలో,భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు వందేమాతరం గీతాన్ని రచించి 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా శ్రీవిద్య హై స్కూల్ ధర్మాజీగూడెంలో విద్యార్థులతో కలిసి వందేమాతర గీతాన్ని ఆలపించారు. వందేమాతర గీతం మరియు దాని ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యదర్శి కుర్ర వెంకట సుబ్రహ్మణ్యేశ్వర వరప్రసాద్, లింగపాలెం మండల బీజేపీ అధ్యక్షులు డి. సాయి కృష్ణ , పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్. రత్నాకర్ రావు గ, మండల నాయకులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

### ధర్మాజిగూడెంలో "వందే మాతరం"

# జాతీయ గీత చరిత్రపై అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి–లింగపాలెం

భారత జాతీయ గీతం "వందే మాతరం" రచించి 150 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మన జాతీయగీతం చరిత్రపై అవగాహన కల్పించే కార్యక్రమం ధర్మాజిగూడెంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని శ్రీ ప్రతిభ మహిళ జూనియర్ కళాశాల , శ్రీ సాయి జూనియర్ కళాశాల మరియు ఎంఎన్ఆర్ జూనియర్ కళాశాల సంయుక్తంగా నిర్వహించాయి. ఈ కార్యక్రమానికి ధర్మాజిగూడెం ఎస్.ఐ. వెంకన్న ముఖ్య అతిథిగా హాజరయ్యారు.కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ, "వందే మాతరం" జాతీయ గీతం రచయిత బంకిమ్ చంద్ర చట్టోపాధ్యాయ్ దేశభక్తి ఉద్దీపనతో 1876లో ఈ కవితను రచించారని, ఆ సమయంలో బ్రిటీష్ పాలన "గాడ్ సేవ్ ది క్వీన్" ను భారత జాతీయ గీతంగా ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తోందని వివరించారు.కవితను ఆయన చిన్సురా (హూగ్లీ నది తీరంలో ఉన్న ఆధ్యా కుటుంబం నివాసం వద్ద) రాశారని, 1882 లో ఆయన రచించిన ఆనందమఠం నవలలో ఈ కవితను ప్రచురించారని తెలిపారు. ఈ కవితకు మొదటగా జదునాథ భట్టాచార్య స్వరరచన చేయగా, ప్రస్తుతం వినిపించే రూపాన్ని వీ.డి. పాళుస్కర్ అందించారని చెప్పారు.1950 జనవరి 24న రాజ్యాంగ సభ "వందే మాతరం"ను జాతీయ గీతంగా ఆమోదించిందని, అప్పటి భారత రాష్ట్రపతి డా. రాజేంద్ర ప్రసాద్ "జన గణ మన"తో సమాన గౌరవం ఇవ్వాలని సూచించారని వక్తలు గుర్తు చేశారు.కార్యక్రమంలో విద్యార్థులు దేశభక్తి గీతాలు, ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహించి, దేశభక్తి సందేశాన్ని ప్రదర్శించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. గారు విద్యార్థులను దేశ సేవలో ప్రేరేపించేలా మాట్లాడుతూ, "వందే మాతరం" కేవలం గీతం కాదు, భారత స్వాతంత్ర్య స్ఫూర్తికి ప్రతీక అని పేర్కొన్నారు.కార్యక్రమంలో కళాశాలల కరస్పాండెంట్ కోసూరి నరసింహారావు మరియు డైరెక్టర్ కోసూరి సుజాత కుమారి, ప్రిన్సిపల్ రత్నరావు, ఎమ్మెన్నార్ గవర్నమెంట్ కాలేజ్ ప్రిన్సిపల్ సత్యనారాయణ, అధ్యాపకులు, విద్యార్థులు, సచివాలయ సిబ్బంది, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

### శక్తి టీం సభ్యులు గుట్ట టచ్ బ్యాడ్ టచ్‌పై

# వివిధ పాఠశాలలలో అవగాహన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

ఏలూరు జిల్లా ఎస్పీ యొక్క ఆదేశాలపై ఏలూరు జిల్లా శక్తి టీం సభ్యులు అన్ని పాఠశాలలలో కాలేజీలలో గుడ్ టచ్ బ్యాడ్ టచ్" పై అవగాహన కల్పిస్తూ డ్రోన్ గస్తీ తో శక్తి టీం సభ్యులు నిర్వహించినారు.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఆదేశాలపై బాలికల భద్రతను ప్రథమ ప్రాధాన్యంగా తీసుకుంటూ, జిల్లా వ్యాప్తంగా స్కూళ్లు మరియు కళాశాలల వద్ద ఆకతాయిలు వేధింపులకు పాల్పడకుండా నివారించేందుకు శక్తి టీం సభ్యులు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు.డ్రోన్ కెమెరాల సహాయంతో పాఠశాలలు, కళాశాలలు పరిసరాల్లో గస్తీ నిర్వహిస్తూ, అనుమానాస్పదంగా తిరిగే వ్యక్తులపై పర్యవేక్షణ కొనసాగించారు.బాలికలకు "గుడ్ టచ్ – బ్యాడ్ టచ్" అనే ముఖ్యమైన అంశంపై అవగాహన కల్పిస్తూ, వారి హక్కులపై, రక్షణ మార్గాలపై వివరంగా చర్చించారు.ఏవైనా వేధింపులు జరిగిన సందర్భంలో డయల్ 112, 181 కు లేదా శక్తి టోల్ ఫ్రీ నెంబర్ 7993485111కు కాల్ చేయాలి అనే విషయాన్ని స్పష్టంగా తెలియజేశారు.ఈ చర్యల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, సురక్షితమైన వాతావరణం పట్ల నమ్మకం పెరిగినట్టు గుర్తించబడింది. జిల్లా పోలీసులు, తల్లిదండ్రులు, పాఠశాల–కాలేజీ అధికారులు కలసి పని చేస్తూ, బాలికల భద్రతకు కట్టుబడి ఉన్నామని శక్తి టీం తెలిపింది.ఈ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా కొనసాగించే ఉద్దేశంతో పోలీసు శాఖ ప్రణాళికా బద్ధంగా ముందుకు సాగుతోంది అని శక్తి దళం సభ్యులు తెలియచేసినారు.

### జిల్లాలో మంథా తుఫాన్ కారణంగా

# దెబ్బతిన్న రహదారులపై సమీక్షా సమావేశం




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ఇటీవల తుఫాన్ కారణంగా జిల్లాలో దెబ్బతిన్న రోడ్లు వాటి స్థితిగతులపై జిల్లా పరిషత్ చైర్పర్సన్ గంటా పద్మశ్రీ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ అధ్యక్షురాలు ఘంటా పద్మశ్రీ మాట్లాడుతూ ఇటీవల సంభవించిన మంథా తుఫాన్ వల్ల జిల్లాలోని అనేక గ్రామీణ రహదారులు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ప్రజలు రాకపోకల్లో ఇబ్బందులు పడుతున్నారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా, తక్షణ చర్యలు తీసుకోవాలి," అని అన్నారు.అధికారులు ప్రతి మండల స్థాయిలో రోడ్ల నష్టం వివరాలను సేకరించి, అత్యవసర మార్గాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె ఆదేశించారు.

ఆసుపత్రులు, పాఠశాలలు, మార్కెట్ ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారుల పునరుద్ధరణను ప్రాధమి కంగా చేపట్టాలని సూచించారు.అలాగే, తాత్కాలికంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో గుంతలు పూడ్చడం, డ్రెయినేజ్ శుభ్రపరచడం, నీరు నిల్వ కాకుండా చర్యలు తీసుకోవాలని ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.తదుపరి దశలో నష్టానికి సంబంధించిన అంచనాలను సిద్ధం చేసి మైనర్ రిపైర్లకు జిల్లా పరిషత్కు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. ప్రజల సౌకర్యం కోసం, అభివృద్ధి పనులు నాణ్యతతో, సమయపాలనతో పూర్తి చేయడం మన అందరి బాధ్యత. జిల్లా పరిషత్ కు సాధ్యమైనత మేర ప్రజలకు ఇబ్బంది కలగకుండా జిల్లాలో రహదారుల పునరుద్ధరణ త్వరితగతిన చేపడతాం, అని పేర్కొన్నారు.జిల్లా ప్రజల కోసం రోడ్ల పునరుద్ధరణకు చర్యలు వేగవంతం చేయాలని జిల్లా పరిషత్ అధ్యక్షురాసూని ఘంటా పద్మశ్రీ అధికారులును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శ్రీహరి, డిప్యూటీ సీఈఓ భీమేశ్వరరావు, పంచాయతీ రాజ్ సిబ్బంది అన్ని మండలాల అధికారులు పాల్గొన్నారు.

# జిల్లా పోలీస్ పెరేడ్ గ్రౌండ్లో వందేమాతర గీతాలాపన కార్యక్రమం






ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

150వ వసంతం పూర్తి చేసుకున్న వందేమాతరం గీతం పురస్కరించుకొని వందేమాతరం గీతాలాపన ను ఏలూరు జిల్లా పోలీస్ సిబ్బంది దేశభక్తి తో ఏలూరు జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ యొక్క ఆదేశాలపై పోలీస్ సిబ్బంది ఏలూరు పోలీస్ ప్రధాన కార్యాలయం, పెరేడ్ గ్రౌండ్ లో నిర్వహించినారు.కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వులులను అనుసరించి.ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, వందేమాతరం గీతం యొక్క 150వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ఏలూరు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలోని పెరేడ్ గ్రౌండ్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ ముందుగా భారత మాత చిత్రపటానికి పూలమాల వేసి అలంకరించారు. గీతాలాపన ఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ శాఖకు చెందిన పెద్ద సంఖ్యలో ఉన్న పోలీసు అధికారులు సిబ్బంది సురేష్ చంద్ర బహుగుణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.దేశభక్తిని, జాతీయ స్ఫూర్తిని పెంపొందించే లక్ష్యంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో, పోలీసు సిబ్బంది అంతా ఏకమై వందేమాతరం గీతాన్ని ఆలపించారు. ఈ కార్యక్రమం సిబ్బందిలో జాతీయ భావాన్ని, ఐక్యతను మరింత బలోపేతం చేసింది.ఈ కార్యక్రమములో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వందేమాతరం గీతం ను స్వర్గీయ బతిన్ చటర్జీ గారు 1852లో రచించినటువంటి వందేమాతర గీతాన్ని 1875లో భారత దేశ జాతీయ గీతం గా గుర్తించబడిందని, దేశ స్వాతంత్ర్యం కోసం జరిగిన పోరాటంలో చూపించిన స్ఫూర్తిని, త్యాగాన్ని గుర్తు చేస్తుందని, గతంలో ప్రజలలో చైతన్యానికి పాటల రూపంలో ఆటల రూపంలో మరియు భావాల రూపంలో చైతన్యాన్ని ప్రజలలో నింపడానికి ఎంతో ఉపయోగపడేదని, ఈ వందేమాతర గీతం భారతదేశంలో నివసించే అన్ని కులాలు మతాలు భాషలు ప్రాంతాలలో నివసించే ప్రజలలో స్వాతంత్ర్య కాంక్షను నెలకొల్పి ఏకతాటిపై తేవడానికి ఈ వందేమాతర గీతం ఎంతో స్ఫూర్తిప్రదాయంగా నిలిచిందని అదే స్ఫూర్తిని ప్రజలకు సేవ చేసే క్రమంలో ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది ఆ స్ఫూర్తిని కొనసాగించాలని ఎస్పీ ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అదనపు ఎస్పి ఎన్ సూర్యచంద్రరావు,,ఏలూరు డిఎస్పీ డి శ్రావణ్ కుమార్ , డి టి సి డీఎస్పీ ప్రసాద్, ఏ ఆర్ డీఎస్పీ చంద్ర శేఖర్, ఏలూరు 3 టౌన్ ఇన్స్పెక్టర్ కోటేశ్వర రావు మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎం సుబ్బారావు ఆర్ ఐ లు పవన్ కుమార్ సతీష్, ఆర్.ఎస్. ఐ లు నరేంద్ర , భాస్కర రావు అమరేశ్వర రావు సత్యనారాయణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

### రోడ్డు ప్రమాదాల నియంత్రణపై

## పోలీసులకు ఐరాడ్ అవగాహన సదస్సు




ప్రజాభూమి ప్రతినిధి–ఏలూరు జిల్లా

పోలీస్ ప్రధాన కార్యాలయం ఏలూరు జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) ఎన్. సూర్య చంద్రరావు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో అవగాహన సదస్సు నిర్వహించినారు.ఇంటిగ్రేటెడ్ రోడ్ యాక్సిడెంట్ డేటా బేస్ పై వివరణ అందించారు.ఏలూరు, జంగారెడ్డిగూడెం, పోలవరం మరియు నూజివీడు సబ్ డివిజన్ల పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో పనిచేస్తున్న ఈ–కాప్ కానిస్టేబుళ్లు,రోడ్ సేఫ్టీ మొబైల్ పోలీస్ అధికారులు.ఈ అవగాహన సదస్సును (నేషనల్ ఇన్ఫర్మేటిక్స్ సెంటర్) అధికారుల సహకారంతో నిర్వహించారు.ఐరాడ్ ప్రాముఖ్యత గురించి అదనపు ఎస్పీ ఎన్. సూర్య చంద్రరావు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన డేటాను శాస్త్రీయంగా, వేగంగా సేకరించి, దాన్ని కేంద్రీకృత వ్యవస్థ నమోదు చేయడానికి ఐరాడ్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఐరాడ్ డేటాబేస్ ద్వారా ప్రమాదాలు జరిగిన ప్రాంతాలను, వాటికి గల కారణాలను విశ్లేషించి, భవిష్యత్తులో అలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తుగా నివారణ చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు.పోలీస్ సిబ్బంది ఈ టెక్నాలజీని సమర్థవంతం గా వినియోగించి, ప్రమాదాల నివారణలో మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని, తద్వారా రోడ్డు భద్రతను మెరుగుపరచాలని ఆయన సూచించారు.ఈ సదస్సులో పాల్గొన్న పోలీస్ కానిస్టేబుల్ లు ఐరాడ్ ఉపయోగించడంలో మెలకువలను నేర్చుకున్నారు అని అదనపు ఎస్పీ అడ్మిన్ ఎన్ సూర్య చంద్రరావు తెలియచేసినారు.

### నందగోకుల రాధాకృష్ణ స్వామి ఆలయంలో


## వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ గానామృతం.



ప్రజాభూమి ప్రతినిధి–బుట్టాయగూడెం.

స్థానిక శ్రీ నందగోకుల రాధాకృష్ణ స్వామి ఆలయంలో కార్తీకమాస సందర్భంగా కలగల విఘ్నేశ్వర రావు, శేషారత్నం దంపతుల ఆర్థిక సౌజన్యంతో శ్రీ సీతారామ కళ్యాణ గానామృతం కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. కార్తీక మాసం సందర్భంగా శుక్రవారం ఆలయం ఆవరణలో అనిపెద్ది విశ్వనాథ శర్మ,అనిపెద్ది సందీప్ శర్మల వేదమంత్రోచ్చారణల మధ్య శ్రీ సీతారాముల కళ్యాణం కన్నుల పండువగా జరిపించారు. గ్రామ పురోహితుడు అనిపెద్ది రామకృష్ణ శర్మ, గాయత్రీ దంపతుల వివాహ దినోత్సవం సందర్భంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని వారి చేతులమీదుగా జరిపించారు. చిన్నాయగూడెం కు చెందిన శ్రీ రాదే శ్యామ్ కళ్యాణ భజన మండలి వారిచే నిర్వహించబడిన శ్రీ సీతారామ కళ్యాణ గానామృతం పలువురిని ఆకట్టుకుంది. అనంతరం శ్రీ నందగోకుల రాధాకృష్ణ స్వామి కళ్యాణం, ఉమా సహిత శ్రీ రామలింగేశ్వర స్వామి కళ్యాణం, కార్తీక దీపోత్సవం, గోపూజ,స్థానిక మహిళల కోలాట భజన, తదితర ఆధ్యాత్మిక కార్యక్రమాలతో గ్రామంలో సందడి నెలకొంది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## హెచ్ఐవి బాదిత పిల్లలకు పౌష్టికాహార పంపిణీ



ప్రజాభూమి ప్రతినిధి–పాలకొల్లు

మానవత స్వచ్ఛంద సేవా సంస్థ పాలకొల్లు మండల శాఖ ఆధ్వర్యంలో ప్రతీ నెలలాగే, ఈ నెలలో కూడా పాలకొల్లు, భీమవరం, పోడూరు పరిసర ప్రాంతాలలోని హెచ్ఐవి బాదిత పిల్లలకు పౌష్టికాహార పంపిణీ కార్యక్రమాన్ని మానవత సంస్థ హృదయపూర్వక సదాశయంతో నిర్వహించింది.ఈ మహత్కార్యానికి దాతగా, ప్రేరణామూర్తిగా చిలుకూరి ద్రాక్ష రామ భీమన్న ఈ కార్యక్రమాన్ని చేపట్టడం విశేషం.ఈ సందర్భంలో మానవత సంస్థ ప్రముఖులు: అధ్యక్షులు బొక్కా రమాకాంత్ కార్యదర్శి ముత్యాల శ్రీవాత్సవ ప్రదీప్ మానవత కన్వీనర్ ముత్యాల రామారావు, మానవత డైరెక్టర్ ముత్యాల శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్ మానవత గౌరవ సభ్యులు ధనాని సూర్యప్రకాష్ తమ సమక్షంలో సేవా కార్యక్రమానికి మరింత విలువ చేకూర్చారు.అలాగే, బాధిత కుటుంబ సభ్యులు కార్యక్రమంలో పాల్గొని, ఈ అమూల్యమైన సహకారానికి తమ కృతజ్ఞతలను వ్యక్తం చేశారు.ఈ పౌష్టికాహార పంపిణీ మానవతా భావాల ప్రతిరూపంగా, సమాజంలో సేవాస్ఫూర్తిని మరింత బలపరిచింది.

## 9న ముదినేపల్లిలో గౌడ సంఘ కార్తీక వనసమారాధన

### జయప్రదం చేయాలంటున్న చైర్మన్ బొర్రా శేషు

ప్రజాభూమి ప్రతినిధి–ముదినేపల్లి

కైకలూరు నియోజకవర్గ గౌడ సంక్షేమ సంఘం 21వ వార్షికోత్సవ కార్తీక వనసమారాధన ఈనెల 9వ తేదీ ఆదివారం జరుగనుందని, కార్యక్రమానికి సంఘీయులంతా కుటుంబ సమేతంగా తరలిరావాలని వన సమారాధన కమిటీ చైర్మన్ బొర్రా శేషు శుక్రవారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఆదివారం ఉదయం ముదినేపల్లి మండలం, వడాలి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ సుభద్రా బలరామసహిత శ్రీ జగన్నాథస్వామివారి ఆలయ ప్రాంగణంలో కార్తీక సమారాధన నిర్వహించనున్నామన్నారు. ఉదయం ఉసిరి చెట్టుకు పూజ, అనంతరం పలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయన్నారు. తదుపరి సమారాధన సభ జరుగుతుందని, సభలో సంఘ పెద్దలు తమ అమూల్యమైన సందేశాన్ని వినిపిస్తారని, మధ్యాహ్నం 12 గంటల నుండి కార్తీక సమారాధన (భోజనాలు) జరుగుతాయన్నారు. నియోజకవర్గంలోని గౌడ సంక్షేమ సంఘం కుటుంబసభ్యులు, బంధుమిత్ర సపరివార సమేతంగా హాజరై కార్తీక వన సమారాధనను విజయవంతం చేయాలని బొర్రా శేషు కోరారు.

ప్రజాభూమి

జనరల్ 16

శనివారం , 8 నవంబర్, 2025

# కలెక్టరేట్‌ను మోడల్‌గా తీర్చిదిద్దుతాం: వృద్ధులు, దివ్యాంగులు,ప్రజలకు మెరుగైన సౌకర్యాలు

## కలెక్టరేట్‌లో లిఫ్ట్‌ను ప్రారంభించిన కలెక్టర్ హిమాన్షు శుక్ల

ప్రజాభూమి ప్రతినిధి,నెల్లూరు

కలెక్టరేట్‌కు నిత్యం వచ్చే వృద్ధులు, దివ్యాంగులు, ప్రజల సౌకర్యార్థం లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల చెప్పారు. శుక్రవారం ఉదయం కలెక్టరేట్‌లో నూతనంగా నిర్మించిన లిఫ్ట్‌ను కలెక్టర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ కార్యాలయాల్లో మెరుగైన సౌకర్యాలు కల్పించాలన్న సుప్రీంకోర్టు ఉత్తర్వులు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు లిఫ్ట్‌ను ప్రారంభించినట్లు చెప్పారు.కలెక్టర్ ఛాంబర్ మొదటి అంతస్తులో ఉండడం వల్ల చాలామంది తనను కలిసేందుకు ఇబ్బందులు పడుతున్నట్లు చెప్పారు. వారందరి కోసమే మంచి ఆలోచనతో ఈ లిఫ్ట్‌ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. 60ఏళ్లు దాటిన వృద్ధులు, అనారోగ్య కారణాలతో మెట్లు ఎక్కలేక ఇబ్బందులుపడుతున్న ప్రజలు, ఉద్యోగులకు ఈ లిఫ్ట్ ఎంతో ఉపయోగపడుతుందన్నారు. రానున్న రోజుల్లో అత్యాధునిక టెక్నాలజీతో ప్రజలకు



అవసరమైన అన్ని వసతులను సమకూర్చి కలెక్టరేట్‌ను మోడల్ కలెక్టరేట్‌గా తీర్చిదిద్దుతామని ఈ సందర్భంగా కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో డిఆర్‌వో విజయకుమార్, ఏవో తుమ్మా విజయకుమార్, కలెక్టరేట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## నిత్య అన్నదానం ట్రస్ట్ కు లక్ష 116 లు రూపాయలు విరాళంగా ఇచ్చిన దంగేటి అప్పన్న



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు వాస్తవ్యులు శ్రీ దంగేటి రవికుమార్, సాయి రత్నం దంపతులు, శ్రీ కుక్కుటేశ్వర స్వామి వారి దేవస్థానం, నిత్యాన్నదానం ట్రస్ట్ కు ఒక లక్ష వెయ్యి నూట పదహార్లు రూ 1,00,116/-లు శాశ్వత అన్నదాన పథకమునకు విరాళం ఇచ్చి, దంగేటి అప్పన్న, అచ్యుత పేరున, ప్రతి సంవత్సరం కార్తీక పౌర్ణమి రోజున అన్నదానం జరిపించవలసిందిగా కోరియున్నారు. వారికి ఆలయ మర్యాదలతో దర్శనం, పండితులచే ఆశీర్వచనంల అనంతరం అన్నదాన పథకం బాండ్ అందజేసి శ్రీ స్వామివారి చిత్రపటం, శేషవస్త్రం మరియు ప్రసాదాలను దేవస్థాన సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ అందజేసారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపరింటెండెంట్ బొల్లం వీరభద్రరావు, టెంపుల్ ఇన్స్పెక్టర్ కొప్పిశెట్టి దత్తాత్రేయ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో బాధపడుతున్నచేనేత కార్మికుడు కొండా జగదీష్ కు ఆర్థిక సహాయం



అమలాపురం, నవంబర్ 7, పల్లె జ్యోతి ప్రతినిధి

అనారోగ్యంతో బాధ పడుతున్న చేనేత కార్మికుడు కొండా జగదీష్ కు బండార్లంక దేవాంగ సంక్షేమం రాష్ట్ర సంక్షేమ సంఘం పిలుపు మేరకు 28,232 రూపాయలను శుక్రవారం అందజేసారు. ఈ నగదును దేవాంగ సంక్షేమం సంఘం అధ్యక్షులు వూటుకూరి సుబ్రహ్మణ్యేశ్వరస్వామి చేతులు మీదుగా అందజేసారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి బల్ల వెంకటేశ్వరరావు చేనేత రాష్ట్ర అధ్యక్షుడు పిచ్చుక శ్యామ్ చింతపట్ల గంగా సత్యనారాయణ జగ్గన్నపేట సంఘం అధ్యక్షుడు మెహర్ తదితరులు పాల్గొని జగదీష్ ను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## నూతన పాన్ షాప్ ప్రారంభించిన మురళీకృష్ణ రాజు



ప్రత్తిపాడు, నవంబర్ 7, పల్లె జ్యోతి ప్రతినిధి

ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన గళ్ళ పద్మరావు నూతన పాన్ అండ్ కిరాణా షాపు ప్రారంఉత్సవం కార్యక్రమంలో పాల్గొన్న ప్రత్తిపాడు నియోజకవర్గ వైయస్సార్ సిపి నాయకులుఅండ్ నరసాపురం పార్లమెంటు పరిశీలకులుఅండ్ ఎంఎంఆర్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ముదునూరి మురళీకృష్ణం రాజు ఈ కార్యక్రమంలో ముదునూరి సీతారామరాజు,పోకనాటి వెంకటేశ్వరరావు,సిద్ద కాశీ,సిద్ధ శరణ్య,కేసినేడ్డి సురేష్,తిమ్మాశెట్టి రాజా,యాళ్ల ఏసు,వైస్సార్సీపీ ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా విక్టరి వెంకటరెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం – ప్రముఖ పారిశ్రామిక వేత్త, విక్టరి సంస్థల అధినేత డాక్టర్ గొలుగూరు వెంకటరెడ్డి (విక్టరి వెంకటరెడ్డి) పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. విక్టరి వెంకటరెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఆయన అభిమానులు మండల పరిధిలో గల రావులపాలెం లోని అందుల పాఠశాల, చెవిటి మూగ పాఠశాల, మానసిక వికలాంగుల పాఠశాల, ఊబలంకలోని మదర్ తెరిసా ఆశ్రమంలో సుమారు 100 మంది పిల్లలకు భోజనాలు, బిర్యానీ ప్యాకెట్లు, బిస్కెట్లు, ఫ్రూట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలుచోట్ల కేకులు కట్ చేశారు. అలాగే టీం నేను సైతం సభ్యులు కూడా రోడ్ల చెంతనే ఉన్న యాచకులకు, అనాధలకు బిర్యానీ పొట్లాలు పంపిణీ చేశారు. పుట్టినరోజు సందర్భంగా విక్టరీ వెంకటరెడ్డికి కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి, కొత్తపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రమణ్యం, అధికారులు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బోయిడి వెంకన్నబాబు (విక్టరిబద్రి), బోయిడి లక్ష్మి దుర్గ, సత్తి తులసి వెంకటరెడ్డి, అంబటి కిషోర్, హనుమంతుల భవాని శివ, సాన లోకేష్ నాయుడు, పెన్నింటి కృష్ణ సాయి, తెలగరెడ్డి మధు, తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీ నేతలు అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

### నియోజకవర్గ ముఖ్యనేతలతో సమావేశంలో ఎమ్మెల్యే బండారు వ్యాఖ్యలు.

ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.



రావులపాలెం – వైయస్సార్సీపి అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి మాట్లాడే అబద్ధాలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని, వైసిపి నాయకులు తీరు మార్చుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు కోరారు. శుక్రవారం ఆయన రావులపాలెం టిడిపి క్యాంప్ కార్యాలయంలో పార్టీ నేతలు సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ రాష్టంలో తుఫాన్ కారణంగా అన్నదాతలు నష్ట పోతే, రైతుల పరామర్శల పేరుతో జగన్మోహన్ రెడ్డి బల ప్రదర్శన చేస్తున్నారని విమర్శించారు. సీఎం చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్ రాష్ట్ర పునర్నిర్మాణం కొరకు శ్రమిస్తుంటే, ఆరోపణలు చేసే పనిలో జగన్ నిమగ్నం అయ్యారని విమర్శించారు. నిజాయితీ పాలనకు ప్రజలు అండగా ఉన్నారని, అబద్దాలతో రాజకీయాలు చేసే కాలం ముగిసిందని వివరించారు. తుఫాన్ సమయంలో ప్రజలకు వైసీపీ అండగా నిలవలేక పోయిందని, ఒక్క వాటర్ ప్యాకెట్ కూడా పంపించలేదని గత ప్రభుత్వ హయాంలో తొమ్మిది సార్లు తుఫాన్ లు వచ్చి రైతులు నష్ట పోతే తగిన సహాయం చేయలేకపోయారని అన్నారు. కోటి సంతకాలు, నకిలీ మద్యం డ్రామాలకు తెరదించకపోతే వైసీపీ నేతలు కు ప్రజలు తగిన విధంగా గుణపాఠం చెబుతారని హెచ్చరించారు.

## భారత్ అంతటా 150 సంవత్సరాల జాతీయ గేయం ఉత్సవాలు

ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

ఆంగ్లేయుల ఆక్రమిత భారత్ పై తిరుగు బాటు లో నాటి బెంగాలీ రచయిత బకింగ్ చంద్ర ఛటర్జీ రచించిన ఆనంద్ మఠ నవల్లో లో భాగమే ఈ జాతీయ గేయం. అప్పట్లో బంగదర్శన్ అనే సాహిత్య పత్రికలో ధారావాహికగా వెలుగొందింది.1882 లో పుస్తకంగా రూపొందింది .దేశానికి బలాన్ని, శ్రేయస్సు ను ఆత్మ గౌరవం పెంచినదిగా1950 జనవరి 24 న నాటి పార్లమెంట్ లో జాతీయ గీతం జనగణమన తో పాటు జాతీయ గేయం వందేమాతరం కూడా ఆలపించాలని నిర్ణయం తీసుకున్నారు. బ్రిటీష్ వారిని ఎదిరించ దానికి,భారతీయులను కార్యోన్ముఖులను చేయడానికి ఈ గేయం ఎంతగానో ఉపయోగ పడింది. దేశభక్తి కి ప్రేరణగా నున్న ఈ గేయాన్ని .నేటి నుంచి అంటే నవంబర్ 7 నుంచీ తిరిగి నవంబరు 7 ,2026 వరకూ దేశ భక్తిని పెంపొందించే దిశలో వార్షికోత్సవాలు సాంస్కృతిక మంత్రిత్వ శాఖ నిర్వహిస్తుంది.మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ముఖ్య అతిధిగా ప్రారంభోత్సవాలు జరిగాయి.ఈ సందర్భంగా 150 సంవత్సరాల వందేమాతరం తపాలా బిళ్ళ ,నాణెం విడుదల చేశారు. నేటి విద్యార్థులు కూడా తూర్పు గోదావరి లోని రాజమహేంద్రి లో ఆర్ట్స్ కళాశాల విదార్థి నాయకుడు గాడిచర్ల హరి సర్వోత్తమ రావు వందేమాతర ఉద్యమాలు గుర్తుకు తెచ్చు కుంటున్నారు. నాటి ప్రిన్సిపాల్ హంటర్ 138 మందిని సస్పెండ్ చెయ్యడం, నాటి మద్రాస్ ప్రావిన్స్ లో ఎక్కడా దొరకకుండా చెయ్యడం , నరకయాతనకు గురి చేశాడు.1906లో రికార్డు చేసిన వందమాతరం గేయం కాపీలు ధ్వంసం చేశారు బ్రిటిష్ వారు.1947 ఆగస్టు 15 న స్వాతంత్రం సిద్ధించిన రోజున సంగీత కళాకారుడు ఓమ్ ప్రకాష్ వందేమాతర గేయం పార్లమెంటు లో ఆలపించారు. జాతీయ గీతం ఖచ్చితంగా 52 సెకన్లకు అదే లయ బద్ధంగా పాడాలి.

## స్వాతంత్ర్య సమర నినాదం వందేమాతరం

### మరో వెయ్యేళ్ళయినా వందేమాతరం స్ఫూర్తి రగులుతూనే ఉంటుంది.

### కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట – మరో వెయ్యేళ్ళు గడిచినా భారతీయుల్లో వందేమాతరం గీతం స్ఫూర్తి అలాగే నిల్చి ఉంటుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. వందేమాతరం గీతాన్ని బంకించంద్ర ఛటర్జీ రచించి శుక్రవారానికి 150 సంవత్సరాలు పూర్తి కావడంతో వాడపాలెం గ్రామంలో పాఠశాలలో జరిగిన వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి వందేమాతరం ఆలపించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బ్రిటీష్ వాడి గుండెల్లో రైళ్లు పరిగెత్తించిన స్వాతంత్ర్య సమర నినాదం వందేమాతరం అని కొనియాడారు. 1875 నవంబర్ 7వ తేదీన ఈ గీతాన్ని బంకించంద్ర చటర్జీ రచించారని తెలిపారు. స్వాతంత్రం వచ్చాక 1950 జనవరి 24న రాజ్యాంగ సభ వందేమాతరం గీతాన్ని జనగణమనతో సమానంగా గౌరవిస్తూ జాతీయ గీతంగా గౌరవించిందన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో వందేమాతరం గీతం 150వ వార్షికోత్సవాన్ని నేడు రాష్ట్ర, దేశ వ్యాప్తంగా జరుపుకుంటున్నారన్నారు.



## కోట్లాది భారతీయులలో స్వతంత్ర ఉద్యమం స్ఫూర్తిగా నిలిచిన గేయం వందేమాతరం

### రాజు మహేంద్రీ విద్యాసంస్థ చైర్మన్ డాక్టర్ టికే విశ్వేశ్వర్ రెడ్డి.

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



నాడు వందేమాతర గీతం రచించి 150 సంవత్సరాలు అయిన సందర్భంగా స్థానిక గోకవరం బస్టాండ్ వద్ద ఉన్న రాజమహేంద్రి మహిళా జూనియర్, డిగ్రీ మరియు పీ.జీ. కళాశాల లో రాజమహేంద్రి విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ టీ.కే. విశ్వేశ్వర రెడ్డి కళాశాల ప్రిన్సిపాల్ ఎం కె ఎస్ ప్రసాద్, విద్యార్థినిలు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది ఎన.ఎస్.ఎస్. వాలంటీర్లు తో కలిసి వందేమాతర గేయ ఆలాపనశుక్రవారం చేశారు ఈ సందర్భంగా రాజమహేంద్రి విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ టికే విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో కోట్లాదిమంది భారతీయుల్లో స్ఫూర్తిని నింపిన వందేమాతర గేయానికి నవంబర్ 7 తేది 2025 నాటికీ 150 ఏళ్లు పూర్తి అయ్యాయని, వందేమాతరం గేయాన్ని నవంబర్ 7 తేదీ 1875 న బంకించంద్ర చటర్జీ రాశారని, భారత దేశ స్వాతంత్ర పోరాటంలో ప్రజలకు స్ఫూర్తినిచ్చిన గేయం అనిఅన్నారు. భారతదేశానికి స్వాతంత్ర్యం రావడానికి వందేమాతర గేయం ఎంతో తోడ్పడిందని అన్నారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం కె ఎస్ ప్రసాద్ మాట్లాడుతూ వందేమాతరం గేయానికి 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ఉదయం 10 గంటలకు కళాశాలలో విద్యార్థినిలతో ఈ గేయాలపన జరిపించామని అన్నారు. ప్రతి విద్యార్థి దేశభక్తిని పెంపొందించుకొని దేశ సేవ చేయాలని అన్నారు. స్వాతంత్రానికి ముందు ఈ గేయం భారతదేశ ప్రజలను చైతన్యపరిచి, సంఘటితం చేసిందని అన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, అధ్యాపకే ఇతర సిబ్బంది, విద్యార్థులు, కళాశాల ఎన్.ఎస్.ఎస్. వాలంటీర్లు పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పరిశీలించిన కాకినాడ నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ కే టీ సుధాకర్

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



కాకినాడ నగరంలో పారిశుధ్య నిర్వహణ పనులను నగరపాలక సంస్థ ఇంచార్జ్ కమిషనర్ కెటి సుధాకర్ శుక్రవారం ఉదయం ప్రత్యక్షంగా పరిశీలించారు. శానిటేషన్ సర్కిల్%-%14లోని కరణం గారి సెంటర్ మస్తరు కేంద్రం వద్ద ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికుల హాజరు పట్టికను పరిశీలించి, విధులకు హాజరుకాని పారిశుధ్య కార్మికుల వివరాలను శానిటేషన్ ఇన్స్పెక్టర్ దుర్గారావు నుంచి అడిగి తెలుసుకున్నారు.తర్వాత కమిషనర్ సుధాకర్ భానుగుడి సెంటర్, టూ టౌన్, చిన్న మార్కెట్, గాంధీనగర్ ప్రాంతాలను సందర్శించి పారిశుధ్య నిర్వహణ పనులను సమీక్షించారు.అలాగే గాంధీనగర్ పబ్లిక్ కులాయి ద్వారా సరఫరా అవుతున్న త్రాగునీటి నాణ్యతను కూడా ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ “కాకినాడ నగరాన్ని పరిశుభ్రంగా ఉంచడం మన అందరి బాధ్యత అని. డ్రైనేజీల్లో చెత్త వేయకుండా, తడి చెత్త–పొడి చెత్తను వేరు చేసి పారిశుధ్య సిబ్బందికి మాత్రమే అందించాలి,” అని సూచించారు.శానిటేషన్ నిర్వహణలో సమర్థత పెంచేందుకు ఇన్స్పెక్టర్లకు పలు సూచనలు చేశారు. వివేకానంద పార్కు వద్ద గల అన్న క్యాంటీన్ ను కూడా ఆయన సందర్శించారు. ఈ తనిఖీ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డిఇ లక్ష్మీనారాయణ, సానిటరీ ఇన్స్పెక్టర్లు దుర్గారావు, సత్తిబాబు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేశ భక్తికి ఐక్యత కి సేవ భావానికి వందేమాతరం ప్రాణ స్ఫూర్తి

### కాకినాడ సామాన్య ప్రభుత్వ ఆసుపత్రి సూపరడెంట్ డాక్టర్ లావణ్య కుమారి



ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

భారత స్వాతంత్ర్య సమరానికి ప్రేరణగా నిలిచిన వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రిలో శుక్రవారం ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా వందేమాతరం గీతం సిబ్బంది, విద్యార్థులు సమూహంగా ఆలపించారు.అనంతరం మహాత్మా గాంధీ మరియు డా. బి.ఆర్. అంబేద్కర్ విగ్రహాలకు నివాళులు సమర్పించారు.డా.లావణ్య కుమారి మాట్లాడుతూ” వందే మాతరం మన దేశానికి ప్రాణస్ఫూర్తి లాంటిది. ఇది మనలో దేశభక్తి, ఐక్యత, సేవా భావాలను మేల్కొలుపుతుంది. మనమంతా ఆరోగ్యరంగంలో పనిచేస్తూ ప్రజలకు సేవ చేయడం ద్వారా దేశ సేవ చేస్తున్నాం. ఈ రోజు మనందరికీ గర్వదినం” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కలెక్టర్ అండ్ అడ్మినిస్ట్రేటర్ శ్రీధర్, సీఎస్ఆర్ఎమ్వో డా.కోమల, డిసిఎస్ఆర్ఎమ్వో డా.మెహర్, నర్సింగ్ సూపరిండెంట్ గ్రేడ్–1కల్పనా మౌళి , ఇతర విభాగాల వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

## ప్రత్తిపాడు సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో వందేమాతరం గేయాలాపన




ప్రత్తిపాడు, నవంబర్ 7, పల్లె జ్యోతి ప్రతినిధి

కాకినాడ జిల్లా ఎస్పీ జి బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశాలతో డిఎస్పి శ్రీహరి రాజు సూచనల మేరకు ప్రత్తిపాడు సర్కిల్ ఆఫీసులో సిఐ బి ఎస్ అప్పారావు ఆధ్వర్యంలో జాతీయ గేయం వందేమాతరంకు 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సర్కిల్ పరిధిలో ఉన్న నాలుగు మండలాల పోలీస్ స్టేషన్ల ఎస్సైలు మరియు సిబ్బందితో వేడుకలు నిర్వహించి వందేమాతర గేయాన్ని ఆలపించారు.ఈ కార్యక్రమంలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మికాంతం,ఏలేశ్వరం ఎస్సై రామలింగేశ్వరరావు,అన్నవరం ఎస్సై శ్రీహరి రాజు,రౌతులపూడి ఎస్సై వెంకటేశ్వరరావు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మాంటిస్సోరి స్కూల్లో 150 ఆకారంలో విద్యార్థులు ప్రదర్శన



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

భారతదేశ జాతీయ గేయం వందేమాతరం 150 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా తాళ్లపూడి మాంటిసోరి స్కూల్లో 150 ఆకృతుల విద్యార్థులు ప్రదర్శన ఆకట్టుకుంది. ఈ సందర్భంగా మాంటిసోరి స్కూల్ కరస్పాండెంట్ వి. వి. అనీష్ మాట్లాడుతూ భారతదేశ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా రూపొందించిన వందేమాతర గేయం చాలా గొప్పదని ఆయన పేర్కొన్నారు. 150 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన ఆకృతి చూపరులను ఆకట్టుకుంది.

## క్రైస్తవుల ప్రముఖుల రాకతో సందడి



ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి

కొవ్వూరులోని గల కే.ఆర్ కన్వెన్షన్ హాల్లో జరిగిన మెరిపో రత్నకుమార్ మమత ల వివాహ వేడుకకు క్రైస్తవ ప్రముఖులు హాజరై ఆశీర్వదించారు. ఏలూరుకు చెందిన పాస్టర్ జాన్ వెస్లీ వివాహం చేసారు. క్రైస్తవ ప్రముఖులు జాన్ మంగాచార్యులు వివాహ సందేశం ఇచ్చారు. వివాహ కార్యక్రమానికి అధ్యక్షులుగా టి. రాజ్ పాల్ సన్నీ వ్యవహరించారు. ముప్పిడి నాగేశ్వరరావు, నైసిల్ ప్రత్యేక వివాహ గీతాలపం చేశారు. మెరిపో పరంజ్యోతి కుమార్, రత్నపాల్ ముగింపు సందేశం ఇచ్చారు. అనేకమంది క్రైస్తవ ప్రముఖులు పాల్గొని దేవుని ఆశీర్వాదాలు అందించారు

## నూతన టీచర్లకు సర్వీస్ రిజిస్టర్ లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ




జగ్గంపేట ప్రజాభూమి ప్రతినిధి

జగ్గంపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం జిల్లా యుటిఎఫ్ జగ్గంపేట మండల శాఖ ఆధ్వర్యంలో యుటిఎఫ్



జిల్లా కార్యదర్శి పీవీ సత్యనారాయణ అధ్యక్షతన జరిగిన జగ్గంపేట మండలం నూతన టీచర్ల సర్వీస్ రిజిస్టర్ పంపిణీ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ హాజరై నూతన టీచర్లకు సర్వీస్ రిజిస్టర్ లు అందించారు. ఈ సందర్భంగా స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల గడిచిన విద్యావ్యవస్థలో మెట్ట ప్రాంతం వెనకబడి ఉందని కానీ ప్రతి ఒక్కరికి చదువుకోవాలని ఉత్సాహం ఉందని అందులో భాగంగానే తమ పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలలతో పాటు ప్రైవేటు పాఠశాలలో కూడా చదివిస్తున్నారని ప్రైవేటు విద్యాసంస్థల నుండి ప్రభుత్వ పాఠశాలలకు పిల్లలు రావాలంటే పటిష్టమైన విద్యావ్యవస్థ ఉండాలని దీనికి కొత్త టీచర్లందరూ బాధ్యత తీసుకోవాలని అందులో భాగంగానే కూటమి ప్రభుత్వం ముఖ్యంగా విద్యాశాఖ మంత్రి లోకేష్ బాబు పట్టుదలతో విద్యా వ్యవస్థలో మార్పు తీసుకువస్తున్నారని అన్నారు. ముఖ్యంగా మెగా డీఎస్సీకి నాంది పడింది జగంపేట నియోజకవర్గం లో అని చంద్రబాబు ఎన్నికల ప్రచారానికి వచ్చినప్పుడు ఒక మహిళ పెన్ను బహూకరించి ఆపన్నతోనే మెగా డిఎస్సి కి మొట్టమొదటి సంతకం ముఖ్యమంత్రి పెట్టారని అన్నారు. అదేవిధంగా జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఎక్కువమంది ఉపాధ్యాయులు కావాలనే మెగా డీఎస్సీ ఉచిత కోచింగ్ ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్, క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు, దేవరపల్లి మూర్తి, ఎంపీడీవో ఏవీఎస్ చంద్రశేఖర్, ఎంఈఓ 2 సుబ్రహ్మణ్యేశ్వర రావు, జిల్లా యూటీఎఫ్ గౌరవాధ్యక్షులు ఎంవి సాయిరాం, మండల యూటీఎఫ్ అధ్యక్షులు గొర్రెల వెంకటేశ్వరరావు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వాహనాలను తనిఖీ చేసిన ఆలమూరు ఎస్సై జి.నరేష్



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి

ఆలమూరు మండలం కొత్తూరు సెంటర్లో వాహనాలను స్థానిక ఎస్సై జి.నరేష్ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ సరైన పత్రాలు లేని వాహనాలను, నంబర్ ప్లేట్లు లేకుండా రోడ్డుపై నడిపిస్తున్న వాహనాలను సీజ్ చేస్తున్నట్లు తెలిపారు. అలాగే ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ వాడాలని, మైనర్లకు వాహనాలను తల్లిదండ్రులు ఇవ్వవద్దని అన్నారు. చట్టాలు కఠినతరంగా ఉన్నాయని అన్నారు. స్కూలు, కాలేజీలు వదిలినప్పుడు విద్యార్థులపై ఆకతాయిగా ఎవరైనా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు. అలాగే వాహనదారులు డ్రైవింగ్ లైసెన్సు తప్పనిసరిగా దగ్గర ఉంచుకోవాలని తెలియజేశారు.

## ప్రేమ పేరుతో మోసం చేసిన వ్యక్తి అరెస్ట్



యు.కొత్తపల్లి ప్రజా భూమి

ప్రేమ పేరుతో మైనర్ బాలికను పెళ్లి చేసుకుంటానని శారీరక సంబంధం పెట్టుకోవడంతో బాధితురాలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితుడిని శుక్రవారం అరెస్ట్ చేసినట్లు పిఠాపురం సీఐ శ్రీనివాస్ తెలిపారు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం అమీనాబాద్ గ్రామానికి చెందిన కొండ అంజిబాబు (23) అదే గ్రామానికి చెందిన మైనర్ బాలికతో కొండబాబు గత సంవత్సరం నుండి ప్రేమ బంధం పెట్టుకొని పెళ్లి చేసుకుంటానని మాయమాటలు చెప్పినట్లు తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో బాలిక కుటుంబ సభ్యులు ఇంటిలో లేని సమయం చూసి శారీరక సంబంధం పెట్టుకున్నాడని దీంతో ఆ బాలిక గర్భవతి కావడంతో మాత్రలు ఇచ్చి గర్భాన్ని తొలగించినట్లు తెలిపారు. బాలిక పెళ్లి చేసుకోమని అడుగుతున్న కొండబాబు నిరాకరించడంతో బాలిక ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఆరోపణ నిజమని తేలడంతో కొండబాబును అదుపులోకి తీసుకొని సాయంత్రం కోర్టుకు తరలించినట్లు తెలిపారు.

## ఎంపీటీసీల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తా ఎమ్మెల్యే ఆనందరావు




ప్రజాభూమి అమలాపురం ప్రతినిధి

అమలాపురం క్యాంప్ ఆఫీసులో ప్రజా దర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ఆనందరావు మండలంలో ఉన్న ఎంపీటీసీలకి జీతభత్యాలు 36 నెలల నుండి రావడంలేదని ఈరోజు అమలాపురం నియోజకవర్గం శాసనస భ్యులు అయితాబత్తుల ఆనందరావునిర్వహించిన ప్రజాదర్బార్లో చిందాడగరువు ఎంపీటీసీ మోటూరి కనకదుర్గ వెంకటేశ్వరరావు అర్జీ ఇవ్వడం జరిగింది దీనిపై ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి కి ఉప ముఖ్యమంత్రి కి వారి దృష్టికి తీసుకుని వెళ్లి ఈ సమస్యను పరిష్కారం చేస్తానని ఎంపిటిసి కి హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు,

## సైబర్ నేరాలపై అవగాహన



యు కొత్తపల్లి ప్రజా భూమి :

జిల్లా ఎస్పీ జి బిందుమాధవ్ ఆదేశాల మేరకు, పిఠాపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ జి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉప్పాడ కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కొనపాపపేట, అమీనాబాద్ గ్రామాల్లో సైబర్ నేరాలపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ శ్రీనివాస్ మాట్లాడుతూ బ్యాంకు, క్రెడిట్ కార్డు వివరాలు, ఆధార్, ఏటీఎం పిన్ నంబర్లు, వ్యక్తిగత బ్యాంకింగ్ సమాచారం,ఓటిపిలు ఎవరికీ చెప్పొద్దన్నారు.అలాగే సోషల్ మీడియాలో వస్తున్న అసత్య కథనాలను నమ్మరాదని, అవి గందరగోళానికి దారి తీయవచ్చన్నారు.బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించరాదని, గంజాయి వాడకంతో కలిగే ఆరోగ్య నష్టాలు, న్యాయపరమైన పరిణామాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ఎస్సై వెంకటేష్,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ముగ్గురు గంజాయి ముద్దాయిలను అరెస్టు చేసిన పోలీసులు



జగ్గంపేట.ప్రజాభూమి. ప్రతినిధి.

కాకినాడజిల్లా జగ్గంపేట నియోజక వర్గం గండేపల్లిమండల పోలీస్టేషన్ వరిధిలో, జాతీయరహదారి నెం216.పై పోలీసులు జరిపిన సోదాలో పట్టుబడ్డ గంజాయి.21.7 కేజీల గంజాయి మరియు ఒక సిఫ్ట్ కార్, మూడు స్మార్ట్ ఫోన్లు, 2000/-





నగదు మొత్తం రూ/ 3, 73,500/- విలువగల సొత్తు స్వాదినంకాకినాడ జిల్లా ఎస్పీ శ్రీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ జిల్లాలో గంజాయి అక్రమ రవాణా, అమ్మకాలపై ఉక్కుపాదం మోపాలని,అదేవిధంగా నేషనల్ హైవే ఎన్ హెచ్-216 మీద నిఘా పెట్టి, విస్తృత వాహన తనిఖీలు చేపట్టి, గంజాయి అక్రమ రవాణా ను పూర్తిగా అరికట్టాలని ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ వారి ఆదేశాల మేరకు, పెద్దాపురం ఎస్డిపిఓ శ్రీహరి రాజు పర్యవేక్షణలో ఈ రోజు మధ్యాహ్నం 01.00 గంటలకు గండేపల్లి (మం) గండేపల్లి గ్రామ శివారున ఎన్ .టి. రాజపురం రోడ్లో వాహన తనిఖీలు చేస్తుండగా ఒక మారుతి స్విఫ్ట్ కారు స్వాధీనం చేసుకుని 3 మంది పురుష ముద్దాయి లను అదుపులోకి తీసుకొని వారి వద్ద 21.7 కేజీల గంజాయిని, 3 మొబైల్ ఫోన్లు, మరియు 2,000/- కాష్ స్వాధీనం చేసుకోవడం జరిగిందని పోలీసులుతెలిపారు.

జగ్గంపేట, కిర్లంపూడి, గండేపల్లి, సామర్లకోట, పెద్దాపురం మండలం లకు చెందిన ఈ క్రింది 13 మంది వ్యక్తులు గంజాయి సేకరణ మరియు సరఫరా లో పాల్గొన్నట్లు 1. .జి సద్గుణరావు,2. .బి. భాస్కర్, 3. బి. కృష్ణ, 4. బి. అప్పారావు, 5. ఎం.ఎస్ కుమార్ 6. పి. సాయిప్రసాద్, 7. టిఎమ్.కె స్వామి,8. .ఎన్.ఎన్ కుమార్, 9. ఎమ్. ఎమ్.కె.రాజు 10. ఆర్. ఎన్. చైతన్య, 11.కె.మహేష. , 12. జి. రాజబాబు 13. డి. సాయిబాబు లు పై కేసు లో పై ముగ్గురు ముద్దాయిలుతో పాటు ఈ 13 మంది వ్యక్తుల ప్రమేయం ఉన్నట్లు ప్రాధమిక సమాచారం బట్టి తెలుస్తుంది. అయితే మరింత లోతైన దర్యాప్తు చేసి ఈ 13 మందిపై చట్ట ప్రకారం తగు చర్యలు తీసుకోవడం జరగుతుందిముద్దాయిలను పకడ్బందీగా అరెస్ట్ చేసిన జగ్గంపేట ,సి.ఐ.వై.ఆర్.కె దర్యాప్తులో పాల్గొన్న గండేపల్లి ఎస్సై యు.వి శివ నాగ బాబు, పి ఎస్ ఐ కిర్లంపూడి ఎమ్. రాజు, ఎట. వీరబాబు మరియు కృపా రావు ,సిబ్బందిని జిల్లా ఎస్పీ శ్రీ జి బిందు మాధవ్ ఐపీఎస్ వారు అభినందనలు తెలియజేశారు. పై ముద్దాయి లను రిమాండ్ రిపోర్ట్ తో గౌరవ పెద్దాపురం జె ఎఫ్ సి ఎమ్ కోర్టు లో హాజరు పరచగా వారికి 14 రోజుల రిమాండ్ విధించగా వారిని రాజమహేంద్రవరం సెంట్రల్ జైలుకు తరలించడం జరిగిందని. సి.ఐ.వై ఆర్ కె. తెలిపారు.

## విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన ఎస్ఐ అశోక్ కుమారుడికి ఉద్యోగం

**ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా ముధాల సత్యసాయి కిరణ్ నవనీత్ కిరణ్ నవనీత్ కి కంగ్రాట్స్ తెలిపిన సీఐ విద్యాసాగర్. ఎస్సై జి నరేష్.**



ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

ఆలమూరు - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు పోలీస్ స్టేషన్ లో పనిచేస్తూ విధి నిర్వహణలో హైదరాబాద్ వెళ్తుండగా ఖమ్మం మార్గం మద్యలో రోడ్డు ప్రమాదం లో అమరులైన ఎస్సై అశోక్ కుమారుడు ఎం.సత్యసాయి కిరణ్ నవనీత్ కి ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్ లో జూనియర్ అసిస్టెంట్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సందర్భంగా సిఐ విద్యాసాగర్. ఎస్సై నరేష్ సిబ్బంది అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం పోలీస్ డిపార్ట్మెంట్ ఎప్పుడు ఆ కుటుంబానికే అందుబాటులో ఉంటామని సానుభూతిని వ్యక్తం చేశారు. తమని ఇంతలా ఆదరించిన పోలీస్ అధికారులకు రుణపడి ఉంటామని చనిపోయిన ఎస్.ఐ అశోక్ కుటుంబ పేర్కొన్నారు.కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు.

## చెకుముకి టాలెంట్ టెస్టులో ప్రతిభ చాటిన శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు జిల్లా పరిషత్ హైస్కూల్లో ఇటీవల నిర్వహించిన జనవిజ్ఞాన వేదిక, మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ఆధ్వర్యంలో చేపట్టిన చెకుముకి టాలెంట్ టెస్టులో ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయ విద్యార్థినీ విద్యార్థులు సీనియర్స్ విభాగంలో ముద్దా సత్య,దేవరపు సుదర్శన్ కార్తీక్ ముద్దా గోపాలకృష్ణ ఉత్తమ ప్రతిభ కనబరిచి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు దాసం శేషారావు తెలియచేసారు.స్కూలు మండల స్థాయిలో సీనియర్ విభాగంలో మొదటి స్థానం సంపాదించి జిల్లా స్థాయికి ఎంపికైనందుకు శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు,ఏవో నాగేశ్వరరావు ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జువ్వల స్వామి, నూకరాజు తదితరులు వారిని అభినందించారు.

## ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలను అన్వేషించండి...

**టిడిపి కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలు విలువలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి..**

**ప్రత్తిపాడు ఎమ్మెల్యే సత్య ప్రభ సత్యప్రభ**



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

ప్రత్తిపాడు మండలం పెద శంకర్లపూడి టిడిపి కార్యాలయంలో ఈరోజు శంఖవరం మరియు ప్రత్తిపాడు మండలాలకు చెందిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలతో విస్తృత స్థాయి సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశంలో పార్టీ బలపరచడం, గ్రామ స్థాయిలో కార్యకర్తల చైతన్యాన్ని పెంపొందించడం, రాబోయే రాజకీయ పరిణామాలకు అనుగుణంగా తీసుకోవలసిన వ్యూహాలు వంటి అంశాలపై చర్చించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ గారు మాట్లాడుతూ టిడిపి కార్యకర్తలు పార్టీ సిద్ధాంతాలు, విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, ప్రజా సమస్యలను గుర్తించి పరిష్కార మార్గాలపై కృషి చేయాలని సూచించారు . ఈ సమావేశంలో పార్టీ అభివృద్ధి, సమన్వయం, మరియు స్థానిక స్థాయిలో పార్టీ కార్యకలాపాలను మరింత చురుకుగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై నేతలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో శంఖవరం మరియు ప్రత్తిపాడు మండలాల టిడిపి శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ఎస్. యానాంలో తుపాన్ బాధితులకు సరుకులు పంపిణి చేసిన కూటమి నాయకులు



ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి

ఉప్పలగుప్తం మండలం ఎస్ యానంలో ఎమ్మెల్యేఅయితాబత్తుల ఆనందరావు ఆదేశం మేరకు మంథా తుఫాన్ బాధితులకు కూటమి ప్రభుత్వం సహాకారం తో ఎస్. యానాం గ్రామ కూటమి నాయకుల ఆధ్వర్యంలో 25కేజీ ల బియ్యం 1కేజీ కందిపప్పు 1కేజీ ఆయిల్ 1/2 కేజీ పంచదార కేజీ ఉల్లిపాయలు 1కేజీ బంగాళాదుంపలు తుపాన్ బాధితులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలచోళ్ళ బుజ్జి, పలచోళ్ళ పద్మనాభం, అయితాబత్తుల రాజశేఖర్, ఉలిశెట్టి దొరబాబు, పినిశెట్టి నరసింహారావు, మేకల నానాజీ, రాపాక నాగేశ్వరావు, నూకపేయ సత్యనారాయణ, అయితాబత్తుల నాగప్రసాద్, ఉండ్రు శామ్యూల్ పాల్గొన్నారు,

## పలివెల గ్రామంలో వైఎస్ఆర్సిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమం రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి




ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి

కొత్తపేట - డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, కొత్తపేట నియోజకవర్గం, కొత్తపేట మండలం పలివెల గ్రామంలో శుక్రవారం జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి ఆధ్వర్యంలో మెడికల్ కాలేజీ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ, రచ్చబండ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్, జడ్పీటీసీ గూడపాటి రమాదేవి ప్రవీణ్ కుమార్, ఎంపీపీ మార్గాన గంగాధర్ రావు, మండల కన్వీనర్ ముత్యాల వీరభద్రరావు, అవిడి సర్పంచ్ రెడ్డి చంటి, పల్లి దిలీప్ కుమార్, బిల్లకుర్రు సర్పంచ్ నెల్లి లక్ష్మీపతి, నేతల నాని, ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో ఫిట్ ఇండియా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం




ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

కొత్తపేట - పూర్తి ఆరోగ్యంవంతమైన దేశాన్ని తయారు చేయాలి అనే సంకల్పంతో నిర్వహించిన ఫిట్ ఇండియా స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంను ఊబలంక గ్రామంలో ఉన్న శ్రీ చైతన్య స్కూలులో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర




మానికి ముఖ్యఅతిథిగా గౌరవనీయులు ఆర్ఐ నరేష్, ప్రిన్సిపాల్ జగదీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థుల చేత పాఠశాల ఆవరణములో ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించి విద్యార్థులు తీసుకునే మంచి ఆహార పదార్థాలు వాటి విలువ తెలియజేశారు. రావులపాలెం లో ఉన్న అపెక్స్ దంత వైద్యశాల డాక్టర్ రేవతి అపర్ణ వారిచే పిల్లలందరికీ దంత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ నాగేంద్ర , సి బ్యాచ్ ఇంచార్జ్ వై ఎస్ ఎన్ మూర్తి, ఏవో రాజు, ప్రైమరీ ఇంచార్జ్ కుమారి, ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ రాజేశ్వరి, స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాం ఇంచార్జు, హుస్సేన్ సార్, ఉష మేడం ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.

## జాతీయ జట్టుకు ఎంపికైన గాలిదేవర యశస్విని



ప్రజాభూమి ఉప్పలగుప్తం ప్రతినిధి

ఉప్పలగుప్తం మండలం గొల్లవిల్లి ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న గాలిదేవర యశస్విని జిఎస్ఎఫ్ అండర్ 19 వాలీబాల్ ఎంపికై లో రాష్ట్ర పోటీలలో చిత్తూరు జిల్లా పలమనేరులో జాతీయ జట్టుకు ఎంపిక అయ్యి ఈనెల 12 నుండి 17 వరకు జరుగు నేషనల్స్ లో మన రాష్ట్రం తరుపున పోటీలలో పాల్గొంటున్నా సందర్భంగామండలంలో కూటమి నాయకులు మాజీ జెడ్పిటిసి దేశంశెట్టి వెంకటలక్ష్మి నారాయణ . మాజీ సర్పంచ్ అరిగెల నానాజీ. సత్యనారా యణ. చీకట్ల కిషోర్ హెడ్మాస్టర్ జి. కనక దుర్గ . పీడీలులు గొలకోటి ఫణి, డి.సరస్వతి, తిన్నావా. సునీత, వి.విజయ భాస్కర్. స్కూల్ స్టాఫ్ యశస్విని అభినందించారు,

## ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేయడమే ప్రజాదర్బార్ లక్ష్యం

**45 దఫాలుగా ప్రజాదర్బార్ నిర్వహణ - కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**




ప్రజా భూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం - ప్రభుత్వాన్ని ప్రజలకు చేరువ చేయడమే ప్రజాదర్బార్ లక్ష్యమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. శుక్రవారం రావులపాలెం క్యాంపు కార్యాలయంలో జరిగిన ప్రజా దర్బార్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజల నుంచి పిర్యాదులు, వినతులను స్వీకరించారు. మొత్తం 161 వినతులు ప్రజల నుంచి అందగా పలు సమస్యలను అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుందన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు



ప్రజాభూమి

జనరల్

శనివారం, నవంబరు 08, 2025



# మంత్రి నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికిన టిడిపి శ్రేణులు, ప్రజలు

ప్రజా భూమి, ధర్మవరం

ధర్మవరం నియోజకవర్గమైన ధర్మవరంలో విద్యాశాఖ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కు నియోజకవర్గంలోని టిడిపి శ్రేణులు, నియోజక వర్గ ప్రజలు ఘన స్వాగతం పలికారు. వేలాదిమంది నారా లోకేష్ పర్యటను విజయవంతం చేశారు. ఇందులో భాగంగా కళ్యాణదుర్గంలో జరగనున్న కనకదాసు మహర్షి విగ్రహ ఆవిష్కరణల భాగంగా ధర్మవరం కు మంత్రి నారా లోకేష్ రావడం జరిగింది. అడుగ డుగునా నారా లోకేష్ కు ఘన స్వాగతం పలికారు. అదేవిధంగా టిడిపి శ్రేణులు గజమాల లతో నారా లోకేషును ఘనంగా సత్కరించారు. నారా లోకేష్ ను చూడటానికి ప్రజలు మిద్దెలు, భవనాలపై ఎక్కి వారి అభిమానాన్ని చాటుకున్నారు. అదేవిధంగా టిడిపి నాయకులు నారా లోకేష్ కు చేనేత మగ్గం నమూనాను అందజేశారు. అంతేకాకుండా నియోజకవర్గంలోని పలు పలు పార్టీల నాయకులు వారి వారి సమస్యలను వినతిపత్రం ద్వారా నారా లోకేష్ కి అందజేశారు. నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలిరావడంతో కాలేజీ సర్కిల్ పసుపుమాయంగా మారింది. మొత్తం మీద మంత్రి నారా లోకేష్ కు ఇంతటి ఘనస్వాగతం రావడం పట్ల నారా లోకేష్ కూడా ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కమతం కాటమయ్య ,చింతపల్లి మహేష్ చౌదరి, పరిసే సుధాకర్, పురుషోత్తం గౌడ్, భీమనేని ప్రసాద్ నాయుడు, సంద రాఘవ, నాగూరు షేర్, మాధవరెడ్డి, చింతపులుసు పెద్దన్న, జింకా పురుషోత్తం, అంబటి సనత్, చట్టా లక్ష్మీనారాయణ బొట్టు కృష్ణ, పల్లెం కృష్ణ, అస్లాం, టైలర్ గోపాల్, రావులచెరువు కులాయప్ప తదితరులు అధిక సంఖ్యలో పాల్గొనారు.







# క్యాన్సర్ వ్యాధులపై అవగాహన

- పిహెచ్సి డా.సుభాషిణి

ప్రజాభూమి, వేంపల్లె

వివిధ రకాల క్యాన్సర్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి నట్లు తాళ్లపల్లి పిహెచ్సి వైద్యురాలు డా.సుభాషిణి వెల్లడించారు. శుక్ర వారం జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అసంక్రమిత, ధీర్ఘకాల వ్యాధులు పెరుగుతున్నాయని, బీపి, షుగర్ తో పాటు క్యా న్సర్ వ్యాధుల కేసులు గణనీయంగా నమోదు అవుతున్నట్లు తెలిపా రు. క్యాన్సర్ ని భయపడాల్సిన అవసరం లేదని, ముందే గుర్తిస్తే పూర్తి గా నయం చేయవచ్చ న్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ నోటి, రొమ్ము, గర్భాశయం క్యాన్సర్ లపై రాష్ట్ర ప్రభుత్వం స్క్రీనింగ్ పరిక్షల ను ఉచిత సదపాయం కల్పిస్తున్నట్లు వివరించారు. వీటిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఏవైనా అనుమాన స్పద లక్షణాలు కనిపిస్తే ప్రత్యేక వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు డా.నిహారిక, డా.శాంతి, డిహెచ్ఇఓ షఫిఉన్నిషా, ఏఎన్ఎం, ఆశాలు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతులు ఎన్ హెచ్ ఎఫ్ డి సి లోన్లు సద్వినియోగం చేసుకోవాలి

ఏ. పి. దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు : షఫీ

ప్రజాభూమి ప్రతినిధి, అనంతపురం :



రాష్ట్రవ్యాప్తంగా ఉన్న దివ్యాం గులు సెంట్రల్ గవర్నమెంట్ స్కీమ్ కింద విభిన్న ప్రతిభావంతులకు మంజూరు చేసే హెచ్ ఎఫ్ డి సి (NHFDC) కార్పొరేషన్ లోన్లు సద్వినియోగం చేసుకో వాలని ఏపీ దివ్యాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు షఫీ ఓ ప్రకటనలో తెలిపారు. శుక్రవారం శ్రీ సత్య సాయి జిల్లాలో వివిధ గ్రామాల నుండి విభిన్న ప్రతిభావంతులు వివిధ వ్యాపారాలు స్వయం ఉపాధి చేసుకునేలా కేంద్ర ప్రభుత్వం నుండి విడుదలయ్యే ఎన్ హెచ్ ఎఫ్ డి సి లోన్ల దరఖాస్తులను ఉమ్మడి జిల్లా విభిన్న ప్రతిభావంతుల ఏడి అర్చనకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ సత్య సాయి జిల్లాలో జిల్లావ్యాప్తంగా విభిన్న ప్రతిభావంతులకు బ్యాటరీ సైకిల్ క్యాంపులను ఏర్పాటు చేయనున్నట్లు ఏడి అర్చన తెలిపినట్లు ఆయన తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరికి బ్యాటరీ సైకిల్ అందజేయడం జరుగుతుందని సందర్భంగా ఏడి తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా అర్హత గల విభిన్న ప్రతిభావంతులకు 10 త్రిచక్ర వాహనాలను అందించినట్లు ఆమె తెలిపినట్లురాష్ట్ర అధ్యక్షులు షఫీ ఈ సందర్భంగా అన్నారు. అలాగే పలు దివ్యాంగ సమస్యలపై ఏడి అర్చన తో చర్చించినట్లు అయన తెలియజేసారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో డిసెంబర్ 3న విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం జరపనున్నట్లు ఆ కార్యక్రమానికి రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల, వయోవృద్ధుల కార్పొరేషన్ చైర్మన్ గుడి పూటి నారాయణస్వామి ముఖ్యఅతిథిగా రానున్నట్లు ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం మంజూరు చేసే ఎన్ హెచ్ ఎఫ్ డి సి (NHFDC) లోన్ల విషయంపై సమాచారం కొరకు రాష్ట్ర అధ్యక్షులు షఫీ సంప్రదించిన యెడల పూర్తి వివరాలు తెలుపగలరని క్రింది ఫోన్ నెంబర్ కు 94930 41966 ఫోన్ చేసి సంప్రదించిన వివరాల తెలుపగలరని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు దేవిబాయ్, ఈశ్వరప్ప, గోపాల్ నాయక్, వెంకట్ నాయుడు, భూదేవి, సురేష్,స్వరూప రాణి పాల్గొన్నారు.

# ప్రణాళికతో చదివితే వంద శాతం ఫలితాలు

-జిల్లా ఉప విద్యాధికారి జాన్ రెడ్డప్ప

ప్రజాభూమి, హిందూపురం టౌన్



విద్యార్థులు ప్రణాళికతో చదివితే వందశాతం ఫలితాలు సాధిస్తారని జిల్లా ఉప విద్యాధికారి జాన్ రెడ్డప్ప పేర్కొన్నారు. సువర్ణ భారతి విద్యా సంస్థల ఆధ్వర్యంలో శుక్రవారం రూరల్ మండలం పూలకుంట సమీపంలో ఉన్న లోటస్ పాఠశాలలో ప్రభుత్వ పాఠశాలల పదవ తరగతి విద్యార్థులకు విద్యాసంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు నీలకంఠ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జాన్ రెడ్డప్పతో పాటు అసిస్టెంట్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ లాజర్, ప్రముఖ వ్యక్తిత్వ వికాసం నిపుణులు క్రియేటర్ కృష్ణ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రియేటర్ కృష్ణ పదవ తరగతి పరీక్షలకు ఏ విధంగా సంసిద్ధత కావాలి, దానికి సంబంధించి ప్రణాళికలు ఎలా రూపొందించుకోవాలి, పరీక్షలు ఏ విధంగా రాయాలి, పరీక్షలు రాసే సమయంలో ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి తదితర అంశాలపై క్షుణ్ణంగా వివరించారు. ముఖ్యంగా పరీక్షల సమయంలో విద్యార్థులు ఒత్తిడికి లోను కావడం సర్వసాధారణం, అయితే ఒత్తిడిని తగ్గించి చదివితే మంచి ఫలితాలు సాధించడానికి అవకాశం ఉందన్నారు. అనంతరం విద్యాధికారులు మాట్లాడుతూ, విద్యార్థులు ఒక ప్రణాళికను రూపొందించుకొని చదివితే విజయం మీ వెంటే ఉంటుందన్నారు. భవిష్యత్తు ప్రణాళికకు పదవ తరగతి కీలకమన్నారు. పరీక్షల పై ఎలాంటి భయం పెట్టుకోకూడదని సూచించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై అసక్తి పెంచుకోవాలన్నారు. విద్యా సంస్థల అధ్యక్షులు నీలకంఠ రెడ్డి విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యా సంస్థల ఆధ్వర్యంలో అధికారులతో పాటు క్రియేట ర్ కృష్ణ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్య క్రమంలో లేపాక్షి మండల విద్యాశాఖ అధికారి నాగరాజు, ఎంఈఓ 2 కుళ్లాయప్ప, కళాశాల ప్రిన్సి పాల్ రవీంద్రనాథ్ రెడ్డి, విద్యా సంస్థల ఉపాధ్య క్షులు విజయలక్ష్మి, డైరెక్టర్ ప్రజీత్ రెడ్డి, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి 50 వీల్ చైర్ల వితరణ



**వీల్ చైర్ల కొరతను తీర్చిన మీనాక్షి ఫౌండేషన్ అధినేత రవికాంత్ రమణ**

**10మిల్క్ ఫీడింగ్ మిషన్లను అందించిన మరో దాత ఆదిత్య**

**ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా ఆసుపత్రికి అందజేసిన దాతలు**

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

మీనాక్షి ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంతపురం లోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి 50 వీల్ ఛైర్లను సంస్థ నిర్వాహకులు వితరణ చేశారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా రవికాంత్ రమణ ఈ వీల్ చైర్ లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ,జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని... వాటిని ప్రాధాన్యత వారిగా పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా వీల్ చైర్ల సమస్య ఉందని చెప్పిన వెంటనే రవికాంత్ రమణ స్పందించారన్నారు. ఆయనకి ప్రభుత్వం తరఫు న కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు చెప్పారు. ఆస్పత్రిలో ప్రతిరోజు 2వేల మందికి పైగా అవుట్ పేషెంట్లు వస్తున్నారని, 1200 మంది ఇన్ పేషెంట్లు ఉన్నారన్నారు. అయితే ఆసుపత్రికి మాత్రం కేవలం 650 మంది పేషెంట్లకు మాత్రమే బడ్జెట్ వస్తోందన్నారు. అయినప్పటికీ మంత్రి సత్య కుమార్ చొరవ వలన సిఎస్ఆర్ ఫండ్స్ తో పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. ఆసుపత్రిలో ఎలాంటి సమస్యలు లేకుండా చూస్తున్నామన్నారు.

ఇప్పటికే సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఆసుపత్రిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. మదర్ మిల్క్ బ్యాంకు ని ఏర్పాటు చేశామని.. ప్రస్తుతం ఇందులో 160 లీటర్ల వరకు పాలు స్టాక్ ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న పిల్లలకే కాకుండా ప్రైవేట్ ఆస్పత్రిలో పిల్లలకు కూడా వీటిని అందిస్తున్నట్లు చెప్పారు. గతంలో పాలకులు ప్రభుత్వాసుపత్రిని ఏమాత్రం పట్టిం చు కోలేదని విమర్శించారు. సిఎస్ఆర్ ఫండ్స్ ద్వారా ఆసుపత్రిలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామని ఎమ్మెల్యే తెలిపారు. గత ప్రభు త్వంలో పాలకులు అనంతపురం సర్వజన ఆసు ప త్రి ని ఏమాత్రం పట్టించుకోలేదని, తద్వారా ప్రజలు రోగులు అనేక ఇబ్బందులు పడ్డారని అన్నారు.గత ప్రభుత్వంలో ఎమ్మెల్యే కానీ ఇతర ప్రజాప్రతినిధులు కానీ ఎవరు ఆసుపత్రి వైపు తిరిగి చూడలేదన్నారు. ఆసుపత్రిని పూర్తిగా నిర్లక్ష్యం చేశారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబా బు ఆదేశాలతో తనతో పాటు ఎంపీ అంబికా ఇతర ప్రజా ప్రతినిధులు ఆసుపత్రి పై అనునిత్యం పర్యవేక్షణ చేస్తున్నామన్నారు. గతం కంటే ఇప్పుడు మెరుగైన సేవలు అందుతున్నాయన్నారు. జిల్లా ఆసుపత్రి అభివృద్ధి కోసం కలెక్టర్ ను రూ 5కోట్లు కావాలని కోరినట్లు చెప్పారు.

ఆ నిధులు వస్తే ఇక్కడ మరిన్ని సౌకర్యాలు వస్తాయని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. కాగా , ప్రభుత్వ ఆసుపత్రికి మీనాక్షి ఫౌండేషన్ చైర్మన్ రవికాంత్ రమణ 50 వీల్ చైర్లను, ఆదిత్య అనే మరో దాత 10మిల్క్ ఫీడింగ్ మిషన్ల ఎమ్మెల్యే దగ్గుపాటి చేతుల మీదుగా అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకటశివుడు యాదవ్, సూపరింటెండెంట్ సుబ్రహ్మ ణ్యం, ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు కోనంకి గంగారామ్, రత్నమయ్య, ఆర్ఎంఓ హేమలత, కార్పొరేషన్ డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కడియాల కొండన్న, బొమ్మినేని శివ, బెస్త పవన్ కుమార్, కార్పొరేటర్ బాలాంజనేయులు, కాశీ విశ్వేశ్వర దేవాలయ చైర్మన్ అమిలినేని నరేంద్ర చౌదరి, టిడిపి జిల్లా ఉపాధ్యక్షుడు సరిపూటి రమణ, టిడిపి సీనియర్ నాయకులు సింగవరం రవి, టిడిపి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



# క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి

**జిల్లా కలెక్టర్ ఓ .ఆనంద్**

**పండుగ వాతావరణం లో క్రీడా పోటీలు**

ప్రజాభూమి, అనంతపురము

క్రీడలు మానసిక, శారీరక ఉల్లాసానికి ఎంతగానో దోహదపడతాయని, క్రీడా స్ఫూర్తితో పోటీల్లో రెవెన్యూ క్రీడాకారులో పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం ఆర్డిటి స్టేడియంలో 7వ రెవెన్యూ రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల నిర్వహణలో భాగంగా జరిగిన వివిధ క్రీడా పోటీలను జిల్లా కలెక్టర్ పరవేక్షించారు. ఈ సందర్భంగా ఆయా క్రీడల క్రీడాకారులతో పరిచయం చేసుకొని వారిని ఉత్తేజపరిచారు. రెవెన్యూ క్రీడాకారులు పోటీతత్వాన్ని అలవర్చుకోవాలని, గెలుపు ఓటమిలు సహజమేననినన్నారు. స్నేహపూర్వక వాతావరణంలోమూడు రోజులు పాటు జరిగిన క్రీడా పోటీలు పండుగ వాతావరణం తలపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తెలిపారు. క్రీడల్లో పాల్గొనడం ఎంతో ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి వచ్చిన క్రీడాకారులను ఆయన అభినందించారు. అలాగే మహిళా క్రీడాకారులను కూడా ఎంతో ఆప్యాయంగా పలకరించి, వారిని క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలని సూచించారు. క్రికెట్, పరుగు పందెం తదితర పోటీలను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు.రానున్న రెండు రోజుల్లో కూడా ఇదే స్ఫూర్తితో క్రీడాకారులు ఆయా పోటీలలో పాల్గొనాలని తెలిపారు.



# "అనంత"లో సంబరంగా ప్రారంభమైన

# రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడల పోటీలు









ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

అనంతపురం నగరంలోని ఆర్డీటీ స్టేడియంలో ఈనెల 7, 8, 9వ తేదీలలో 3 రోజుల పాటు నిర్వహిస్తున్న 7వ రాష్ట్రస్థాయి రెవెన్యూ క్రీడలు, సాంస్కృతిక ఉత్సవాలు సంబరంగా ప్రారంభమయ్యాయి. తొలి రోజు శుక్రవారం క్రీడా పోటీలను సీసీఎల్ఏ (చీఫ్ కమిషనర్ ఆఫ్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్) అండ్ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ ఏ.శ్యాంప్రసాద్, ఉమ్మడి జిల్లాల జాయింట్ కలెక్టర్ లు శివ్ నారాయణ్ శర్మ, మౌర్య భరద్వాజ, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహార్, అమరావతి ఏపీ రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం పలు క్రీడా పోటీలు పోటాపోటీగా ప్రారంభమయ్యాయి.